ఆదివారం
గత వారంరోజులపై విహంగవీక్షణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
3-7-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 154 పేజీలు: 10+4 వెల: 6.50

ముంబయి అల్లర్ల నిందితుడు 31 యేళ్ల తర్వాత చిక్కాడు.. 5లో

కేజ్రీవాల్ అరెస్టుపై సిబిఐకి ఢిల్లీ హైకోర్టు నోటీసులు



## యుపిలో పెను విషాదం
# ప్రాణాలు తీసిన తొక్కిసలాట

### 120 మంది దుర్మరణం

మృతులలో ఎక్కువమంది పిల్లలు, మహిళలే

మరో 150 మందికి తీవ్రగాయాలు

హత్రాస్ పట్టణంలో 'సత్సంగ్' జరుగుతుండగా ఘటన

మృతుల కుటుంబాలకు రూ.2లక్షలు ఎక్స్‌గ్రేషియా

**లక్నో,జులై 2:** ఒక మతపరమైన కార్యక్రమంలో ఏర్పడిన తొక్కిసలాటలో 120 మంది చనిపోయారు. వారిలో ముగ్గురు చిన్నారులు, మహిళలు కూడా ఉన్నారు. యుపిలోని హత్రాస్‌లో మంగళవారం జరిగిన ఈ ఘటన ఆప్రాంతంలో అందరినీ కలవరపాడుకు గురిచేసింది. ఈ తొక్కిసలాట ఒక సత్సంగ్ కార్యక్రమంలో జరిగింది. కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌కు చేరిన మృతదేహాలను చూస్తే అందరినీ గగుర్పాటుకు గురిచేసింది. ఇప్పటివరకూ 107మృతదేహాలను స్వాధీనంచేసుకున్నామని, 25 మంది వీరిలో మహిళలున్నారని, ఇద్దరు పురుషులున్నట్లు తెలిపారు.మరికొంత మంది >>2



మంగళవారం హత్రాస్‌లో జరిగిన తొక్కిసలాటలో క్షతగాత్రులు



సోమవారం లోక్‌సభలో మాట్లాడుతున్న ప్రధాని మోదీ

## ఎన్నిసార్లు ఓడినా..
# మార్పు రాదా?

విపక్షాలపై లోక్‌సభలో చురకలు వేసిన ప్రధాని మోడీ

99 సీట్లకే కాంగ్రెస్ స్వీట్లు పంచుకోవడమా?

ఆ పార్టీ ఓ పరాన్నజీవి

హిందువులపై రాహుల్ వ్యాఖ్యలను ప్రజలు క్షమించరు

తుప్పుపట్టిన చట్టాలను రద్దు చేశాం

వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో ప్రధాని

**న్యూఢిల్లీ,జులై 2:** లోక్‌సభ ఎన్నికల్లో దేశప్రజలు ఎంతో పరిపక్వతతో తీర్పు చెప్పారని ప్రధాని మోడీ అన్నారు. వరుసగా మూడోసారి అధికారం లోకి రావడంతో కొందరు తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారని కాంగ్రెస్‌పార్టీకి చురకలు వేసారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే >>2

'నీట్' లీకేజిపై కఠిన చర్యలు: ప్రధాని 2లో

# త్వరలో కొత్త ఇసుక పాలసీ

రోడ్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు

ప్రజాసమస్యల పరిష్కారంలో అలసత్వం రానివ్వొద్దు

ధరల నియంత్రణకు కఠిన చర్యలు

సమీక్షా సమావేశంలో సిఎం చంద్రబాబు



**విజయవాడ,జులై2,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో ఉన్నారని, ఇందుకు గత ప్రభుత్వ విధానాలు నిదర్శనమని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.వాటి పరిష్కారానికి సత్వరచర్యలు తీసుకోవాలన్నారు. భవన నిర్మాణ రంగానికి ఊతం ఇచ్చే విధంగా, ప్రజలపై భారం పడకుండా నూతన ఇసుక విధానం అమలు చేస్తామన్నారు.గ్రామీణ రహదారి వ్యవస్థతో సహా రాష్ట్రంలోని అధ్వాన్నంగా ఉన్న రోడ్లలన్నింటికి యుద్ధప్రతిపాదికన మరమ్మత్తులు చేస్తామన్నారు.నిత్యావసర వస్తువలు ధరలను తగ్గించేందుకు ప్రణాళికయుతంగా చర్యలు తీసుకుంటామన్నారు.మంగళవారం రాష్ట్రంలో ఇసుక లభ్యత, నూతన ఇసుక పాలసీ, దెబ్బతిన్న రోడ్లు, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణపై తన ఛాంబర్‌లో సీఎం చంద్రబాబునాయుడు సమీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా సమీక్షా సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారదిశలో మనం తీసుకునే చర్యలకు సంబంధించి ఒక ప్రణాళిక,క్రమ విధానం ఉండాలన్నారు.రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలన్నారు.సమస్యల తీవ్రత దృష్ట్యా తక్షణమే ఎలాంటి చర్యలు తీసుకోవాలి,. దీర్ఘకాలికంగా ఎటువంటి ప్రణాళికలు అమలు చేయాలనే విషయంపై నిర్దిష్టమైన విధానాలతో అధికారులు పనిచేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఇసుక లభ్యత,నూతన పాలసీపై చంద్రబాబు తొలుత సమీక్షిస్తూ రాష్ట్రంలో 2014 నుంచి 2019 వరకు ఇసుక సరఫరాలో అమలు చేసిన పాలసీలను ,ఆ తరువాత వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం తెచ్చిన విధానాలను అధికారులు వివరించారు.2016లో తెచ్చిన ఉచిత ఇసుక పాలసీ వల్ల వచ్చిన ఫలితాలు, తరువాత వచ్చిన ప్రభుత్వం అనుసరించి ఇసుక విధానం వల్ల జరిగిన నష్టాన్ని సీఎం దృష్టికి తీసుకుని వచ్చారు.గత ప్రభుత్వ విధానాలతో ఇసుక కొరత, ధరల భారంతో నిర్మాణ రంగం సంక్షోభాన్ని ఎదుర్కొందన్నారు. ఇసుక క్వారీల నిర్వహణలో పారదర్శకత లేకపోవడం, ప్రైవేటు వ్యక్తులు ఏజెన్సీలకుఇసుక క్వారీలను అప్పగించడంతో సరఫరా,అమ్మకాల్లో ఇబ్బందులు వచ్చాయని అధికారులు సీఎం చంద్ర బాబుకు వివరించారరు,సీసీ కెమెరాలు,జీపీఎస్ ట్రాకింగ్, ఆన్‌లైన్ విధానం సరిగ్గా లేకపోవడం వల్ల అక్రమాలు జరిగాయని అధికారులు తెలిపారు. వారిని నుంచి సమాచారాన్ని తెలుసు కున్న ముఖ్యమంత్రి మాట్లాడుతూ తక్షణం నిర్మాణ రంగానికి అవసరమైన ఇసుకను అందుబాటులోకి తీసుకుని రావడానికిఇ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రాష్ట్రంలో నిర్మాణాలకు ఇసుక కొరత లేకుండా చూడాలన్నారు. ప్రస్తుతం స్టాక్ పాయింట్‌ల్లో అందుబాటులో ఉన్న ఇసుకను సరఫరా చేసేందుకు ఉన్న వెసులుబాటును చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.ఇసుక కొరత సమస్యను తీర్చడం,ధరలను నియంత్రించడంపై దృష్టి పెట్టాలన్నారు. ప్రజలకు ఇబ్బంది లేని విధంగా నూతన ఇసుక పాలసీని రూపొందించాలన్నారు. దీని కోసం సమగ్ర సమాచారం, ఆలోచనలతో రావాలని అధికారులను సీఎం ఆదేశించారు.కూటమి ప్రభుత్వంలో ఇసుక విషయంలో ఎటువంటి అక్రమాలు, అవినీతికి అవకాశంలేని, ప్రజలకు ఇబ్బందులు కలిగించని >>2

# ఆగస్టు 5 నుంచి టెట్ పరీక్షలు

**విజయవాడ,జులై2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో టెట్ నోటిఫికేషన్ విడుదలయింది.ఉపాధ్యాయ అర్హత పరీక్షను ఆగస్టు 5నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ నోటిఫికేషన్‌తో పాటు తాజాగా ప్రభుత్వం నిర్వహించే మెగా డీఎస్సీ విడుదలవుతుందని భావించారు.అయితే టెట్ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం గతరాత్రి బాగా పొద్దు పోయిన తరువాత నేరుగా వెబ్‌సైట్‌లోకి అందుబాటులోకి తీసుకుని వచ్చింది పేపర్-1ఏ ఎస్జీటీ టీచర్లకు,పేపర్-1బీ ప్రత్యేక విద్య ఎస్జీటీ టీచర్లకు నిర్వహించనున్నారు. పేపర్-2ఏ స్కూల్ అసిస్టెంట్లకు, పేపర్-2బీ ప్రత్యేక విద్య స్కూల్ అసిస్టెంట్లకు నిర్వహిస్తారు. ట్రైన్ గ్రాడ్యుయేట్, పోస్టుగ్రాడ్యుయేట్ టీచర్లకు ప్రత్యేకంగా ఆంగ్ల భాష నైపుణ్య పరీక్ష ఉంటుంది. సిలబస్, పరీక్ష విధానం తదితర వివరాలను నోటిఫికేషన్‌లో పేర్కొంది. టెట్ దరఖాస్తు రుసుమును ఈ నెల 3 నుంచి 16 వరకు, దరఖాస్తుల సమర్పణకు 4నుంచి 17వరకు అవకాశం కల్పించారు. ఆన్‌లైన్ నమూనా పరీక్షలకు 16 నుంచి >>2

## జైల్లోనే డి.అడిక్షన్ సెంటర్ పెట్టే యోచన

విశాఖ సెంట్రల్ జైలును సందర్శించిన హోంమంత్రి అనిత

**విశాఖ క్రైమ్-ప్రభాతవార్త:** ఐదేళ్ళలో వైసిపి పాలనలో వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టించారని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత గత ప్రభుత్వ పాలకులపై మండిపడ్డారు. ఈ మేరకు ఆమె మంగళవారం మధ్యాహ్నం విశాఖ సెంట్రల్ జైల్‌ను సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విశాఖ సెంట్రల్ జైల్లో సిబ్బందికి ఖైదీలకు కనీస వసతులు లేవని, పట్టుమని 12 ఏళ్ళు నిండని చిన్నారులు గంజాయికేసులో ఖైదీలుగా జైలులో ఉన్నారని తెలిపారు. చిన్నారులు రూ.5-10 వేలకు గంజాయి అమ్ముతూ గంజాయి కేసుల్లో ఇరుక్కుని జైల్లో మగ్గుతున్నారన్నారు. అసలు దొంగలు బయట దర్జాగా తిరుగుతున్నారని, అమాయకులు లోపల జైల్లో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. గంజాయి కేసుల్లో అసలైన దోషులకు శిక్ష తప్పదని పూర్తిస్థాయి విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులు పనిచేయడానికి సరైన వసతులు లేవని, మహిళ పోలీసులు ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. పోలీస్ క్వార్టర్స్ శిథిలావస్తలో ఉనా న్నయన్నారు. పోలీస్ వెహికల్ ముందు వెళ్తుంటే వెనుక ఉన్న వారు ముక్కుమూసుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. సెంట్రల్ జైల్లో చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. కేంద్ర కారాగారం 800 మంది కెపాసిటి ఉంటే 3 రెట్లు అధికంగా ఖైదీలు ఉన్నారని తెలిపారు. పెరిగిన నేరాలను బట్టి 2500 మంది ఖైదీలు జైలులో ఉన్నారన్నారు. ఇందులో 1200 మంది గంజాయి ఖైదీలు ఉన్నారని చెప్పారు. జైలు లోపల హృదయ విదారకరం దృశ్యాలు చూసి చలించిపోయానని తెలిపారు. త్వరలో సెంట్రల్ జైల్లో గంజాయి డి-అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ఆమెప్రకటించారు.దీనిపై ఉన్నతాధికారు >>2

# రండి..మాట్లాడుకుందాం

సిఎం చంద్రబాబుకు ప్రత్యుత్తరమిచ్చిన తెలంగాణ సిఎం రేవంత్

6న సాయంత్రం ప్రజాభవన్‌లో భేటీ

చర్చల ప్రతిపాదనను స్వాగతిస్తున్నట్లు వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై2:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లేఖకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రత్యుత్తరం రాశారు. ఈ మేరకు సిఎం రేవంత్ చంద్రబాబుకు మంగళవారం సాయంత్రం రిటర్న్ లేఖ రాశారు. ఏపి సిఎం చంద్రబాబునాయుడు చర్చల ప్రతిపాదనను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. పదేండ్లుగా అపరిష్కృతంగా ఉన్న రాష్ట్ర విభజన అంశాలపై ముఖాముఖీ చర్చిద్దామన్న చంద్రబాబు అభిప్రాయంతో ఏకీభవిస్తున్నానని, ఈమేరకు ఈనెల 6వ తేదీన సాయంత్రం హైదరాబాద్‌లోని మహాత్మాజ్యోతి రావు పూలే ప్రజా భవన్ వేదికగా కలిసి చర్చిద్దామని పేర్కొన్నారు. మీరు పంపిన లేఖ అందింది, దానిని చదివాను, భేటీకి ఆహ్వానిస్తున్నానని రేవంత్ లేఖలో పేర్కొన్నారు. 'విభజన అంశాలపై చర్చల ప్రతిపాదనలకు మీరు చేసిన అభిప్రాయాలతో పూర్తిగా ఏకీభవిస్తున్నా... పెండింగ్‌లోని విభజన సమస్యలను పరిష్కరించుకుందాం. రాష్ట్ర ప్రభుత్వం... తెలంగాణ ప్రజల తరఫున మిమ్మల్నీ (చంద్రబాబు)ను చర్చలకు ఆహ్వానిస్తున్నాం. తెలుగు రాష్ట్రాల పరస్పర సహకారానికి ముఖాముఖీ చర్చలు అవసరం.



ఏపీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కూటమికి శుభాకాంక్షలు' అని రేవంత్‌రెడ్డి లేఖలో పేర్కొన్నారు. కాగా, విభజన అంశాలపై ముఖాముఖి సమావేశమై చర్చిద్దామని సిఎం చంద్రబాబు సోమవారం రేవంత్‌రెడ్డికి లేఖ రాసిన విషయం తెలిసిందే. సోమవారం చంద్రబాబు లేఖకు రేవంత్ రేవంత్ రిప్లై ఇచ్చారు. భేటీకి రేవంత్ సానుకూలంగా స్పందించడంతో... ఈనెల 6న రెండు తెలుగు రాష్ట్రాల సిఎంలు సమావేశం కాబోతున్నారు.రేవంత్,చంద్రబాబు భేటీపై రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

చర్చలే పరస్పర సహకారానికి గట్టి పునాది వేస్తాయి. స్వతంత్ర భారతంలో నాలుగోసారి సిఎం గా ప్రమాణ స్వీకారం చేసిన అతికొద్ది మందిలో మీరు ఉన్నారని అంటూ చంద్రబాబు నాయుడును సిఎం రేవంత్‌రెడ్డి ప్రశంసించారు.

## నేడు హస్తినకు సిఎం చంద్రబాబు

రేపు ప్రధాని మోడీతో భేటీ

**విజయవాడ,జులై2,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర బడ్జెట్‌లో రాష్టానికి సంబంధించిన ప్రతిపాదనలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఈనెల 3వ తేదీ బుధవారం సాయంత్రం ఢిల్లీ వెళ్తున్నారు.ఈ నెల 4వ తేదీన ఆయన ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో బేటీ కానున్నారు.ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత చంద్రబాబు తొలిసారి చేపట్టే ఢిల్లీ పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రధాని మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తదితరులుతో చర్చలు జరపనున్నట్లు సమాచారం. విభజన హామీల అమలుపైనా చర్చించే అవకాశముంది. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులు, తదితర అంశాలపై కేంద్రంలోని ఎన్డీయే నేతలతో చంద్రబాబు చర్చిస్తారని సమాచారం.గత అయిదేళ్ళలో పెండింగ్‌లోఉన్న ప్రాజె >>2

## విమర్శకు తావులేని
# మెగా డిఎస్సీ: మంత్రి లోకేష్

**అమరావతి, జులై 2, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 'కూటమి' ప్రభుత్వం ఏర్పాటయ్యాక అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా డిఎస్సీని ఎలాంటి విమర్శలకు తానీయకుండా పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. టెట్, మెగా డిఎస్సీ నిర్వహణపై పాఠశాల విద్య ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ మంగళవారం రాత్రి సమీక్ష నిర్వహించారు. టెట్ నోటిఫికేషన్ విడుదల, మెగా డిఎస్సీ నేపథ్యంలో అధికారులతో పలు అంశాలపై మంత్రి చర్చించారు. టెట్, మెగాడిఎస్సీ మధ్య ఎక్కువ సమయం ఉండాలని అభ్యర్థుల నుంచి వినతులు వస్తున్నాయని అన్నారు. డిఎస్సీ ఎపుడు నిర్వహించాలనే అంశంపై అభ్యర్థులు, విద్యార్థి,యువజన సంఘాల నుంచి అభిప్రాయ సేకరణ చేయాలని సూచించారు. సిలబస్ విషయంలో సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారంపై మంత్రి ఆరా తీవారు. సిలబస్‌లో ఎలాంటి మార్పులు చేయలేదని, ఫిబ్రవరి 2024లో ఏ సిలబస్ అయితే టెట్ నిర్వహించామో అదే సిలబస్‌తో జూలై 2024లో పరీక్ష నిర్వహించబోతున్నామని అధికారులు మంత్రి లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. సిలబస్ వివరాలను ఎపిటెట్.ఎపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్ అందు బాటులో ఉంచామని సిలబస్‌లో ఎలాంటి మార్పులు చేయలేదని పాత సిలబస్‌తో టెట్ నిర్వహణ అంటూ సోషల్‌మీడియాలోన జరుగుతున్న ప్రచారంలో నిజంలేదని అధికారులు తెలిపారు. మెగా డిఎస్సీలో కొన్నిజిల్లాలకుపలు విభాగాల్లో >>2

# భారీ ఎన్‌కౌంటర్

## అబూజ్‌మడ్‌లో 11 మంది మావోయిస్టుల కాల్చివేత

ఉధృతంగా సాగుతున్న కూంబింగ్

**చర్ల, ప్రభాతవార్త :** మావోయిస్టుల కంచుకోటకు బీటలు వాలుతున్నాయి. శత్రు దుర్భేధ్యమైన అబూబ్‌మడ్ ప్రాంతంలో అన్నలను ధీటుగా ఎదుర్కొంటూ భద్రతా బలగాలు దూసుకుపోతున్నాయి. ఈ క్రమంలో వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. ఆకురాలే కాలం అన్నలకు కష్టకాలం అని ఇన్నాళ్ళు భావించారు. ఛత్తీస్‌ఘడ్ దండకారణ్యంలో విస్తారంగా వర్షాలు పడి దండకారణ్యంలో కాలుపెట్టడానికి వీలులేని క్రమంలో మావోలపై పోలీసులు పైచేయ్యి సాధిస్తున్నారనే విషయం స్పష్టమవుతుంది. తాజా ఎన్‌కౌంటర్ బట్టి చూస్తే ఛత్తీస్ >>2

## భారీగా ఐఎఎస్‌ల బదలీలు

**విజయవాడ.జులై2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ సేవల పరిధిలో ఉన్న పలువురు ఐఎఎస్ అధికారులు భారీగా బదిలీ అయ్యారు. వారందరిని ఆయా జిల్లాలకు కలెక్టర్లుగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీంబ్‌కుమార్ ప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసారు.శ్రీకాకుళం జిల్లా కలెక్టరుగా స్వప్నిల్ దినకర్‌ను, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్‌గా శ్యామ్ ప్రసాద్,అనకాపల్లి జిల్లా కలెక్టరుగా కె.విజయ, అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరుగా రావిరాల మహేశ్ కుమార్, కడప జిల్లా కలెక్టరుగా లోతేటి శివ శంకర్,పల్నాడు జిల్లా కలెక్టరుగా అరుణ్ బాబును,నెల్లూరుజిల్లా కలెక్టరుగా ఓ. ఆనందను, తిరుపతి జిల్లా కలెక్టర్‌గా డి.వెంకటేశ్వర్, అన్నమయ్యజిల్లా కలెక్టరుగా చామకూరి శ్రీధర్, సత్యసాయి జిల్లా >>2



మంగళవారం పలు శాఖలపై మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించిన సిఎం చంద్రబాబు

# త్వరలో కొత్త ఇసుక పాలసీ

>> పాలసీని తీసుకొస్తామన్నారు. రాష్ట్రంలో రహదా రుల దుస్థితిపై సీఎం చంద్రబాబు మలి సమీక్షను నిర్వహిస్తూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే రోడ్లు దారుణంగా దెబ్బతిన్నా యన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లను బాగుచే యడం ఒక విధానం, అయితే తక్షణం ప్రజల కష్టాలు తీర్చేందుకు రహదారులపై గుంతలు పూడ్చడం,వెంటనే మరమ్మత్తులు చేయాల్సిన రోడ్లపై దృష్టి పెట్టాలన్నారు.ఎన్ని కిలో మీటర్ల మేర రోడ్లు,ఏ మేర దెబ్బతిన్నాయి అనే విషయంలో సత్వరమే నివేదికలు సిద్ధం చేయా లన్నారు. రోడ్ల మరమ్మత్తులకు సంబంధించి సాంకేతికంగా అందుబాటులోకి ఆర్థిక సమస్యలు ఉన్నా, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రోడ్ల మరమ్మత్తులకు ప్రాధాన్యం ఇస్తామని సీఎం చంద్రబాబు తెలి పారు.నిత్యవసర సరుకుల భారం తగ్గించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు రాష్ట్రంలో ప్రస్తుతం నిత్యావసర సరుకు ధరలపై వ్యవసాయ శాఖ,,మార్కెటింగ్ శాఖ,సివిల్ సప్లయి శాఖ అధికారులు,మంత్రులు సమీక్ష చేసారు. బియ్యం, కందిపప్పు, టమోటా, ఉల్లి ధరల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపైన చివరిగా ముఖ్యమంత్రి సమీక్షించారు. డిమాం డ్‌కు సరిపడా సరఫరా లేక కందిపప్పు ధర అంతకంతకు పెరుగుతుందని అధికారులు తెలి పారు.టమోటా,ఉల్లిపాయల ధరలు ఒక్కోసారి అనుహ్యంగ పెరగడం వల్ల ప్రజలపై భారం పడుతుందని అధికారులు సీఎంకు వివరించారు. ధరలు నియంత్రణకు చర్యలు తీసుకోవాలనే దానిపై ప్రణాళికతో రావాలని సీఎం చంద్రబాబు సూచించారు.నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు ఆయా సరుకుల దిగుమతుల కోసం అవసరమైన చోట కేంద్రంతో కుడా సంప్ర దింపులు జరుపుదామని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో 122రైతు బజార్లు ఉన్నా యని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరిం చారు.వాటి నిర్వహణ సరిగా లేక వాటి ఏర్పాటు వెనుక ఉద్దేశం నెరవేరడం లేదన్నారు.ఈ మూడు సమీక్షల్లోను మంత్రులు కింజరపు అచ్చె న్నాయుడు,కొల్లు రవీంద్ర,నాదెండ్ల మనోహర్, బీసీ జనార్దన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌తో పాటు ఆయా శాఖల ఉన్నతాధి కారులు పాల్గొన్నారు.

# ఎన్నిసార్లు ఓడినా.. మార్పు రాదా?

>> తీర్మానం చర్చ సందర్భంగా ప్రధానిమోడీ మంగళవారం లోక్‌సభలో ప్రసంగిస్తూ విప క్షాలపై విరుచుకుపడ్డారు. ఎన్ని అబద్ధాలు చెప్పి నా లోక్‌సభ ఎన్నికల్లో విపక్షాలకు మళ్లీ ఘోర ఓటమి తప్పలేదని, వారి భాధను అర్థంచేసు కోగలనని ఎద్దేవాచేసారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీపై మోడీ సెటైర్లువేసారు. కాంగ్రెస్‌ప్రతిపక్షంలోనే కూర్చోవాలని ప్రజలు మరోసారి తీర్పునిచ్చారని, వరుసగా మూడు సార్లు ఆపార్టీ 100 సీట్ల మార్కు దాటలే దన్నారు. ఇన్నిసార్లు ఓ డినా వారిలో ఎలాంటి మార్పులరాలేదన్నారు. ప్రజలు ఏంకోరుతున్నారో ప్రతిపక్షాలకు అర్థం కావడంలేదని, 99 సీట్లు వచ్చాయని కాంగ్రెస్‌నేతలు మిఠాయిలు పం చుకుంటున్నారని, కాంగ్రెస్ వందకు 99 సీట్లు కాదని, 543లో 99 సీట్లు వచ్చాయని, వారి స్ట్రైక్‌రేట్ 26శాతం మాత్రమేనని ప్రజా తీర్పును ఇకనైనా ఆనేతలు గౌరవించాలని అన్నారు. సభా గౌరవాన్ని హుందాతనాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎన్నికైన ఎంపిలుగా మనదేనని పదేళ్లలో అవినీతి రహిత పాలన అందించామని, అదిచూసే ప్రజలు మరోసారి మాకు అవకాశ మిచ్చారని గత పదేళ్లలోప్రపంచ దేశాల్లో దేశప్ర తిష్ట మరింతపెరిగిందని, ఇవాళ ప్రపంచమంతా మనవైపు చూస్తోందని, భారత్‌ప్రథమ్ అనే మా విధాన ంమరింత ముందుకు తీసుకెళతామని అన్నారు. కొన్ని దశాబ్దాలపాటు దేశంలో బుజ్జగింపు రాజకీయాలు కొనసాగాయని దేశం ఎంతో తీవ్రంగా నష్టపోయిందన్నారు. 2014లో దేశం నిరాశ నిస్పృహలతో కూరుకున్నదని, ప్రజలంతా మార్పుకోరుకున్నారని, అప్పుడు ఏపేపర్‌చూసినా కుంభకోణాల వార్తలే అని గత ప్రభుత్వాల పాలనలో రూపాయిలో 50పైసలు అవినీతిజరిగేదన్నారు. గతంలో గ్యాస్ కెనెక్షన్ల కోసం ఎంపిలచుట్టూ తిరిగేపరిస్థితి ఉందని రేషన్ బియ్యం దొరకడం కష్టంగా ఉండేదని వీటన్నింటితోప్రజలు విసుగెత్తిపోయారన్నారు. మమ్మల్ని ఎన్నుకున్న తర్వాతే ఈ మార్పు వచ్చిందని ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెరిగిం దన్నారు.

### పిల్లాడి తీరులో మార్పురాలేదు..రాహుల్‌పై ఛలోక్తులు

ఇండియాకూటమి నేతగా వచ్చినరాహుల్‌పై ప్రధానిమోడీ ఛలోక్తులతోసభలో నవ్వులు కురిపించారు.చిన్నపిల్లాడి మనస్తత్వం ఇంకా పోలేదని, చట్టసభలో ఆలింగనంచేసుకుంటారు. కన్నుగీటి వెళతారని ఎద్దేవాచేసారు. కాంగ్రెస్ పార్టీ ఒక పరాన్నజీవి వంటిదని, ఆపార్టీమిత్ర పక్షాల ఓట్లను సైతం తినేస్తుందని సెటైర్లు వేసారు. రాజకీయంగా యువరాజుకు ఇంకా పరిణతి రాలేదన్నారు. పిల్లాడి తీరు మారాల్సి ఉందని తననికొడుతున్నారంటూ దొంగ ఏడ్పులు ఏడ్చాడని అన్నారు. ఆ పిల్లాడు సభలో కన్ను కొట్టిన తీరును అంతా చూసారన్నారు. కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తిన మోడీ హిందువులను ఉగ్రవాదులుగా చూస్తున్నదని ఆరోపించారు. ఓబిసి వర్గాలను దొంగలుగా చిత్రిస్తోందని, అబ ద్ధాల రాజకీయాలు ఎంతోకాలం నిలబడవ న్నారు. చివరకు ఈవిఎంలపైనా బురదజల్లా రన్నారు. రాజ్యాంగం రిజర్వేషన్లున రాఫెల్‌పైనా దుష్ప్రచారంచేసారన్నారు.

ఎల్‌ఐసి బ్యాంకులు, అగ్నివీర్‌లోనూ అబద్ధాలు చెప్పారన్నారు. రైతులకు ఎంఎస్‌పి ఇవ్వడం లేదని అన్నారని ఇలాంటి కల్లబొల్లి కబుర్లు ప్రజలు నమ్మలేదన్నారు. ఎస్సీ ఎస్టీలకు కాంగ్రెస్ వ్యతిరేకం అని రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ చెప్పారని, నెహ్రూ ప్రభుత్వ విధానాలు నచ్చకే ఆయన రాజీనామా చేసారని ప్రధానిమోడీ గుర్తుచేసారు.



మంగళవారం హత్రాస్ ఘటనలో రోధిస్తున్న బాధితులు

# విమర్శకు తావులేని మెగా డిఎస్సీ: మంత్రి లోకేష్

>> తక్కువ పోస్టులు వచ్చాయంటూ పలువురు అభ్యర్థులు తనని కలిసిన విషయాన్ని మంత్రి లోకేష్ అధికారుల వద్ద ప్రస్తావించి వివరాలు అడిగారు. ప్రకాశం జిల్లాలో ఉపాధ్యాయుల పదోన్నతులపై కొంతమంది కోర్టును ఆశ్రయిం చారని, దీనివల్ల పోస్టులు తగ్గాయని అధికారులు వివరణ ఇచ్చారు. అనంతపురం, శ్రీకాకుళం, నెల్లూరు జిల్లాల్లో పోస్టులకు సంబందించి న్యాయపరమైన వివాదాలను పరిష్కరించి పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ అధికారులను ఆదేశించారు. స్కూళ్ల మూసివేతకు సంబంధించి గత ప్రభుత్వం తీసు కొచ్చిన జీఓ 117 వల్ల ఎలాంటి నష్టం కలిగిం దన్న విషయమై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. మెగా డిఎస్సీలో వయోపరిమితి సడలింపు అంశాలను అధికారులు మంత్రి దృష్టికి తీసుకురాగా, దీనిపై చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. ఎపి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ఔట్‌సోర్సింగ్ కింద పనిచేస్తున్న 1633 మంది బోధన సిబ్బంది డిమాండ్లపై అధ్యయనం చేసి వారికి నష్టం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక ఇవ్వాలని అధికారులను మంత్రి లోకేష్ కోరారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతపై అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి లోకేష్ సూచించారు. ఎలాంటి విమర్శలకు తావులేకుండా పకడ్బందీగా వ్యవహరించాలని అన్నారు. ఈ సమావేశంలో స్కైల్‌ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశి ధర్,కమిషనర్ సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

## భారీగా ఐఎఎస్‌లు బదలీలు

>> కలెక్టరుగా టిఎస్ చేతన్, నంద్యాల జిల్లా కలెక్టర్‌గా బి.రాజకుమారి, విశాఖ జిల్లా కలె క్టరుగా హరేందిరా ప్రసాద్‌లు నియమితుల య్యారు.

## నేడు హస్తినకు సిఎం చంద్రబాబు

>> క్టులకు సంబంధించిన వివరాలను అధి కారులు ఇప్పటికే ఆయన సేకరించారు. వివిధంశాలపై ఆయన కీలకంగా సమీక్షలు నిర్వహించారు.రాష్ట్ర ఆర్థిక స్థితి, ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించి ఆయన సమగ్ర సమా చారంతో ఉన్నారు.కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి సంబంధించి నిధులు కేటాయింపుకు చంద్ర బాబు ప్రధాని మోడీని, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను అభ్యర్ధించే అవకాశం ఉంది.

# భారీ ఎన్‌కౌంటర్

>>ఘడ్‌లో నారాయణపూర్ జిల్లా అబూజ్ మడ్‌లోని కోహ్కమెటా అటవీ ప్రాంతంలో సోమవారం భద్రతా బలగాలకు మావోయిస్టు లకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో 11 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. కోహ్కమెటా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు మావోయిస్టులు సమావేశం అయ్యారన్న సమాచారం మేరకు సమీప అటవీ ప్రాంలో డీఆర్జీ ఎస్టీఎఫ్ బీఎస్ఎఫ్ ఐటీబీటీ భద్రతా బలగాలు ఉమ్మడి కూంబింగ్ నిర్వహించారు. కూంబింగ్ చేస్తున్న భద్రతా బలగాలకు మావోలు తారసపడడంతో ఇరువురు మధ్య ఎదురుకా ల్పులు జరిగాయి. కాల్పుల్లో 11 మంది మావో యిస్టులు మృతిచెందగా మరికొంత మంది గాయపడినట్లు ఛత్తీస్‌ఘడ్ పోలీసు ఉన్నతా ధికారులు తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. మృతిచెందిన మావో యిస్టుల మృతదేహాలను అటవీ ప్రాంతం నుంచి తరలించేందుకు పోలీసు అధికారులు కృషి చేస్తున్నారు.

## ఆర్థికశాఖ పిఎస్‌గా పీయూష్‌కుమార్ సిఎఫ్‌ఎస్‌ఎస్ సిఇఒ గా వినయ్‌చంద్

**విజయవాడ,జులై 2,ప్రభాత వార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శిగా పీయూష్‌కుమార్‌ను నియమించింది. తాజాగా ఆయనకు ప్రణాళికశాఖ ముఖ్యకార్యదర్శతో పాటు, ఏపీ స్టేట్ ప్లానింగ్ సొసైటీ సీఈఓగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతల్ని అప్పగించింది. ఆంధ్రప్రదేశ్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ సిస్టమ్స్ అండ్ సర్వీసెస్ (ఏపీసీఎఫ్ఎస్ఎస్) ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) గా ఉన్న ఐఎఫ్ఎస్ అధికారి సునీల్‌కుమార్ రెడ్డిని బదిలీ చేసింది. ఆయన్ను అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ కార్యాలయానికి రిపోర్టు చేయాలని ఆదేశించింది.

తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఏపీసీఎఫ్ఎస్ఎస్ సీఈఓగా వాడ్రేవు వినయ్‌చంద్ వ్యవహరిస్తారని పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# 'నీట్' లీకేజీపై కఠిన చర్యలు: ప్రధాని

**న్యూఢిల్లీ,జులై 2:** నీట్‌యుజి ప్రశ్నాపత్రాల లీక్ అంశం దేశాన్ని కుదిపేస్తోంది. పార్లమెంటులో ప్రధాని నీట్ లీకేజిపై స్పందించారు. ప్రశ్నా పత్రాల లీకేజిల అంశం అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నామని ప్రధానిమోడీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలుతెలిపే తీర్మానంపై జరిగిన చర్చలోప్రసంగించిన మోడీ నీట్‌ప్రశ్నాపత్రి లీక్ నిందితులను కఠినంగా శిక్షిస్తామన్నారు. విద్యావ్యవస్థను బలోపేతంచేసే చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం చర్చ సందర్భంగా లోక్‌సభలోప్రసంగించినమోడీ లీక్‌ఘటనపైవేగంగా దర్యాప్తు జరుగుతున్న దన్నారు. ఇప్పటికే సిబిఐకి దర్యాప్తు అప్పగిం చామని, మూడు రాష్ట్రాల్లో కేసులు నమోదయ్యా యయని, ఆరుగురుకిపైగా అరెస్టు చేసారన్నారు. ప్రతిపక్షాలు భావిస్తున్నట్లు నీట్‌పై ప్రభుత్వం ఎప్పటికీ వెనకడుగు వేయదన్నారు. పరీక్ష నిర్వ హణను మరింతగా పటిష్టం చేస్తున్నట్లు చెప్పారు. నీట్ లీకేజి అంశాన్ని ప్రతిపక్షాలు రాద్ధాంతంచేస్తున్నాయని, రాజకీ యం చేస్తున్నాయని మండిపడ్డారు.

# ప్రాణాలు తీసిన తొక్కిసలాట

>> తీవ్రంగా గాయపడినట్లు తేలింది. వారం దరినీ సమీపంలోని ఆసుపత్రులకు తీసుకు పోయారు. ఒక ప్రార్థనా కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాటకారణంగా ఇదంతా జరిగిందని ఈటా చీఫ్‌మెడికల్ అధికారి డా.ఉమేష్ కుమార్‌త్రిపాఠి అన్నారు. ఈటా ఎస్ఎస్‌పి రాజేష్‌కుమార్ మాట్లాడుతూ చనిపోయినవారిలో ముగ్గురు చిన్నారులు కూడా ఉన్నారన్నారు. సికిందర్‌రావు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ తొక్కి సలాట జరిగిందనిఅ ఆన్నరు. ఇప్పటివరకూ 107 మృతదేహాలను గుర్తించామని, వారిలో 23 మంది మహిళలు, ముగ్గురు చిన్నారులు న్నారన్నారు. ఇదిలా ఉంటే గాయపడినవారిలో 100 మందికిపైగా ఉన్నట్లు తేలింది. హత్రాస్ లోని మానవ్ మంగళ్‌మిలన్ సద్భావనా సమాగమం కమిటీ ఆధ్వర్యంలో ఈ ప్రార్థనా కార్యక్రమం జరిగింది. అకస్మాత్తుగా జరిగిన తొక్కిసలాటలోనే ఈ ఘోరం జరిగిందని అధి కారులు చెపుతున్నారు. కార్యక్రమం ముగిసిన తర్వాత అందరూ ఒక్కసారిగా బయటకు వచ్చారని, డ్రెయిన్‌పై రోడ్డునిర్మాణం జరిగిందని, అందరూ అందులోపడి నలిగిపోయారని కలెక్టర్ ఆశిష్‌కుమార్‌మాట్లాడుతూ మొత్తంగా 107 మందివరకూచనిపోయినట్లు అధికారులు గుర్తిం చారన్నారు. సికందరరావు పోలీస్‌స్టేషన్‌పరిధి లోని ఫుల్రాయ్ గ్రామంలోజరిగిన సత్సంగ్‌లో ఈఘోరం జరిగింది. ఈ కార్యక్రమానికి సబ్‌డి జవినల్ మేజిస్ట్రేట్ అనుమతులిచ్చారని, అధికారులు కూడా భద్రతా ఏర్పాట్లుచేసారని, ఇతర ఏర్పాట్లు అన్నీ నిర్వాహకులే చేసుకున్నారని కుమార్ చెప్పారు. మృతుల కుటుంబాలకు రెండేసి లక్షలచొప్పున పరిహారం ప్రకటించారు. తీవ్రంగా గాయపడినవారికి 50 వేల రూపాయలపరిహారం అందిస్తున్నట్లు కలె క్టర్‌తెలిపారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ బాధితులకు సత్వరమే చికిత్సలు అందించాలని కోరారు. ఘోరప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోడీ, యూపి సీఎం ఆదిత్యనాథ్ తదితరులు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. యుపిలోని ఇద్దరు మంత్రులు లక్ష్మీనారాయణ్‌చౌదరి, సందీప్‌సింగ్‌లను గ్రామానికి పంపించామన్నారు. ప్రధాన కార్యదర్శి, డిజిపిలను కూడా ఆప్రాంతానికి వెళ్లి పర్యవేక్షణచేయాలని ఆదేశించామని తెలిపారు. సంఘటనపై విచారణజరిపేందుకు ఒక కమిటీని ఏర్పాటుచేసామన్నారు. ఆగ్రా అదనపు డిజి ఆలీఘర్ కమిషనర్‌ల నేతృత్వంలోనికమిటీ సంఘటనపై సమగ్ర దర్యాప్తుజరిపి నివేదిక ఇస్తుందన్నారు. లోక్‌సభలో ఇండియా కూటమి నేత రాహుల్ గాంధీ కూడా ఈఘోర సంఘటనపై సంతాపం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు. అంతేకాకుండా ఇండియా కూటమిలోని పార్టీల కార్యకర్తలు సహాయక చర్యల్లో పాల్గొనాలని ఈ విపత్కర సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేసారు.



మంగళవారం విశాఖ జైలు వద్ద మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్రహోంమంత్రి వంగలపూడి అనిత

# జైల్లోనే డి.అడిక్షన్ సెంటర్ పెట్టే యోచన

>> లతో సమీక్ష నిర్వహించి జైలుసిబ్బంది సంక్షేమం చూస్తామని హామీ ఇచ్చారు. అధేవిధంగా ఖైదీలకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి వారి ఆరోగ్యానికి పెద్దపీట వేస్తాం అని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించి ఉక్కుపాదంమోపుతాం అన్నారు. త్వరలో ఆరిలోవ నూతన పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రానుందని ఆమె వెల్లడించారు. అసలు దిశ చట్టం చేయలేదని, ఇక దిశ చట్టం ఎక్కడ ఉంటుందని, అందచేతనే దిశ పోలీస్‌స్టేషన్ పేరు మారుస్తున్నట్టు ప్రకటించారు. సిఎస్ఆర్ నిధులతో 76 టెస్టుఉ నిర్వహించే ఒక ల్యాబ్ ప్రారంభించామన్నారు. క్షమాభిక్షలకు కూడా ఐదేళ్ళ నుంచి నిలిపివే శారన్నారు. లోపల అనేక వస్తువులు తయారు చేస్తున్నారని, వాటిని అమ్మకాలు చేసేందుకు కూడా తాము ఆలోచన చేస్తామని చెప్పారు. గంజాయిని అరికట్టేందుకే మంత్రుల సబ్‌కమిటి కూడా ఏర్పాటు చేసామన్నారు. వాస్తవ పరిస్థితులు తెల్సుకునేందుకు జైల్లో పర్యటించామన్నారు. కనీసం బెయిల్ మంజూరు చేసుకోలేక అనేక మంది జైల్లో మగ్గుతున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. గంజాయి కేసుల్లో ఇరుక్కున్న రిమాండ్ ఖైదీలతో మాట్లాడారు. ఘటనలకు సంబంధించిన వివరా లను అడిగి తెల్సుకున్నారు. జైలు సందర్శనలో భాగంగా శ్రామికవనంలో ఖైదీలు తయారు చేస్తున్న వివిధ వస్తువులను పరిశీలించారు. ప్రింటింగ్ ప్రెస్, బుక్ బైండింగ్, చేనేత మగ్గం, శానిటైజర్, డ్రీ యూనిట్, స్టీల్ యూనిట్, పెయింటింగ్ కేంద్రాలను తనిఖీ చేసారు. అక్కడ తయారవుతున్న నోటు పుస్తకాలు, బైండింగ్ పుస్తకాలు, చేనేత వస్త్రాలు, కుర్చీలు, శానిటైజర్ కిట్లు, ఇతర వస్తువులను పరిశీలించారు. అక్కడ నైపుణ్యంతో పనిచేస్తున్న ఖైదీలతో ఆమె మాట్లాడారు. జైలు సందర్శనలో భాగంగా రాష్ట్ర హోం మంత్రి గంజాయికేసులోని రిమాండ్ ఖైదీలతో మాట్లాడారు.

## ఆగస్టు 5 నుంచి టెట్ పరీక్షలు

>> ప్రశ్నపత్రాలను అందుబాటులో ఉంచు తారు. ఈ నెల 25 నుంచి హాల్‌టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చు. టెట్ పరీక్షలు ఆగస్టు 5 నుంచి 20 వరకు ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. పరీక్షల అనంతరం ప్రాథమిక 'కీ'ని ఆగస్టు 10న, తుది కీని 24న విడుదల చేస్తారు. ఆగ స్టు 30 టెట్ ఫలితాలు ప్రకటిస్తారు. టెట్‌కు సం బంధించిన పూర్తి వివరాలు సంబంధిత వెబ్‌సైట్‌లో సమగ్రంగా వివరించారు.

## వారం - వర్జ్యం

తేది : 03-07-2024, బుధవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
ద్వాదశి ఉ.7.11
రోహిణి తె.4.07
వర్జ్యం రా.8.17-9.51
దు.మ.11.53-12.46
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**వృషభం :** కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. సోదరుల నుండి ధనలాభం.

**మిథునం:** రుణాలను కొంతవరకు తీరుస్తారు. చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు.

**కర్కాటకం:** శ్రమాధికం. పనులలో జాప్యం పెరిగిన చివరికి పూర్తి చేస్తారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**సింహం :** వృత్తి వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**కన్య :** సోదరులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకొంటారు. ధనలాభం.

**తుల :** నూతన మిత్రులు పరిచయమై కొత్త పనులకు శ్రీకారం చుడతారు. వాహన, భూయోగాలు పొందుతారు.

**వృశ్చికం:** దూర ప్రయాణాలు లాభిస్తాయి. మిత్రులను కలిసి కష్టసుఖాలు పంచుకుంటారు.

**ధనుస్సు:** పాత మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** సంతానం నాకు నూతన ఉద్యోగవకాశాలు పొందుతారు. విద్యా, వివాహ యత్నాలు అనుకూలిస్తాయి.

**కుంభం :** ప్రయాణాలలో తొందర పాటు వద్దు. వివాదాలకు కోపతాపాలకు దూరంగా వుండండి.

**మీనం :** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 02/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:02/07/24

| THANGAM SERIES Dr No:1 | NALLANERAM SERIES Dr No:1 |
|---|---|
| 1st Prize Rs.100000/- 585208 | 1st Prize Rs.100000/- 232323 |
| 2nd Prize Rs.7000/- 38282 | 2nd Prize Rs.7000/- 41859 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11446 19701 19826 37117 41036 | 05209 06113 17551 18193 19081 |
| 43563 58683 75333 78341 85188 | 37209 49862 52037 81201 83046 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0105 0346 0713 1164 4062 | 0108 0608 0616 3014 3239 |
| 4157 4517 7522 7787 9703 | 4527 5283 8411 9312 9836 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0974 3747 4458 4667 4858 | 0654 1464 2019 2099 2796 |
| 5841 5905 5982 8644 9494 | 3341 4129 5358 8053 9063 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 087 119 245 316 491 | 051 154 270 367 424 |
| 565 642 735 899 953 | 569 660 702 803 983 |

DrawDate on:02/07/24

| KUMARAN SERIES Dr No:1 | VISHNU SERIES Dr No:1 |
|---|---|
| 1st Prize Rs.100000/- 149311 | 1st Prize Rs.100000/- 663803 |
| 2nd Prize Rs.7000/- 35733 | 2nd Prize Rs.7000/- 45910 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 23391 30103 32233 42602 48791 | 03909 06566 10213 25378 37441 |
| 58827 80890 86776 88453 89055 | 40771 48214 49652 96259 97657 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1832 2146 2814 3508 3597 | 0021 0903 1059 1996 2682 |
| 3637 5713 7261 8299 9876 | 3462 4210 4327 5487 8751 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0574 0763 0992 2976 3619 | 1047 1790 2893 2961 5078 |
| 3894 8389 8415 8777 9218 | 6124 6358 6371 9408 9972 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 063 104 259 355 469 | 050 117 298 372 473 |
| 571 677 730 874 908 | 548 603 718 850 962 |

DrawDate on:02/07/24

| SWARNALAXMI SERIES Dr No:1 | LION SERIES Dr No:1 |
|---|---|
| 1st Prize Rs.100000/- 532110 | 1st Prize Rs.100000/- 153443 |
| 2nd Prize Rs.7000/- 65635 | 2nd Prize Rs.7000/- 86103 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19103 21284 32918 43415 54159 | 18187 29103 31370 42931 53729 |
| 65299 65882 76359 87243 98286 | 64270 64936 75187 75716 97600 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0124 2055 4256 4441 4820 | 2295 3536 4601 5341 6060 |
| 7323 7811 8137 8893 9908 | 7191 7323 8533 9139 9936 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1153 1644 1797 3796 4416 | 1570 2274 2451 3557 3958 |
| 4654 6470 6861 7089 9257 | 4055 4771 6673 7613 7667 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 006 154 221 305 485 | 026 172 264 377 499 |
| 553 683 777 846 943 | 584 643 701 885 950 |

THE GOVERNMENT OF BODOLAND
Results of 02/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:02/07/24

| NAGARAJA SERIES Dr No:1 | SINGAM SERIES Dr No:1 |
|---|---|
| 1st Prize Rs.5000/- NB 687734 | 1st Prize Rs.5000/- SE 485263 |
| 2nd Prize Rs.1000000/- 211769 | 2nd Prize Rs.1000000/- 789223 |
| 3rd Prize Rs.7000/- 91015 | 3rd Prize Rs.7000/- 22360 |
| 4th Prize Rs.3500/- | 4th Prize Rs.3500/- |
| 03604 19071 32798 56361 57802 | 04304 04513 16496 28016 28470 |
| 67745 68907 69808 79456 89372 | 31674 55844 68552 73387 87254 |
| 5th Prize Rs.200/- | 5th Prize Rs.200/- |
| 1330 1526 4003 4727 5530 | 1794 2060 2478 3049 4421 |
| 5735 6551 6599 7040 9017 | 5588 5641 7783 8546 9854 |
| 6th Prize Rs.100/- | 6th Prize Rs.100/- |
| 1245 1371 1807 6523 7294 | 0855 1036 4263 4839 5074 |
| 7458 7526 8319 8725 9691 | 6632 6768 7240 7876 9729 |
| 7th Prize Rs.50/- | 7th Prize Rs.50/- |
| 023 156 218 323 425 | 085 130 250 342 469 |
| 535 646 733 815 916 | 564 654 741 814 964 |
| 8st Prize Rs.100000/- 687734 | 8st Prize Rs.100000/- 485263 |
| 9st Prize Rs. 50000/- 87734 | 9st Prize Rs. 50000/- 85263 |
| 10st Prize Rs. 30000/- 7734 | 10st Prize Rs. 30000/- 5263 |
| 11st Prize Rs. 1000/- 734 | 11st Prize Rs. 1000/- 263 |
| 12st Prize Rs. 100/- 34 | 12st Prize Rs. 100/- 63 |
| 13st Prize Rs. 10/- 4 | 13st Prize Rs. 10/- 3 |

DrawDate on:02/07/24

| KUIL SERIES Dr No:1 | ROSA SERIES Dr No:1 |
|---|---|
| 1st Prize Rs.5000/- LB 638728 | 1st Prize Rs.5000/- SG 931689 |
| 2nd Prize Rs.1000000/- 157534 | 2nd Prize Rs.1000000/- 393586 |
| 3rd Prize Rs.7000/- 40326 | 3rd Prize Rs.7000/- 05816 |
| 4th Prize Rs.3500/- | 4th Prize Rs.3500/- |
| 02947 12947 19831 22854 27089 | 00320 08649 09491 09732 21301 |
| 68116 75666 84433 85832 92325 | 38636 44192 75885 79699 98140 |
| 5th Prize Rs.200/- | 5th Prize Rs.200/- |
| 0466 0536 0681 5017 5433 | 0763 3190 3234 4215 4274 |
| 6872 6928 8393 9121 9986 | 4694 4876 5302 7883 9481 |
| 6th Prize Rs.100/- | 6th Prize Rs.100/- |
| 0491 3036 4207 4349 4790 | 1264 1315 3194 3394 4422 |
| 5872 6274 6427 7689 7986 | 6724 6899 7401 7457 8466 |
| 7th Prize Rs.50/- | 7th Prize Rs.50/- |
| 071 112 292 346 487 | 007 196 241 384 487 |
| 529 678 750 800 948 | 582 698 757 803 973 |
| 8st Prize Rs.100000/- 638728 | 8st Prize Rs.100000/- 931689 |
| 9st Prize Rs. 50000/- 38728 | 9st Prize Rs. 50000/- 31689 |
| 10st Prize Rs. 30000/- 8728 | 10st Prize Rs. 30000/- 1689 |
| 11st Prize Rs. 1000/- 728 | 11st Prize Rs. 1000/- 689 |
| 12st Prize Rs. 100/- 28 | 12st Prize Rs. 100/- 89 |
| 13st Prize Rs. 10/- 8 | 13st Prize Rs. 10/- 9 |

DrawDate on:02/07/24

| DEAR SERIES Dr No:1 | ABBLE SERIES Dr No:1 |
|---|---|
| 1st Prize Rs.5000/- BK 216076 | 1st Prize Rs.5000/- DH 249610 |
| 2nd Prize Rs.1000000/- 647391 | 2nd Prize Rs.1000000/- 863607 |
| 3rd Prize Rs.7000/- 74741 | 3rd Prize Rs.7000/- 53398 |
| 4th Prize Rs.3500/- | 4th Prize Rs.3500/- |
| 05741 18327 28734 35325 38908 | 01197 03482 36328 38995 42869 |
| 44638 49529 81891 81901 92888 | 44783 45514 58323 64691 84046 |
| 5th Prize Rs.200/- | 5th Prize Rs.200/- |
| 1650 2032 3595 5007 5008 | 1224 2674 4384 5160 6381 |
| 5231 6332 8318 8804 9258 | 7077 7250 8239 8892 8935 |
| 6th Prize Rs.100/- | 6th Prize Rs.100/- |
| 1456 1463 3554 3601 4452 | 1858 2742 2800 3042 3633 |
| 4911 7042 7222 7987 9250 | 3861 5647 7210 8115 8767 |
| 7th Prize Rs.50/- | 7th Prize Rs.50/- |
| 038 198 243 339 449 | 063 100 247 385 495 |
| 586 696 765 866 917 | 569 605 714 816 924 |
| 8st Prize Rs.100000/- 216076 | 8st Prize Rs.100000/- 249610 |
| 9st Prize Rs. 50000/- 16076 | 9st Prize Rs. 50000/- 49610 |
| 10st Prize Rs. 30000/- 6076 | 10st Prize Rs. 30000/- 9610 |
| 11st Prize Rs. 1000/- 076 | 11st Prize Rs. 1000/- 610 |
| 12st Prize Rs. 100/- 76 | 12st Prize Rs. 100/- 10 |
| 13st Prize Rs. 10/- 6 | 13st Prize Rs. 10/- 0 |



తిరుపతి రుయాలో చికిత్సలో ఉన్న లబ్ధిదారుకు పింఛన్ అందిస్తున్న సచివాలయ సిబ్బంది

# ఐసియులో అందిన ఎన్టీఆర్ భరోసా పింఛన్

## - కమిషనర్ చొరవను అభినందించిన పార్టీలు

**పుంగనూరు,జూలై 2 ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన మహిళ తీవ్రఅనారోగ్యానికి గురై తిరుపతి రూయా వైద్యశాలలో అత్యవసర చికిత్సలో ఉండగా, కమీషనర్ నర్సింహప్రసాద్ ఆదేశాల మేరకు ఆమె పింఛన్‌ను వైద్యశాలకు వెళ్ళి అందచేసి సెహబాష్ అనిపించారు, సచివాలయ ఉద్యోగులు. వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని నక్కబండకు చెందిన లబ్దిదారు రాణీ పద్మావతమ్మకు హఠాత్తుగా ఆరోగ్యం వికటించడంతో తిరుపతి రూయా వైద్యశాలలో అత్యవసర చికిత్స పొందుతూ కోలుకుంటున్నారు. జూలై ఒకటవ తేదీన పట్టణంలో 5560 మంది లబ్దిదారులకు గానూ 96శాతం పింఛన్లు అందచేసిన మున్సిపల్ కమీషనర్‌కు రూయాలో రాణీపద్మావతమ్మ చికిత్సలో ఉన్న విషయం తెలిసింది. దీంతో మంగళవారం తెల్లవారుజామునే సచివాలయ అడ్మిన్ ఆనంద,సాయకుడు రాజూనాయక్‌ను తిరుపతికి పంపారు. ఉదయానికల్లా తిరుపతి రూయలో చికిత్సలో ఉన్న ఆమెకు రూ.7వేలు ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ను అందచేశారు.

ఆర్థిక,ఆరోగ్య ఇబ్బందుల్లో ఉన్న రాణీపద్మావతమ్మ కుటుంబానికి ప్రభుత్వం అందించిన పింఛన్ సకాలంలో ఆదుకున్నట్లయింది. కమీషనర్ నరిసింహప్రసాద్, సిబ్బందిని దేశం నాయకులు సివి రెడ్డి,గిరి, శ్రీకాంత్,దినేష్,జనసేన నాయకులు రమణ, బిజెపి నాయకులు మదన్,విజయ్‌శంకర్,ప్రసాద్ తదితరులు అభినందించారు.

# స్కూల్ బస్సు ప్రమాద ఘటనలో చిన్నారులకు మెరుగైన వైద్యం: మంత్రి లోకేష్ ఆదేశం

**అమరావతి, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** కావలి సమీపంలో మంగళవారం పాఠశాల బస్సును ఢీకొన్న ఘటన తనను తీవ్ర ఆందోళనకు గురిచేసిందని రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రమాదంలో క్లీనర్ మృతి బాధాకరమని అన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. స్కూలు యాజమాన్యాలు తమ బస్సులన్నింటినీ కండిషన్‌లో ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. బస్సుల ఫిట్నెస్ విషయలో అత్యంత అప్రమత్తతతో వ్యవహరించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

**ప్రైవేటు పాఠశాల పైకప్పు కూలి విద్యార్థులకు గాయాలు:**

కడప జిల్లా అక్కాయపల్లిలోని ఒక ప్రైవేటు పాఠశాలలో పైకప్పు కూలి ఆరుగురు విద్యార్థులు గాయపడిన ఘటన బాధాకరమని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. సంబంధిత విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాల్సిందిగా జిల్లా అధికారులను ఆదేశించారు.

నిబంధనలు పాటించకుండా స్కూలును నడుపుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వటమైందని మంత్రి లోకేష్ తెలిపారు.

# విద్యుత్తు బిల్లులు డిస్కంల యాప్‌ల్లోకి వెళ్లి కట్టాల్సిందే!

**విజయవాడ,జూలై2,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్తు బిల్లుల చెల్లింపుకు సంబంధించి ఇంధన శాఖ నూతన విధానాన్ని అమలులోకి తీసుకుని వచ్చింది.ఇకపై ఫోన్‌పే, గూగుల్‌పే, పేటిఎం తదితర యూపీఐ యాప్‌ల ద్వారా ఇప్పటి వరకు విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్న వినియోగదారులకు ఆ సదుపాయం అందుబాటులో ఉండదు.జూలై నెల నుంచి వాటి ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించే సేవలు నిలిచిపోయాయి. ఇప్పటికే క్రెడిట్ కార్డు బిల్లుల చెల్లింపు సేవలను ఆ యాప్‌లు నిలిపేశాయి. గూగుల్ ప్లే స్టోర్ నుంచి సంబంధిత విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కం) వినియోగదారులు మొబైల్ ఫోన్‌లో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని బిల్లులు చెల్లించాలని సూచించాయి. ఆర్‌బీఐ మార్గదర్శకాలను అనుసరించి ఆయా చెల్లింపు సంస్థలు జులై ఒకటో తేదీ నుంచి బిల్లుల చెల్లింపు సేవలు నిలిపేశాయి. దీంతో విద్యుత్ వినియోగదారులు ప్రతినెలా బిల్లు చెల్లింపు కోసం ఆయా డిస్కం వెబ్‌సైట్, మొబైల్ యాప్‌ను వినియోగించక తప్పని పరిస్థితి ఏర్పడింది. డిస్కంల యాప్/వెబ్‌సైట్ లోకి వెళ్లిన తర్వాత ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం, ఇతర యూపీఐ యాప్‌లను ఉపయోగించి బిల్లులు చెల్లించవచ్చు. అలాగే డెబిట్, క్రెడిట్ కార్డు, నెట్ బ్యాంకింగ్, వాలెట్స్, క్యాష్ కార్డ్స్ ద్వారా బిల్లులు చెల్లించే అవకాశం ఉంది. ఏపీసీపీడీసీఎల్: ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల పరిధిలోని వినియోగదారులు గూగుల్ ప్లే స్టోర్ నుంచి సెంట్రల్ పవర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. డిస్కం వెబ్‌సైట్ ద్వారా ఇక మీదట విద్యుత్ బిల్లులు చెల్లించాలి. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలు, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల పరిధిలోని వినియోగదారులు గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఎస్టర్న్ పవర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. డిస్కం వెబ్‌సైట్ ద్వారా బిల్లులు చెల్లించాలి.ఉమ్మడి చిత్తూరు, అనంత పురం, కర్నూలు, వైఎస్సార్ నెల్లూరు జిల్లాల పరి ధిలో వినియోగదారులు గూగుల్ ప్లే స్టోర్ నుంచి సౌత ర్న్ యాప్/ వెబ్‌సైట్ ద్వారా బిల్లు లు చెల్లిం చాలి.



ప్రధాని మోడీని కలిసిన జనసేన పార్టీ ఎంపీలు

# రాష్ట్ర అభివృద్ధి, పెండింగ్ ప్రాజెక్టులకు సహకరించండి

## - ప్రధాని మోడీకి 'జనసేన' ఎంపిల వినతి

**అమరావతి,జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధాన మోడీని జనసేన పార్టీ ఎంపీలు వల్లభనేని బాలశౌరి, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. పార్ల మెంట్‌లోని ప్రధాని కార్యా లయంలో వీరు సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు ఆంధ్రప్రదేశ్‌కు ఉండాలని, రాష్ట్ర అభివృద్ధిని ముందుండి నడిపించాలని కోరారు. పోలవరం ప్రాజెక్టుతో పాటు, రాష్ట్ర విభజన అంశాలు, కేంద్ర నుంచి రావాల్సిన గ్రాంట్లు అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. కాకినాడ పార్లమెంట్ పరిధిలో టూరిజం అభివృద్ధికి, జాతీయ విద్యాసంస్థను నెల కొల్పటానికి సహకరించాలని జనసేన పార్టీ ఎంపీలు విజ్ఞప్తి చేశారు.

# డిప్యూటి సిఎం పవన్ కీలకాదేశాలతో విజయవాడలో అదృశ్యమైన యువతి కేసు ఛేదించిన పోలీసులు

## - జమ్ములో యువతి ఆచూకి లభ్యం

**విజయవాడ,జూలై2,ప్రభాతవార్తప్రతినిధి:** డిప్యూటి సీఎం పవన్ కల్యాణ్ కీలకాదేశాలతో విజయవాడలో అదృశ్యమైన యువతి కేసును పోలీసులు ఛేధించారు.భీమవరం పట్టణానికి చెందిన శివకుమారి అనే మహిళ తన కుమార్తె 9నెలల కితం కన్పించకుండా పోయినట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఇటీవల విజయవాడ కలిసి ఫిర్యాదు చేసింది. విజయవాడకు చదువుకునేందుకు వచ్చిన తన కుమార్తెను కొందరు కిడ్నాప్ చేసారని,ఆమె ఆచూకీ తెలియకుండా చేసారని ఆరోపించారు.ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసిన స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేసారు.దాంతో విజయవాడలో ఈ ఘటన చోటు చేసుకున్న పరిధిలో పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ పవన్ కల్యాణ్ స్వయంగా ఫోన్ చేసి కేసును పరిష్కరించాలని ఆదేశించారు.దీంతో కదిలిన ఆ స్టేషన్ పోలీసు యంత్రాంగం.కేసుపై సీరియస్‌గా దృష్టిపెట్టింది.స్వయంగా విజయవాడ నగర పోలీసు కమిషనర్ రామకృష్ణ ఈ కేసుకు సంబంధించి సిబ్బందికి మార్గదర్శకాలు జారీ చేసారు.ఈ క్రమంలో ఈ ఘటనపై పోలీసులు తీసిన ఆరాలో లభించిన క్లూస్ ఆధారంగా ఆమె ఎక్కడ ఉందో కనిపెట్టారు.ఆమెను విజయవాడ రామవరప్పాడుకు చెందిన యువకుడు జమ్ము తీసుకుని వెళ్ళి అక్కడ ఉంటున్నట్లు గుర్తించారు.ఇన్‌స్ట్రాగ్రామ్ మేసేజ్‌లను ట్రాక్ చేయడం ద్వారా పోలీసులు విషయాన్ని తెలుసుకోగలిగారు. పోలీసు కమీషనర్ మిస్సయిన యువతి ఆచూకీ తెలియడంతో ప్రత్యేక బృందాన్ని జమ్మూకు పంపారు.యువతి,ఆమెను అక్కడికి తీసుకుని వెళ్ళిన యువతితో సహా పోలీసులు జమ్మూ నుంచి విజయవాడకు రానున్నారు.

# మాజీ సిఎం జగన్ నివాసం వెనుక రోడ్డులో అడ్డంకుల తొలగింపు

**విజయవాడ,జూలై 2,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో తాడేపల్లిలోని మాజీ సీఎం జగన్ నివాసం ప్రాంగణం చుట్టూ పలు అడ్డంకులు ఉండేవి.వీటి వల్ల సామాన్య ప్రజలు అటుగా వెళ్లడానికి అవకాశం ఉండేది.అధికారుల ఆంక్షలతో ప్రజలు ఆ సమీపంలోని తమ ఇళ్ళకు వెళ్ళాలన్నా చుట్టు తిరిగే పరిస్థితి ఉండేది, నూతనంగా అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం క్రమంగా ఈ దారిలో అడ్డంకులను తొలిగిస్తుంది.బ్బందులకు గురిచేశారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడ్డాక ఆ మార్గంలోని అడ్డంకులను ఒక్కొక్కటిగా తొలగిస్తున్నారు సోమవారం రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత జగన్ నివాసానికి వెళ్లే నాలుగు లైన్ల రహదారిలో రాకపోకలు మరింత సుళువుగా మారే విధంగా చర్యలు చేపట్టారు. వాహనాలను నిలిపివేయకుండా వెళ్తే కట్టడి చేసే టైర్ కిల్లర్లు, హైడ్రాలిక్ బుల్లెట్లను క్రేన్ సాయంతో తీసివేశారు.

ఇవన్నీ విద్యుత్‌తో పనిచేస్తాయి. వీటితో పాటు రోడ్డుపై వేసిన రెయిన్ ప్రూఫ్ టెంట్లు, ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం వైపున ఉన్న పోలీసు చెక్‌పోస్టును సైతం ఎత్తివేశారు. తొలగించిన సామగ్రిని లారీలో తరలించారు.

# రాష్ట్ర వ్యాప్తంగా 6వ తేదీన పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రాబిస్ టీకాలు

**విజయవాడ.జూలై2,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ జూన్‌సిస్ దినోత్సవం సందర్భంగా జులై 6న పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబీస్ టీకాలు వేస్తారు. రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సంచాలకులు విడుదల చేసిన ప్రకటనను అనుసరించి అన్ని ప్రాంతీయ పశు వైద్య శాలలు, వెటర్నరీ పోలి క్లినిక్స్, సూపర్ స్పెషాల్టి హాస్పిటల్స్ వద్ద టీకాలు వేయడానికి ఏర్పాట్లు చేసారు.ఈ కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని 5 లక్షల యాంజీ రేబీస్ టీకాలు పశు సంవర్ధక శాఖ సిద్దం చేసింది. రాష్ట్రంలోని అన్ని పశు వైద్యశాలల వద్ద సమగ్ర సమాచారాన్ని అందిస్తారు. మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన టోల్ ఫ్రీ నెంబర్ 1962ను సంప్రదించవచ్చునన్నారు.

## మీ సేవలు స్ఫూర్తి దాయకం


# పదవి విరమణచేసిన రైల్వే సిబ్బందికి బకాయిలు చెల్లిస్తున్న డిఆర్ఎం వినీత్ సింగ్



**గుంతకల్లు రైల్వే, జులై 02 ప్రభాతవార్త:** రైల్వే అభివృద్ధిలో కార్మికుల సేవలు స్ఫూర్తిదాయకమని డిఆర్ఎం వినీత్ సింగ్ పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంతంలోని గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో జూన్ మ ఆసంలో పదవి విరమణ గావించిన సిబ్బందికి బకాయిల చెల్లింపు కార్యక్రమం స్థానిక రైల్వే ఇన్స్‌ట్యూట్‌లో జరిగింది. ఈ సందర్భంగా పదవి విరమణ గావించిన 60 మంది రైల్వే కార్మికులకు రూ.21కోట్ల 20 లక్షల 28వేల 506 రూపాయల బకాయిలను డిఆర్ఎం వినీత్ సింగ్ చెల్లించారు. ప్రతి ఉద్యోగి కూడా ఏదో ఒక రోజు పదవి విరమణ గావింఛవలసిందే అని చెబుతూ.. రైల్వే అభివృద్ధిలో ముఖ్యంగా కోవిడ్-19 విపత్కర పరిస్థితుల్లో దేశ వ్యాప్తంగా లాక్‌డౌన్ ఉన్న సమయంలో సైతం రైల్వే సిబ్బంది రేయింబవళ్లూ అహర్నిశలు కష్టపడి రైల్వే ఆర్థిక వ్యవస్థ పట్టాలు తప్పకుండా కాపాడుకోవడం వృత్తి పట్ల తమ సిబ్బందికి ఉన్న నిబద్దతకు నిదర్శనమన్నారు. ప్రస్తుతం రైల్వే చెల్లిస్తున్న ఈ బకాయిల డబ్బును అధిక వడ్డీ, చీటీలు, ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చి నష్టపోకుండా ప్రభుత్వ జాతీయ బ్యాంకులలో జమా చేసి అతి జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు డిఆర్ఎం సుధాకర్, సిఎంఎస్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్, సీనియర్ డిఎఫ్ఎం కుందా ప్రదీప్ బాబు, సీనియర్ డిఇఇ( టిఆర్ఎస్ఓ) సి.వీరయ్య, డిసిఎం పోమశేఖర నాయుడు, ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధజకారులు, పదవీ విరమణ గా వించిన సిబ్బంది, వారివారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వలంటీర్ల వంకతో ఎండలో వృద్ధులను తిప్పి, వారి ప్రాణాలు తీసిన జగన్

## 18 రోజుల్లోనే పెన్షన్లు అందించి మాట నిలబెట్టుకున్న ఎన్డీఏ ప్రభుత్వం: మాజీ మంత్రి కెఎస్ జవహర్



**అమరావతి, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇచ్చిన హామీని 18 రోజుల్లోనే అమలు చేసి, దేశ చరిత్రలో నిలిచిపోయేలా పింఛనప్ల పండుగకు 'కూటమి' ప్రభుత్వం శ్రీకారంచుట్టిందని మాజీ మంత్రి కెఎస్ జవహర్ అన్నారు. మంగళవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్‌రెడ్డికి రూ. వెయ్యి పెంచటానికి ఐదేళ్ల పడితే, చంద్రబాబు అధికారం చేపట్టిన 18 రోజుల్లోనే పెంచిన రూ.వెయ్యితోపాటు ఇస్తానన్న బకాయిలతో ఇంటివద్దకే రూ.7వేలు తెచ్చిఇచ్చి పండుటాకులకు పండుగ తెచ్చారన్నారు. నాడు వలంటీర్ల వంతో జగన్‌రెడ్డి పింఛన్‌దారులకు పింఛన్ ఇవ్వకుండా ఎండల్లో తిప్పి 60 మంది ప్రాణాలు తీశారని మండిపడ్డారు. ఆ శాపమే జగన్‌రరెడ్డిని వెంటాడిందని పేర్కొన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ జనం, ఉద్యోగులు మోసపోయి అధికారం ఇచ్చారని, అధికారం ఇచ్చిన ప్రజలకు జగన్‌రెడ్డి వాత పెడితే వారు మళ్లీ చంద్రబాబు పాలనను కోరుకుని అఖండ మెజార్టీని అందించారని అన్నారు. జగన్‌రెడ్డి వలంటీర్లు లేకుండా పింఛన్‌లు ఇవ్వలేనని చెప్పిన అసమర్థుడు అని అన్నారు. నేడు సచివాలయ ఉద్యోగులు, ఇతర ఉద్యోగులతో ఒక్క రోజే99.5శాతం పింఛన్ల పంపిణీ చేశారన్నారు.


# బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

BAJAJ FINSERV

## బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

## రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్‌లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్‌జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(11-07-24) గూడూర్; P5N7SGL7060673, 7498738, 7500155, 7499009, 7499615, 7499752, 7499399, 7498111, 7499214, 7499957, 7566989, 7576432, 7576654. హిందూపూర్ - ధన లక్ష్మీ రోడ్; PEG4SGL7688038, 7682612, 7748984. మార్కాపూర్; PW03SGL7268576, 7438097. నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; P4J5SGL7437354, 7438343, 7437179, 7495785, 7495597, 7578276, 7575532, 7600706, 7628273, 7655432, 7687986, 7700825, 7720214, 7719678, 7718341. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; P6F5SGL7434300, 7497147, 7518591, 7635828. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL7203478, 7636759, 7658553, 7681313. వైజాగ్ - డాబాగార్డెన్స్; PI55SGL7628574, 7675121, 7720071, 7729690. (12-07-24) కర్నూల్ - గాంధీ నగర్; P482SGL7427172, 7427642, 7485025, 7510341, 7510704, 7537520, 7537168, 7548768, 7577669, 7576756, 7594717, 7595056, 7626665, 7627338, 7653789, 7701590. విజయవాడ - భవానీపురం; PMB1SGL7460965, 7498899, 7535381, 7582497, 7590915, 7590413, 7592015, 7615502, 7658926, 7659323, 7658722, 7666225. విజయవాడ - ఎలూరు రోడ్; PMB2SGL7576780, 7702364, 7720768, 7721037, 7720532, 7719242, 7721337, 7744124. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL7427069, 7510522, 7537033, 7563046, 7574769, 7606237, 7630902, 7631177, 7630294, 7675097. (13-07-24) కాశీబుగ్గ - కేటీ రోడ్; P6X9SGL7561139, 7722535. నెల్లూరు; P468SGL7459013, 7507138, 7562263, 7635667, 7673897, 7674303, 7674016, 7673761, 7673590. నెల్లూరు - నవాబ్‌పేట్; PXB4SGL7192148, 7376390, 7390338, 7511437, 7554775, 7576206, 7596144, 7588950, 7604490. శ్రీకాకుళం - రామలక్ష్మణ జంక్షన్; P525SGL7511315, 7510315, 7565773, 7629327, 7643558, 7656436, 7707545, 7707312. శృంగవరపు - కోట; P25WSGL7633834. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL7436748, 7486624, 7510881, 7510642, 7511121, 7533498, 7563854, 7577356, 7684826, 7704034, 7721699, 7730445, 7749225. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL7466537, 7483073, 7484292, 7491485, 7505281, 7511240, 7549239, 7596391, 7607754, 7615426, 7633907, 7626787, 7645628, 7654126, 7654312, 7653792, 7669800, 7731355, 7729489, 7730084, 7735977, 7732794, 7743054. (16-07-24) అనకపల్లి - భార్గవి ప్లాజా; P570SGL7481029, 7509864, 7518864, 7552443, 7576448, 7577073, 7661254, 7729057, 7730929, 7744112. చీరాల - సంత బజార్; P6R9SGL7423940, 7482817, 7483078, 7493393, 7491969, 7493153, 7604660, 7670293, 7716865, 7716414, 7730635, 7730019, 7743904. గుంటూర్ - అరుండేల్‌పేట్; P443SGL7535169, 7547563. గుంటూర్ - కొత్తపేట; P73FSGL7454824, 7482015, 7547604, 7701179, 7728243, 7749681, 7749444. తెనాలి - గాంధి చౌక్; P5L0SGL7702568. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL7425465, 7468260, 7541824, 7607402, 7642586, 7662295, 7745271, 7743548, 7745492. విజయవాడ - రామవరపాడు; PMB5SGL7498147, 7510112, 7600998, 7634118, 7736194. వైజాగ్ - మద్రిపాలెం; PI94SGL7553228, 7564922, 7564642, 7565334, 7564448, 7565026, 7565184, 7564802, 7565486, 7574812, 7592554, 7601924, 7672011, 7720382, 7714523, 7714740, 7749316, 7742944. విజియనగరం - పోర్ట్ ఏ జీ రోడ్; P470SGL7287983, 7437215, 7459174, 7457343, 7481442, 7479150, 7495813, 7496529, 7494619, 7494752, 7494936, 7494334, 7495663, 7495348, 7542742, 7549207, 7565608, 7592304, 7592811, 7604586, 7602975, 7630600, 7638329, 7647209, 7645660, 7647494, 7673485, 7667466, 7700334, 7700214, 7703955, 7716893, 7736457, 7735951, 7736361, 7741932, 7745684, 7745381. (17-07-24) ఏలూరు - వసంత మహల్ స్ట్రీట్; P566SGL7425189, 7425106, 7425291, 7500075, 7542769, 7554186, 7641867. గుడివాడ; P563SGL6282590, 7484312, 7496317, 7496193, 7535936, 7577552, 7746129. నరసారావుపేట - అరుండేల్‌పేట్; P6W7SGL7193670, 7287492, 7384429, 7411331, 7452989, 7454158, 7457460, 7456324, 7472409, 7472775, 7478582, 7484642, 7494828, 7595431, 7608196, 7718558, 7717678, 7718404, 7717260, 7717914, 7743711. నెల్లూరు - కనకమహల్ సెంటర్; P19ISGL7423148, 7442396, 7442044, 7442231, 7470243, 7484736, 7497585, 7496854, 7506907, 7534569, 7554806, 7565663, 7577805, 7577600, 7576880, 7577368, 7662507, 7668854, 7734982. పీలేరు - కడప రోడ్; P6U9SGL7456035, 7554383, 7564754, 7697890, 7716635, 7742520. తిరుపతి - కొర్లగుంట; PNB1SGL7521004, 7554761, 7674628, 7698349. తిరుపతి - తిలక్ రోడ్; PMB9SGL7060568, 7228040, 7251712, 7321063, 7424380, 7673930, 7670107, 7673770, 7670856, 7670504, 7673608, 7673296, 7687971. తుని - సినిమా రోడ్; P6I3SGL7499417, 7552883, 7630925, 7635952, 7635298, 7643706, 7702327, 7716556, 7721490, 7749154. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL7442110, 7435201, 7682265, 7682439, 7681421, 7682551. విజయవాడ - మొఘల్‌రాజ్‌పురం; P409SGL7481686, 7481550, 7481802, 7564855, 7696841, 7735097. విజయవాడ - సత్యనారాయణపురం; PMB4SGL7483057, 7495550, 7496108, 7495961, 7495775, 7577460. (18-07-24) కాకినాడ - జగన్నాయిక్‌పూర్; P469SGL7101162, 7333212, 7425996, 7494420, 7494559, 7494062, 7494265, 7508047, 7509108, 7554591, 7561112, 7561700, 7576268, 7730304, 7748496, 7743579, 7743762. నెల్లూరు - వేదయపాలెం; PXB5SGL7459302, 7459023, 7493504, 7493275, 7492955, 7492775, 7605549, 7606339, 7605972, 7605263, 7636097, 7635587, 7636613, 7637034, 7635805, 7631040, 7636368, 7636841, 7636230, 7642629, 7642492, 7642776, 7699047, 7715108, 7743736. ఒంగోలె అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; P564SGL7458820, 7459252, 7552924, 7547360, 7552706, 7604531, 7604823, 7628268, 7627700, 7628114, 7628381, 7628515, 7627909. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PW04SGL7427028, 7468553, 7563365, 7606332, 7640351, 7689667, 7682957, 7718637. సూళ్లూర్‌పేట - పాండు రంగ స్ట్రీట్; PT47SGL7436801, 7470231, 7594264, 7627854, 7653452, 7733961, 7736909, 7746081. తిరుపతి - ఆర్‌సీ రోడ్; PNB2SGL7049713, 7442738, 7473820, 7473504, 7509693, 7510045, 7504983, 7535298, 7589251, 7661047, 7701031, 7718398. విజయవాడ - గవర్నర్‌పేట్; PMB7SGL7428037, 7494425, 7568045, 7576770, 7577185, 7576906, 7590095, 7590272, 7589648, 7591753, 7591551, 7590789, 7590485, 7720011, 7746910. వైజాగ్ - హెచ్‌బీ కాలనీ; PI58SGL7671632, 7687265, 7686137, 7686843, 7687045, 7735609. వైజాగ్ - మధురవాడ; PI93SGL7480840, 7491556, 7523941, 7540417, 7642486, 7660235, 7670566, 7680122, 7704666, 7731530. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL7442980, 7478342, 7520022, 7519717, 7519848, 7540541, 7561524, 7593268, 7593521, 7630256, 7629982, 7642010, 7653779, 7719278, 7727992, 7727915, 7729958, 7732724, 7749273. వైజాగ్ - పెద్దవాల్తైర్; PI56SGL7541762, 7540785, 7746818, 7746297, 7743375. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL7440619, 7500327, 7493183, 7521744, 7588460, 7600579, 7697705, 7712562, 7712714. (19-07-24) అమలాపురం - మైన్ రోడ్; P5T2SGL7458686, 7498197, 7542164, 7550169, 7730170. భీమవరం - ప్రకాష్ చౌక్; P519SGL7471983, 7591284, 7670138, 7684015, 7719218, 7742901. కడప - భాగ్యనగర్ కాలనీ; P583SGL7440559, 7721130. జంగారెడ్డిగూడెం - ఏలూరు మైన్ రోడ్; PU29SGL7424146, 7440571, 7479874, 7479705, 7494506, 7537270, 7535577, 7535795, 7580383, 7634794, 7641303, 7641838, 7683918, 7684557, 7683688, 7715334, 7749769. రాజమండ్రి - దేవీ చౌక్; P467SGL7046177, 7456175, 7574509, 7688009, 7698444, 7736199. రాయచోటి - బంగ్లో రోడ్; P6Y3SGL7455854, 7494817, 7493717, 7495997, 7496322, 7509024, 7510476, 7520358, 7535029, 7542464, 7576143, 7609375, 7685304, 7684911, 7699050, 7741736, 7746325. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PX96SGL7143851, 7498297, 7507502, 7554969, 7564207, 7565798, 7589980, 7595254, 7607650, 7627662, 7631367, 7660772, 7746587. విజయవాడ - గురునానక్ కాలోనీ; PA76SGL7661317, 7722800. వైజాగ్; P408SGL7428117, 7423346, 7439662, 7438424, 7453111, 7461061, 7464798, 7468376, 7479778, 7523032, 7534430, 7535124, 7536020, 7534103, 7534981, 7534262, 7534573, 7534743, 7552738, 7552958, 7552370, 7564954, 7565958, 7565766, 7565641, 7560472, 7565437, 7567555, 7565226, 7594995, 7605262, 7604232, 7606782, 7604775, 7606031, 7632274, 7661255, 7656988, 7661461, 7657217, 7660506, 7661033, 7669101, 7673566, 7667622, 7684996, 7706527, 7704455, 7699461, 7718047, 7732566, 7733036, 7750815, 7750544, 7750931, 7750712. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL7156803, 7435859, 7436331, 7436001, 7436141, 7464497, 7485833, 7510469, 7520099, 7519466, 7534836, 7536288, 7535963, 7536478, 7535662, 7536852, 7536615, 7563313, 7566991, 7560194, 7634307, 7644825, 7649308, 7671680, 7671974, 7734326, 7743500. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL7483545, 7483882, 7505806, 7523274, 7523131, 7522945, 7518806, 7536033, 7554042, 7549569, 7662002, 7656384, 7667580, 7667732, 7670962, 7682465, 7685155, 7701274, 7697848, 7722043, 7721750, 7727880, 7749156, 7743681, 7750236, 7749694, 7749310. (20-07-24) మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్; P6Q8SGL6752944, 7095179, 7117197, 7132074, 7147283, 7459415, 7459670, 7465663, 7485109, 7495478, 7551462, 7581610, 7581981, 7595094, 7600856, 7601007, 7606016, 7615744, 7714796, 7744719, 7744878. తణుకు; P6I4SGL7437631, 7456569, 7459054, 7469813, 7485057, 7497740, 7498769, 7509653, 7698654, 7730996, 7734928, 7727829, 7735279. తిరుపతి; P442GOL5790638, 7454495, 7454174, 7454699, 7454341, 7455081, 7497552, 7538571, 7579812, 7581131, 7581816, 7580373, 7582017, 7580672, 7581473, 7589481, 7643316, 7653249, 7734768. విజయవాడ - అజీత్ సింహ్ నగర్; PLB9SGL7425225, 7470153, 7496012, 7496621, 7496182, 7496362, 7551256, 7562012, 7654653, 7653289, 7657430, 7657542, 7672000, 7668170, 7671818, 7668307, 7680433, 7706664, 7705867, 7723257. వైజాగ్ - పాత గాజువాక; PB47SGL7435938, 7520066, 7520215, 7519597, 7519806, 7551600, 7606763, 7603177, 7602865, 7630078, 7683089, 7681301, 7717060, 7742907. వైజాగ్ - పెందుర్తి; PI92GOL7434358, 7435127, 7493225, 7491494, 7505524, 7519583, 7604235, 7636083, 7646954, 7646492, 7649354, 7645709, 7649490, 7654834, 7705439, 7700106, 7700685, 7706212, 7719243, 7714521, 7729384.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

మన జీవితానికి ఒక ఉద్దేశ్యం, ఒక లక్ష్యం ఉంటేగాని అది జీవితం అనిపించుకోదు.

-రాఛెల్

# కొత్త చట్టాలతో 'న్యాయం' జరిగేనా?

భారత న్యాయవ్యవస్థలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. మనదేశంలో బ్రిటిష్ పాలన నుంచి కొనసాగుతున్న భారత శిక్షాస్మృతి(ఐపిసి), నేరశిక్షాస్మృతి (సిఆర్‌పిసి), భారత సాక్ష్యాధార చట్టాలు కనుమరుగు కాబోతున్నాయి. వాటి స్థానంలో గత యేడాది పార్లమెంటులో ఆమోదించిన భారతీయ న్యాయ సంహిత(బిఎన్ఎస్), భారత్ నాగరిక్ సురక్షా సంహిత (బిఎన్ఎస్ఎస్), భారతీయ సాక్షా అధినియమం బిఎస్ఎ), చట్టాలు ఆదివారం అర్థరాత్రినుంచి అమలులోకివచ్చాయి. అయితే ఈ చట్టాలవల్ల జరిగే ప్రయోజనాలు, నష్టాల గూర్చి సమగ్రచర్చ జరగకపోవడం పట్లవిమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారపక్షం ఈ చట్టాలను పూర్తిగా సమర్థిస్తుండగా కొందరు మేధావులతోపాటు విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. భారత నేర న్యాయవ్యవస్థ నేరాల దర్యాప్తు విచారణ ప్రక్రియలో ఈ కొత్తచట్టాలు వేగం తీసుకువచ్చి, ఆధునిక న్యాయవ్యవస్థను అందించబోతున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. బ్రిటిష్ పాలననాటి చట్టాలు శిక్షలకు ప్రాధాన్యతఇస్తే తాము తెచ్చిన చట్టాలు న్యాయానికి పెద్దపీట వేస్తాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. ఈ కొత్తచట్టాల ప్రకారం క్రిమినల్ కేసుల్లో విచారణ పూర్తయిన నలభైఐదు రోజుల్లోగా తీర్పు వెలువడాలి. అంతేకాదు తొలివిచారణ జరిగిన అరవై రోజుల లోపల చార్జిషీట్‌దాఖలు చేయాల్సి ఉంటుంది. వ్యవస్థీకృత నేరాలను, ఉగ్రచర్యలను కొత్త చట్టాల్లో స్పష్టంగా నిర్వచించారు. అయితే రాజద్రోహం అనే పదాన్ని తొలగించి దేశ సౌభ్రాతృత్వం, సమగ్రతకు భంగం కలిగించేచర్యలను శిక్షార్హం చేశారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల కోసం పటిష్టమైన కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. ఈ చట్టంప్రకారం చిన్నారులపై అత్యాచారానికి పాల్పడితే మరణశిక్ష, లేదా యావజ్జీవ కారాగారశిక్ష పడుతుంది. బాధిత మహిళలను పిల్లలను ఆస్పత్రుల్లో చేర్చగానేవారికి మొదట ఉచితంగా వైద్యం అందించాల్సి ఉంటుంది. అలాగే మూకదాడిని హత్యతో సమానంగా పరిగణించి విచారిస్తారు. శిక్ష అమలులో భాగంగా నిందితులతో సామాజిక సేవలు చేయించడం అనే కొత్తనిబంధనను ప్రవేశపెట్టారు. ప్రస్తుతమున్న సిఆర్‌పిసి ప్రకారం తొలుత ఎఫ్ఐఆర్ దాఖలు చేసిన తర్వాతనే విచారణప్రారంభించాలి. వివాహ సంబంధిత వివాదాలు, వ్యాపార గొడవలు వంటి కొన్నింటిలో తొలుత విచారణ జరిపి ఆ తర్వాత అవసరమైతే ఎఫ్ఐఆర్ దాఖలు చేస్తారు. కానీ కొత్త చట్టం ప్రకారం పోలీసులు ఏ కేసుల్లోనైనా తొలుత ప్రాథమిక విచారణ జరిపి అవసరమైతేనే ఎఫ్ఐఆర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. అన్నింటికంటే ముఖ్యంగా పోలీసుస్టేషన్ పరిధిలో సంబంధం లేకుండా సంఘటనఎక్కడ జరిగినా ఏ పోలీసు స్టేషన్‌లోనైనా ఎఫ్ఐఆర్‌దాఖలు చేసే వెసులుబాటు కల్పించారు. దీనిని జీరో ఎఫ్ఐఆర్‌గా వ్యవహరిస్తారు. పోలీసు స్టేషన్‌కు వెళ్లకుండానే ఏదైనా సంఘటనపై ఫోన్ తదితర సమాచారం ద్వారా ఫిర్యాదుచేయవచ్చు. అరెస్టు చేసిన వ్యక్తుల వివరాలను పోలీసు స్టేషన్‌లో అందరికీ కన్పించేలా ప్రదర్శించాలి. దాంతో ఆ వ్యక్తికి సంబంధించిన బంధుమిత్రులు న్యాయపరమైన చర్యలు తీసుకోవడానికి అవకాశాలు ఉంటాయి. ప్రస్తుతం నిందితుల ఆస్తులను జప్తుచేసే అధికారం ఇడికి ఉన్నట్లే ఆస్తులను జప్తు చేసే అధికారం ఈ కొత్త చట్టప్రకారం దర్యాప్తు అధికారులకు ఉంటుంది. ఈ చట్టంపై భిన్నవాదనలు వినిపిస్తున్నాయి. చట్టాన్ని లోక్ సభలో ప్రవేశపెట్టినప్పుడే విపక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తంచేశారు. దేశంలో కొందరు ముఖ్యమంత్రులు కూడా ఈ చట్టంపట్ల సానుకూలత వ్యక్తంచేయడం లేదు. ప్రజాస్వామ్యం వర్ధిల్లుతున్న భారతదేశంలో ప్రజలు తమ సమస్యలను పరిష్కారం కొరకు ఆందోళనలు, నిరసనలు లాంటి కార్యక్రమాలు చేపట్టడం సహజం. ఈ చట్టంవల్ల కొన్ని ఇబ్బందులు ఎదురుకావచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రధానంగా బిఎన్ఎస్ చట్టంలోని 226 ప్రకారం ఎవరైనా ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకొంటానని బెదిరించడం ద్వారా అవతలి వ్యక్తితో పని చేయించుకోవాలని ప్రయత్నిస్తే పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు తీసుకొనే అవకాశాలున్నాయి. నేర స్వభావం కల్గిన వ్యక్తుల విషయంలో పర్వాలేదు కానీ విద్యార్థులు, కార్మికులు, ఎందరో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కొరకుఆత్మార్పణకు ప్రయత్నాలు చేస్తారు. అలాంటి వారిపై ఈచట్టం ప్రకారం కేసులు నమోదయ్యే అవకాశాలున్నట్లు సామాజిక ఉద్యమకారులు ఆందోళన చెందుతున్నారు. ఏదిఏమైనా ఈ నూతన చట్టాలపై విభిన్న అభిప్రాయలు వ్యక్తమౌతున్నాయి. మరింత లోతుగా అధ్యయనంచేసి ప్రజలకు అవగాహనకల్పించి అమలుకు శ్రీకారం చుట్టి ఉంటే బాగుండేదేమో. ఇక ఈ చట్టాలను అమలుచేసే విషయంలో పాలకులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. అవి దుర్వినియోగంకాకుండా చూడాల్సిన బాధ్యతపాలకులపై ఉంది. అదే సమయంలో నేరస్తులు చట్టాల నుండి తప్పించుకోకుండా చూడాలి. అందుకు ఈచట్టాలను అమలుచేసే అధికార యంత్రాంగానిదే కీలక బాధ్యత. గతంలో ఎన్నోచట్టాలు చేశారు. అమలులో త్రికరణశుద్ధి లోపం కారణంగా నేరస్తుల్లో భయభక్తులు లేకుండా పోయాయి. అందుకు నిర్భయ చట్టాన్ని ఉదహరించవచ్చు. ఆ చట్టంతో మహిళలపై జరుగనున్న నేరాలుపూర్తిగా కనుమరుగవుతాయని ఎవరూ ఆశించలేదు కానీ తగ్గుముఖం పడతాయని అందరూ ఊహించారు. కానీ ఆ తరువాత బాగా పెరిగిపోయాయి. ముఖ్యంగా మారిన పరిస్థితులకు అనుగుణంగా పోలీసు శాఖలో కూడా సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉంది.

సంస్కారం, సభ్యత అనేవి ఎక్కడికి వెళ్లినా గౌరవం లభింపచేసే పాస్‌పోర్టులు.



జాన్సన్

సత్క్రమ మార్గంలో చేసిన పని ఏదైనా సత్ఫలితాలను ఇవ్వకుండా ఉండదు.



సర్‌జె రొనాల్డ్స్

## ప్రజావాక్కు



### కొత్త ప్రభుత్వం ముందు సవాళ్లు

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో పాత సీసాలో కొలువైన కొత్త బ్రాండెడ్ సారాయిలా తనని తానే గొప్పగా ప్రమోట్ చేసుకోగలిగిన పరిచయం అక్కరలేని పార్టీ, ఆ పార్టీ సీనియర్‌నేత ఆధ్వర్యంలో బోలెడన్ని సవాళ్లను ముందుపెట్టుకుని కొత్తప్రభుత్వం కొలువుదీరింది. గెలిచినోళ్లకు మాండ్యేటు, ఓడినోళ్లకు మ్యానిపులేటు. ఈ సందేహాలన్నీ పక్కన పెడితే తిరుగులేని పూర్తిస్థాయి మెజారిటీ సాధించుకున్న కూటమికి గత ప్రభుత్వంతో పోలిస్తే ఇప్పుడు బోలెడన్ని సానుకూలాంశాలు ఏర్పడ్డాయి. ముందుగా చెప్పుకోవాల్సింది. ఒకప్పుడు దేశ, రాష్ట్ర ఆర్థికపరిస్థితులను కృంగదీసిన కరోనాలాంటి వైరస్ ప్రభుత్వంలేదు. శాసనసభలో పూర్తిమెజారిటీతో నిర్ణయాధికారానికి అవకాశముంది.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### ఎవరూ తక్కువ కాదు

**రెండు పర్యాయాలు** ఘోర పరాజయం పాలై లోక్‌సభలో కనీసం ప్రతిపక్ష హోదా దక్కించుకోలేకపోయిన కాంగ్రెస్ ఇటీవల జరిగిన ఎన్నికల్లో పుంజుకుని లోక్‌సభ స్థానాలను గణనీయంగా పెంచుకోగలిగింది. అలాగేపది సంవత్సరాలపాటు ప్రతిపక్షంలో ఉండి తెలంగాణలోను అధికారంలోకి రాగలిగింది. ఎపిలో ఐదు సంవత్సరాలు ప్రతిపక్ష పార్టీగా ఉన్న తెలుగుదేశం 2024 శాసనసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించి అధికార పీఠాన్ని అధిష్టించగలిగింది. రాష్ట్రంలోనూ దేశంలోనూ ఇలా ఎన్నోసార్లు జరిగింది. ప్రతిపక్షంగా ఉన్న పార్టీలు అధికార పక్ష పార్టీలుగా మారిన సందర్భాలు ఉన్నాయి. రాజకీయాల్లో జరుగుతున్న ఈ పరిణామాలను గమనిస్తూకూడా తెలంగాణకు చెందినబిజెపి నాయకులు మూర్ఖంగా మాట్లాడుతున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### సంపదను వెలికి తీయాలి

**మనదేశంలో** రాజులకాలంలో, బ్రిటిష్ వారికాలంలో నిధులు, నిక్షేపాలు భూగర్భంలో నిక్షిప్తం చేశారు. అదంతా వెలికి తీస్తే మనదేశంలో పేదరికం పోతుంది. అలాగే భూగర్భంలో ఉంటే ప్రయోజనం ఏముంది. కావునా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఈ విషయంపై ఫోకస్ పెట్టాలి. అలాగే మనదేశంలో బంగారం, వెండి, వజ్రాల గనుల అన్వేషణ ప్రభుత్వమే చేపట్టాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

### కొత్త చట్టాలపై అవగాహన ఏది?

**కొత్త న్యాయ,** నేర చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయసాక్షా అధినియమ్ అమలు ప్రారంభమైంది. స్వదేశీ న్యాయవ్యవస్థ ఉండాలనే ఉద్దేశ్యంతో బ్రిటిష్ కాలంనాటి చట్టాలకు స్వస్తిపలికి కేంద్రం వీటిని అమల్లోకి తెచ్చింది. ఇదివరకే ఉన్న జీరో ఎఫ్ఐఆర్ మరింత పక్కాగా కొనసాగించడంతోపాటు పోలీసు స్టేషన్‌కు వెళ్లకుండానే ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయడం పౌరులకు ఎంతో ఉపయోగకరం. ఎలక్ట్రానిక్ మాధ్యమాలతో సమన్లుజారీ లాంటి అత్యాధునిక పద్ధతులు కొత్త చట్టాలతో న్యాయవ్యవస్థ పరిధిలోకి రావడంపై సానుకూల స్పందన ఉంది. కొత్త చట్టాలలో సెక్షన్ల కుదింపు వల్ల గందరగోళ పరిస్థితికి తెరదించారు. త్వరితగతిన కేసులు పరిష్కారానికి నూతన చట్టాలు దోహదపడనున్నాయి. కొత్త చట్టాలపై పోలీసులకే కాక సాధారణ ప్రజలకు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### మళ్లీ సంకీర్ణ ప్రభుత్వం

**అసెంబ్లీ** ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి ఐదు సంవత్సరాల సమయం ఉన్నా అధికార పీఠంఎక్కిన రెండు రోజులకే ఒక గ్యారంటీని అమలు చేసింది. కాంగ్రెస్ ఆ తరువాత ఏమాత్రం ఆలస్యం చేయకుండా మిగిలిన గ్యారంటీలను అమలు చేసే ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకుంది ప్రభుత్వం. అయితే ఈ గ్యారంటీలను బిజెపి మొదటి నుంచి అవహేళన చేస్తూ ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయలేదని అసలవి గ్యారంటీల కావని గారడీలు అంటు విమర్శిస్తూ వచ్చింది. లోక్‌సభ ఎన్నికల ప్రచార సభల్లో కూడా కాంగ్రెస్ గ్యారంటీలపై విష ప్రచారం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో తాను పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు.

-మిథునం, హైదరాబాద్

### కఠిన చర్యలు తీసుకోవాలి

**పొగాకును** సమాజం నుంచి దూరం చేయగలిగితే 40 శాతం క్యాన్సర్ కేసులను నివారించవచ్చని వైద్యనిపుణులు చెబుతున్నారు. కాబట్టి రైతులు పొగాకుసాగు మానుకొని, ఆహార ఉత్పత్తులవైపు దృష్టి మళ్లించాలి. పాలకులు కూడా పొగాకుని సమాజం నుంచి దూరం చేయడానికి కఠిన చర్యలు తీసుకోవాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ప్లాస్టిక్ సంచుల నిషేధం అమలయ్యేదెన్నడు?

**ప్లాస్టిక్ వ్యర్థాలు సరిగ్గా నిర్వ హించబడనప్పుడు తరచుగాసముద్రాలలో చేరుతాయి. అక్కడ అది సముద్ర కాలుష్యాన్ని పెంచుతుంది. సముద్ర జీవులు, పర్యావరణ వ్యవస్థలపై భారీనష్టాన్ని కలిగిస్తుంది. ప్లాస్టిక్ కాలుష్యం ప్రత్యక్ష ప్రభావాలవల్ల ప్రతి సంవత్సరం కనీసం మూడు లక్షల సముద్ర జంతువులు మరణిస్తున్నాయని అంచనా. ప్లాస్టిక్ ఉత్పత్తి, పారవేయడం, మందించడం వలన గ్రీన్‌హౌస్ వాయువులు విడుదలవుతాయి. ఇది గ్లోబల్ వార్మింగ్‌కు దోహదం చేస్తుంది. ప్లాస్టిక్ ఉత్పత్తిని అరికట్టేందుకు ప్రపంచ దేశాలు ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సరైన వ్యూహాలను అను సరించడం ద్వారా మన భూమిని ప్లాస్టిక్ రహితం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.**



డి.జె.మోహనరావు

ప్రపంచవ్యాప్తంగా ప్రతి నిమిషానికి పది లక్షలకుపైగా ప్లాస్టిక్ సంచులు వినియోగించబడుతున్నాయి. ఇదే వినియోగ విధానాలు వ్యర్థ పదార్థాల నిర్వహణ పద్ధతులు కొనసాగితే 2050 నాటికి పర్యావరణంలో దాదాపు పన్నెండువందల కోట్ల టన్నులకుపైగా ప్లాస్టిక్ చెత్త ఉంటుంది అని ఐక్యరాజ్యసమితి నివేదికలు చెపుతున్నాయి. 2021 నుండి ప్లాస్టిక్ వ్యర్థాలు 7.11 శాతం పెరిగాయి. 2024లో 220 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఏర్పడతాయని ప్లాస్టిక్ ఓవర్‌షూట్ డే 2024 నివేదిక తెలిపింది. ప్లాస్టిక్ ఓవర్‌షూట్ డే అనేది పర్యావరణ కాలుష్యానికి దారితీసే ప్రపంచాన్ని నిర్వహించగల సామర్థ్యాన్ని మించి ఉత్పత్తి చేయబడిన ప్లాస్టిక్ వ్యర్థాల మొత్తాన్ని సూచించింది. చైనా, భారతదేశం, యునైటెడ్ స్టేట్స్, జపాన్ దేశాలు 51 శాతం ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పత్తి చేస్తాయని ఈ నివేదిక తెలిపింది. భారతదేశం 3,91,879 టన్నుల మైక్రోప్లాస్టిక్‌లను విడుదల చేస్తుందని ప్రపంచంలో చైనా (787,069 టన్నులు) తర్వాత జలవనరుల కాలుష్యంలో రెండవ అగ్రగామిగా నిలుస్తుందని స్విస్ ఎర్త్ యాక్షన్ విశ్లేషణలో తేలింది. 2008లో కేవలం ప్లాస్టిక్ బ్యాగ్‌లు, ప్లాస్టిక్ ప్యాకేజింగ్ నిషేధం ద్వారా ప్లాస్టిక్ రహిత దేశంగా ప్రపంచంలోనే మొట్టమొదటి దేశంగా రువాండా నిలిచింది. 1930 ప్రారంభంలో ఇంగ్లాండ్‌లోని నార్త్‌విచ్‌లోని ఒక రసాయన కర్మాగారంలో అనుకోకుండా పాలిథిన్‌ను సృష్టించినప్పుడు సాధారణంగా ఉపయోగించే ప్లాస్టిక్ ఆవిర్భవించింది. మొదటిసారిగా దీనిని రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో బ్రిటిష్ సైన్యం వారి చేతి తొడుగుల కోసం రహస్యంగా ఉపయోగించారు. 1965 నాటికి పాలిథిన్ షాపింగ్ సంచులపై స్వీడిష్ కంపెనీ సెల్లోప్లాస్ట్ పేటెంట్ పొందింది. ఇంజినీర్ స్టెన్ గుస్టాఫ్ తులిన్ రూపొందించిన ప్లాస్టిక్ బ్యాక్ యూరోప్‌లో వస్త్రం, ప్లాస్టిక్‌ను భర్తీ చేసింది. ఐరోపాలో 80 శాతం బ్యాగ్ మార్కెట్‌ను నియంత్రించిన తర్వాత ప్లాస్టిక్ సంచులు విదేశాలకు ఎగుమతి చేయబడ్డాయి. 1979 సంవత్సరం వచ్చే సరికి యునైటెడ్ స్టేట్స్‌లో విరివిగా ఉపయోగించబడ్డాయి. ప్లాస్టిక్ కంపెనీలు సంచులను కాగితం, పునర్వినియోగ సంచుల కంటే అధికంగా విక్రయించడం ప్రారంభించాయి. 1997లో సముద్ర పరిశోధకుడు చార్లెస్ మూర్ 1.6 మిలియన్ చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో తేలియాడే ప్లాస్టిక్ చెత్త గ్రేట్ పసిఫిక్ గార్బేజ్ ప్యాచ్ కనుగొన్నారు. 2019 నాటికి ప్లాస్టిక్ భూగోళం అంతటా వ్యాపించింది. మరియానా ట్రెంచ్‌లో సముద్రపు ఉపరితలం నుంచి 35,849 అడుగుల దిగువన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కణాలు కనిపించాయి. ఒక్కసారి మాత్రమే ఉపయోగించిన తర్వాత పారవేసే ప్లాస్టిక్ వస్తువులను సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అంటారు. ఇవి 50 మైక్రాన్ల కంటే తక్కువమందం కలిగి ఉంటాయి. వాటిని డిస్పోజబుల్ ప్లాస్టిక్స్ అని కూడా పిలుస్తారు. సాధారణంగా వీటిని ప్యాకేజింగ్‌లో ఉపయోగి



స్తారు. వీటిలో కిరాణా సంచులు, ఆహార ప్యాకేజింగ్, సీసాలు, స్ట్రాస్, కంటైనర్లు, కప్పులు, కత్తిపీట లాంటివి ఉన్నాయి. చాలా ప్లాస్టిక్‌లు నేలలో కలవవు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ భూమిలో కలిసిపోయి క్షీణించడానికి సుమారు 700 నుండి వెయ్యి సంవత్సరాలు పడుతుంది. నెమ్మది నెమ్మదిగా మైక్రోప్లాస్టిక్స్ అని పిలువబడే చిన్న ముక్కలుగా విచ్ఛిన్నమవుతాయి. యేటా మిగిలిపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాల్లో కేవలం తొమ్మిది శాతం మాత్రమే రీసైకిల్ చేస్తుండగా మరో 12 శాతం వ్యర్థాలను కాల్చివేస్తున్నారు. మిగిలిన 78శాతం వ్యర్థాలు భూమ్మీద, సముద్రంలోనూ యేటేటా మేటలుగా పేరుకుపోతున్నాయి. సముద్ర పర్యావరణంతోసహా భూసంబంధమైన, జల జీవావరణ వ్యవస్థలపై చెత్తతో నిండిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల ప్లాస్టిక్‌వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడ్డాయి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులవల్ల వచ్చే కాలుష్యాన్ని పరిష్కరించడం అన్ని దేశాలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన పర్యావరణ సవాలుగా మారింది. 2002లో వినాశకరమైన వరదల సమయంలో డ్రైనేజీలకు ప్లాస్టిక్ సంచులు అడ్డుకుంటున్నాయని సన్నని ప్లాస్టిక్ సంచులపై నిషేధాన్ని అమలు చేసిన మొట్టమొదటి దేశంగా బంగ్లాదేశ్ ప్రపంచంలో నిలిచింది. అప్పటి నుండి చైనా, ఇజ్రాయెల్, దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్, మొరాకో, కెన్యా, రువాండా, మౌరిటానియా, శ్రీలంక, పాపువా, న్యూగినియా, వనాటు, అల్బేనియా, జార్జియా దేశాలు క్రమక్రమంగా ప్లాస్టిక్ సంచులను నిషేధించాయి. 1979లో హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రం ప్లాస్టిక్ షాపింగ్ బ్యాగ్‌లను నిషేధించిన మొదటి రాష్ట్రంగా ఆవిర్భవించింది. అప్పటి నుండి కొన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లను నిషేధించడానికి భారతదేశంలో ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. 2017లో దేశ రాజధాని నగరం ఢిల్లీలో బ్యాగ్‌లు, కత్తులు, కప్పులు, ప్లేట్‌లతో కూడిన నిషేధాన్ని ఆమోదించింది. మనదేశంలో 1 జులై 2022 నుండి దేశవ్యాప్తంగా తక్కువ వినియోగం, అధిక చెత్తను పోసే అవకాశం ఉన్న గుర్తించబడిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల తయారీ, దిగుమతి, నిల్వ, పంపిణీ, అమ్మకం, వినియోగాన్ని నిషేధించింది. నిషేధిత వస్తువుల జాబితాలో ప్లాస్టిక్ కర్రలతో కూడిన ఇయర్‌బడ్స్, బెలూన్‌లకు ప్లాస్టిక్ కర్రలు, ప్లాస్టిక్ జెండాలు, క్యాండి స్టిక్స్, ఐస్‌క్రీమ్‌స్టిక్స్, అలంకరణ కోసం పాలిస్టైరిన్ (థర్మోకోల్) ప్లాస్టిక్ ప్లేట్లు, కప్పులు, గ్లాసులు, ఫోర్కులు, స్పూన్లు, కత్తులు, స్ట్రా, ట్రేలు, స్వీట్ బాక్సుల చుట్టూచూట్టడం లేదా ప్యాకింగ్ ఫిల్ము, ఆహ్వాన కార్డులు, సిగరెట్ ప్యాకెట్లు, వంద మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ లేదా పివిసి బ్యానర్లు, స్టిరర్లు ఉన్నాయి. ప్లాస్టిక్ ఉత్పత్తుల నుండి వెలువడే విష రసాయనాలు మానవులు, జంతువులలో అనేక ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు సరిగ్గా నిర్వహించబడనప్పుడు తరచుగాసముద్రాలలో చేరుతాయి. అక్కడ అది సముద్ర కాలుష్యాన్ని పెంచుతుంది. సముద్ర జీవులు, పర్యావరణ వ్యవస్థలపై భారీనష్టాన్ని కలిగిస్తుంది. ప్లాస్టిక్ కాలుష్యం ప్రత్యక్ష ప్రభావాలవల్ల ప్రతి సంవత్సరం కనీసం మూడు లక్షల సముద్ర జంతువులు మరణిస్తున్నాయని అంచనా. ప్లాస్టిక్ ఉత్పత్తి, పారవేయడం, మందించడం వలన గ్రీన్‌హౌస్ వాయువులు విడుదలవుతాయి. ఇది గ్లోబల్ వార్మింగ్‌కు దోహదం చేస్తుంది. ప్లాస్టిక్ ఉత్పత్తిని అరికట్టేందుకు ప్రపంచ దేశాలు ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సరైన వ్యూహాలను అనుసరించడం ద్వారా మన భూమిని ప్లాస్టిక్ రహితం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# చేనేత రంగానికి చేయూతను అందివ్వాలి

మోటె చిరంజీవి


మానవాళికి వస్త్రాన్ని అందించి నాగరికతను నేర్పిన చేనేత రంగం రోజురోజుకు కష్టాల పాలవుతుంది. ఆర్డర్లు లేక నేతన్నలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దేశంలో వ్యవసాయరంగం తర్వాత రెండవ స్థానాన్ని ఆక్రమించినటువంటి చేనేత రంగంలో కనీస వేతనాలు లేక నేతన్నలు ఇబ్బంది పడుతూ, కార్మికుల కష్టాలను కూడా తీర్చలేకపోతుంది. అగ్గిపెట్టెలో ఇమిడే చీరను నేసి ప్రపంచానికి చేనేత కళావైభవాన్ని చాటిచెప్పిన నేతన్నలు అర్థాకలితో అలమటిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో చేనేత వస్త్ర శాఖ పూర్తిగా ఆగిపోయింది. నేతన్నల నుంచివస్త్రాలను సేకరించి ప్రభుత్వం సంస్థలకు అందచేసేందుకు ఏర్పాటు చేసినటువంటి పథకాలన్నీ కూడానిలిచిపోయాయి. ఒక్కస్కూల్‌పిల్లల యూనిఫార్మ్ తప్ప ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఆర్డర్లన్నీ ఆగిపోయాయి. దీంతో చేతినిండా పనిలేక వస్త్ర శాఖలోని ఉద్యోగులకు, నేతన్నలకు పని లేకుండాపోయింది. గత ప్రభుత్వంలో అవసరమైనటువంటి వస్త్రాలను నేతన్నల ద్వారానే తయారు చేసేవారు. ఈ విధంగా ప్రతి యేటా రూ.600 కోట్లవరకు విలువైన బట్టల తయారీకి నేతన్నలకు ప్రభుత్వం ఆర్డర్లను ఇచ్చేది. ఫలితంగా రాష్ట్రంలోని సుమారు 35వేల పైచీలుకు నేతన్నలకు ప్రతినెల రూ. 15వేల నుండి రూ.20వేలవరకు ఆదాయంలభించేది. గత ప్రభుత్వంలో నేతన్నలకు ఇబ్బంది లేకుండా వారి జీవనం సాగిందని చెప్పొచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినప్పటికీ కేవలం స్కూల్ యూనిఫార్మ్ మినహా ఇతర ఆర్డర్లు వారికిఇవ్వలేదు. పాఠశాలలు కూడా తెరుచుకున్నాయి. పనులు లేక నేతన్నలంతా ఖాళీగా ఉన్నారు. తమ జీవనం సాగించడానికి కూలి పనులకు వెళ్లే దుస్థితి దాపురించింది. కాలానికి అనుకూలంగా మన చేనేత కళా కారులు తమ కళను, నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటూ, అంతర్జాతీయంగా ఖ్యాతినిగడిచింది. వివిధ రకాల డిజైన్లను తయారు చేయడంలో నేతన్నలు నైపుణ్యం సాధించారు. పోచంపల్లి వస్త్రాలు అమెరికా, స్విట్జర్లాండ్, సింగాపూర్, లండన్, ఆస్ట్రేలియా, జర్మనీ వంటి దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ఇవేకాకుండా కాటన్ బెడ్‌షీట్స్, డ్రెస్ మెటీ రియల్స్‌కు కూడా అంతర్జాతీయంగా డిమాండ్ ఉంది. రాష్ట్రంలో యూన్సిలరీ వర్కర్లు సహా చేనేత కార్మికులు 40,533 మంది ఉండగా, పవర్‌లూమ్‌పై ఆధారపడి జీవిస్తున్నటువంటి కార్మికులు 35,762 మంది. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్నటువంటి చేనేత సహకార సంఘాలు 336 కాగా రాష్ట్రంలో చేనేత సహకార గ్రూపులు 615, ఇందులో పవర్ లూమ్ సహకార సంఘాలు, 157, గార్మెంట్ సొసైటీలు 122గా ఉన్నాయి. అలాంటి నేతన్నల బతుకు ఆధునిక యంత్రాలతో పోటీపడలేక ఛిద్రమైంది. కళపై ఉన్నటు వంటి మక్కువతో మగ్గం మీద నేసినటువంటి వాటికి గిట్టుబాటు ధర లేక దళారుల దోపిడీకి గురై, మరమగ్గానికి దూరం కావలసినటువంటి పరిస్థితి దాపురించింది. గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టినటువంటి కొన్ని సంక్షేమ పథకాలు కూడా నిలిచిపోయాయి. తెలంగాణ వీవర్స్ ఫండ్ సేవింగ్ అండ్ సెక్యూరిటీ స్కీం కింద నేతన్నలు పొదుపు చేసుకున్న సొమ్ముకు మరో రెండింతలు ప్రభుత్వం కలిపి వారిబ్యాంకు ఖాతాల్లో జమ చేసేది. బట్టల తయారీకి సంబంధించి యార్న్, డైస్, కెమికల్స్, తదితర ముడిసరుకుపై ప్రభుత్వం 40శాతం సబ్సిడీ ఇచ్చేది. రైతు బీమా తరహాలో నేతన్న బీమా స్కీం కింద గత ప్రభుత్వం ఏదైనా కారణం చేత నేతన్నలు చనిపోతే రూ. ఐదు లక్షల బీమాను కుటుంబ సభ్యులకు అందచేసేది. అంతేకాకుండా పావలా వడ్డీ, మార్కెటింగ్ సపోర్ట్, క్యాష్ క్రెడిట్ సపోర్ట్ స్కీం తదితర పథకాలు అన్నీ కూడా ప్రస్తుత ప్రభుత్వంలో నిలిచిపోయాయి. వీటిని తక్షణమే అమలు పరచాలి. గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు ఉపాధి లేమితో రాష్ట్రవ్యాప్తంగా కొంత మంది నేతన్నలు ఆత్మహత్య చేసుకున్నారు. మానవీయ కోణంలో ఆలోచించి ఇప్పటి ప్రభుత్వం నేతన్నలకు అండగా ఉండాలి. వారికి కావలసిన వనరులను సబ్సిడీ కింద సమకూర్చాలి. గతంలో ఉన్న పథకాలన్నీ ఇప్పుడు కూడా వర్తింప చేయాలి.

# పాఠ్యపుస్తక ప్రణాళికలో సమాజ అవసరాలు



గిరిజ పైడిమర్రి

నేడు ప్రధానంగా చర్చ జరుగుతున్న అంశాలలో విద్యావిధానం ముఖ్యమైంది. పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయం స్థాయి వరకు ఈ విషయమై మేధావులు, విద్యావేత్తలు, రాజకీయ నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులలో వారి వారి స్థాయిని బట్టి చర్చ కొనసాగుతున్నది. ఏ పని అయినా విజయవంతంగా చేయడానికి ప్రణాళిక చాలా అవసరం. విద్య కేవలం సర్టిఫికేట్స్ కొరకుకాకుండా సమాజాన్ని అర్థం చేసుకొని, సమాజ ప్రగతికి, వ్యక్తి అభివృద్ధికి తోడ్పడే విధంగా విద్యావిధానం ఉండాలి. అంటే ఆయా సమాజాల అవసరాలు, సమస్యలు దృష్టిలో పెట్టుకొని వాటిని సాధించడానికి వీలుగా పాఠ్యపుస్తకాల ప్రణాళిక ఉండాలి. సమాజ అవసరాలు మారితే పాఠ్యపుస్తకాల ప్రణాళికలో కూడా మార్పులు రావాలి. విద్యాప్రణాళిక రచనలలో సమానత్వం, గుణాత్మకత, నిబద్ధత ఉండాలని కొఠారి కమిషన్ నొక్కి చెప్పింది. 1986నాటి జాతీయ నూతన విద్యా విధానాన్ని అనుసరించి ప్రణాళికలో కొన్ని మౌలిక అంశాలు చేర్చాలి. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర, రాజ్యాంగ బాధ్యతలు, ఏకత్వభావన, జాతీయ సార్వజనీన వారసత్వం-సంస్కృతి, సమసమాజం, ప్రజాస్వామ్యం, లౌకిక చట్టాలు, స్త్రీపురుష సమానత్వం, స్త్రీలను గౌరవించడం, వాతావరణ పరిరక్షణ, పర్యావరణ భావన, సామాజిక రుగ్మతలు, అవరోధాలు, మూఢాచారాల నిర్మూలన చిన్నకుటుంబ భావన, శాస్త్రీయ దృక్పథం ఉండాలి. రాష్ట్ర విద్యాపరిశోధనా సంస్థ ఈ ప్రణాళికను రాష్ట్రమంతటా ప్రచారం చేస్తూ అమలు చేస్తుంది. రాష్ట్రస్థాయిలో వివిధ బోధనాంశాలకు పాఠ్య ప్రణాళికా నిర్మాణ సంఘాలను రాష్ట్రప్రభుత్వం నియమిస్తుంది. ఈ సంఘాలలో ప్రాథమిక స్థాయి నుంచి విశ్వవిద్యాలయ స్థాయివరకు ఆయా విషయాలను బోధించే ఉపాధ్యాయులు, విషయనిపుణులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు మొదలైన వారు సభ్యులుగా ఉంటారు. విస్తృత చర్చల తర్వాత పాఠ్యపుస్తకాలు రూపుదిద్దుకుంటాయి. అవి నాలుగైదేళ్ల అమలులో ఉండి, తిరిగి ఆనాటి అవసరాల మేరకు మళ్లీ కొత్తగా రూపొందించబడతాయి. విద్యావిధానంలో పాఠ్యపుస్తకం ఒక ఆయుధం లాంటిది. దీనిని సమర్థవంతంగా రూపొందించి, ఉపయోగిస్తేనే సామాజికాభివృద్ధి సాధ్యమవుతుంది. దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపొందించబడుతుంది కాబట్టి, పాఠ్యపుస్తకాల ప్రణాళిక సూత్రాలు విద్యార్థులకు అందాలంటే పాఠ్యపుస్తకం రచన చాలా జాగరూకతతో సాగాలి. ముఖ్యంగా పాఠ్యపుస్తకాలను విద్యార్థుల స్థాయిని బట్టి రచించాలి. 29 జులై 2020న కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానాన్ని ప్రకటించింది. మే ఒకటో తేదీన ప్రధాన మంత్రి దీనిని సమీక్షిస్తూ మన విద్యావిధానానికి ఆన్‌లైన్ విద్యాబోధన గుండెకాయలా ఉండబోతుందని ప్రకటించారు. ప్రపంచ స్థాయిని అందుకోవడానికి ఇది దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. కొంత వరకు ఇది నిజమే కావొచ్చు. కానీ ఆన్‌లైన్ బోధనవల్ల విద్యాప్రమాణాలు పెరిగినట్టు ఎక్కడా సాక్ష్యాలు లేవు. ఉపాధ్యాయునికి విద్యార్థికి ఉన్న ప్రత్యక్ష సంబంధాన్ని ఇది



దూరం చేసింది. నూతన విద్యా విధానంలో పేర్కొన్న మరి కొన్ని అంశాలను పరిశీలిస్తే తరగతి గదిలో రూపు దిద్దుకునే దేశ భవిష్యత్తు ఎటుదారి తీస్తుందో తేలికగానే అర్థంచేసుకోవచ్చు. ప్రైమరీ స్థాయిలోనే వృత్తివిద్యాకోర్సులను ప్రవేశపెట్టడం అందులో ఒకటి. డిగ్రీలో మూడేళ్లలో ఎప్పుడైనా విద్యార్థి చదువు మానేసి సర్టిఫికేట్ పొంది వృత్తులను ఎంపిక చేసుకునే విధంగా అవకాశం ఇవ్వడం రెండోది. దీనివల్ల ఏంజరుగుతుంది? పేదల చదువులకు ధనికుల చదువులకుమధ్య అగాధం ఏర్పడుతుంది. చాలావరకు పేద పిల్లలు మాత్రమే మధ్యలో చదువు మానేస్తారు. పేద పిల్లలు వృత్తి నైపుణ్యాల వైపు, ధనికుల పిల్లలు ఉన్నత విద్య, పరిశోధన, పాలనారంగాలవైపు వెళ్లేందుకు మార్గం పడుతుంది. దీనితో దేశంలో పేదరికం మరింత పెరిగే అవకాశంఉంది. ప్రతిభను ప్రాతిపదికను ముందుకు తేవడం మూడోది. దీనివల్ల కింది స్థాయి పిల్లలు అవకాశాలు దోచుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. అంతేకాదు అంబేద్కర్ పుణ్యమా అని ఇప్పటి వరకూ అమలవుతున్న రిజర్వేషన్లు కూడా కోల్పోయే ప్రమాదం పొంచిఉంది. ఇటీవల పాఠ్య పుస్తకాలలో తొలగించిన పాఠ్యాంశాలను గమనిస్తే నేటి యువతరానికి అంతంత మాత్రంగా ఉన్న సైన్సు టెంపర్మెంటు కాస్తాపోతుంది. ఎందుకంటే శాస్త్రీయ దృక్పథాన్ని కలిగించే ఆవర్తన పట్టిక, శక్తివనరులు మొదలైన పాఠ్యాంశాలను తీసివేశారు. పదవ తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకంలోని ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యానికి సవాళ్లు అనే పాఠాలను తొలగించారు. దీనితో భారతదేశంలో సెక్యులరిజం అంతరించే ప్రమాదం ఉంది. కరోనా వలన విద్యార్థులస్థాయి వెనుకబడి విద్యార్థుల మీద ఒత్తిడి పెరిగిందని అందువలన కొన్ని పాఠ్యాంశాలను తొలగించాలని ఎన్‌సిఇఆర్‌టి అధికారులు వెల్లడించారు. మన విద్యావిధానం అంతర్జాతీయ స్థాయిని అందుకోవాలంటే శాస్త్ర సాంకేతిక జ్ఞానాన్ని అందిపుచ్చు కుంటూ పేద, ధనిక, కులమతాల తారతమ్యాలులేకుండా సమసమాజంవైపు అడుగులువేస్తూ విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుకునేలా పాఠ్యపుస్తకాల రూపకల్పన జరగాలి. విద్యావిధానంలో ఊహలు, కల్పితాలు, రెచ్చగొట్టే విధానాలు చొరబడకుండా చూడాలి. ముఖ్యంగా ఎలాంటి రాజకీయశక్తులు తలదూర్చడం సరికాదు. ప్రస్తుతం రాష్ట్రంలో వివిధ పాఠ్యపుస్తకాలు అమలులోఉన్నాయి. రాష్ట్రప్రభుత్వ విద్యావిధానంలోనియత, అనియత అని రెండు పద్ధతులున్నాయి. సార్వత్రిక పాఠశాలలు మరో కోవకు చెందుతాయి. ఒకటినుంచి ఐదో తరగతి వరకు ఆయా పాఠ్యపుస్తకాల రచయితలు రాసిన పాఠాలు ఎక్కువగా ఉన్నాయి. ఆరు, ఏడు తరగతులలో కొన్ని ఆయా రచయితలు రాసినవి, మరికొన్ని ఇతర రచయితల రచనల నుంచి తీసుకున్నవి ఉన్నాయి. ఎనిమిదినుంచి పదో తరగతి వరకు ఇతర రచయితల రచనల నుంచి తీసుకొనివాటికి అభ్యాసాలు మాత్రం పాఠ్యపుస్తక రచయితలు రాశారు. ఇవి విద్యార్థుల స్థాయిని బట్టిఉన్నాయా? అన్నది వివాదాంశం. ఆరో తరగతి నుంచి పదో తరగతివరకు పద్యభాగం, గద్యభాగం విడివిడిగా ఉండేవి. ప్రస్తుతం ఉన్న పాఠ్యపుస్తకాలలో పద్య, గద్యభాగా లు రెండూ కలిసే ఉన్నాయి. ఇంతకు మునుపు ఎనిమిదో తరగతిలో ఉన్న ఛందస్సు, సంస్కృత సంధులనుప్రస్తుతం ఆరవ తరగతిలోనే పరిచయం చేశారు. అన్నప్రాసన నాడే ఆవకాయ అన్నం తినిపించినట్టు ఉంది. ఇది పాఠ్యపుస్తకాల రచయితలకు తరగతి గది అనుభవం కంటే ఎస్‌సిఇఆర్‌టి ఆఫీసు అనుభవమే ఎక్కువగా ఉండడం దీనికి కారణం కావచ్చు. ఇకపోతే అన్ని తరగతుల పాఠ్యాంశాలకు సంబం ధించి ఇచ్చిన దాదాపు అన్ని ప్రాజెక్టులు వారి వారి స్థాయిని మించి ఉన్నాయి. ఇది కూడా విద్యార్థులతో వారికి ప్రత్యక్ష సంబంధం లేదనడానికి సాక్ష్యం. తరగతి గది బోధన, విద్యార్థులతో నిరంతరం ప్రత్యక్ష సంబంధం కలిగి ఉన్న ఉపాధ్యాయులు పాఠ్యపుస్తక రచయితలుగా ఉంటే ఇలాం టివి పునరావృతం కాకుండా ఉంటాయి.

# నీట్ అవకతవకలపై పార్లమెంటులో చర్చించాల్సిందే

## ప్రధాని మోడీకి లేఖ రాసిన రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ,జులై 2:** నీట్ యుజి పరీక్షల్లో జరిగిన అవకతవకలపై చర్చలు జరపాలని ఇండియా కూటమి నేత రాహుల్‌గాంధీ ప్రధాని మోడీకి లేఖరాసారు. ఓపక్క సిబిఐ నీట్ యుజి అవక తవకలపై దర్యాప్తును ముమ్మరం చేసింది. దర్యాప్తు సంస్థ ఇప్పటివరకూ ఆరుగురిని అరెస్టు చేసింది. బీహార్ పోలీసులు ఈసందర్భంగా తన కుమారుడి విజయంకోసం ఒక బీహార్ వైద్యుడు నాలుగు లక్షల రూపాయలు పరీక్ష జవాబుపత్రం తయారీదారుకు చెల్లించినట్లు గుర్తించారు. భారీ ఎత్తున జరిగిన అవకతవకలపై మూడో తేదీనే చర్చించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు. 24 లక్షలమంది నీట్ అభ్యర్థుల ఆకాంక్షల మేరకు తాము చర్చను కోరుతున్నామని, వీరందరికీ ఎన్డీయే ప్రభుత్వం జవాబుదారీ అని ఆయన అన్నారు. మీనేతృత్వంలోనే చర్చ జరగాలన్నది అభ్యర్థుల అభిమతమని అన్నారు. 18వ లోక్‌సభ మొదటి సెషన్ జరుగుతోందని, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరుగుతున్న చర్చ వెనువెంటనే నీట్ యుజి అవకతవకలపై చర్చలు జరిపించాలని కోరారు. ఇప్పటికే ఇండియా కూటమి తరపున తాము అనేక సార్లు నీట్ యుజిపై చర్చ జరగాలని పట్టుబడుతున్నామని, ఇప్పటికైనా ప్రభుత్వం తమ తప్పును తెలుసుకుని చర్చకు రావాలని కోరారు. ఇదిలా ఉంటే నీట్ పరీక్షలో వెల్లువెత్తిన అవకతవకలపై సిబిఐ తన దర్యాప్తు ముమ్మరంచేసింది. ఐదు రాష్ట్రాల్లో కేసులునమోదు చేసారు. బీహార్, రాజస్థాన్, గుజరాత్‌లలో కూడా కేసులు నమోదయ్యాయి. సిబిఐ మొత్తం ఐదురాష్ట్రాల్లోని కేసులను స్వాధీనంచేసుకుని తన సొంత ఎఫ్ఐఆర్‌ను నమదోఉచేసింది. మొత్తం ఆరుకేసులు నీట్‌పరీక్షకు సంబంధించి నమోదయ్యాయి. విద్యాశాఖ సిబిఐకు లేఖరాసిని తర్వాతనే ఏజెన్సీ దర్యాప్తు చేపట్టింది. ఇప్పటి వరకూ ఆరుగురిని అరెస్టుచేసింది. జార్ఖండ్‌లోని హజారిబాగ్‌లోని ఒయాసిస్ స్కూలులో ప్రిన్సిపల్, వైస్‌ప్రిన్సిపల్ ఇద్దరినీ సిబిఐ అరెస్టు చేసింది. గుజరాత్‌లోని జేజలారామ్ స్కూలు యజమాని, ఒక జర్నలిస్టును కూడా అరెస్టు చేసారు. పరీక్షలో పాస్ చేయించేందుకు జలంరామ్ స్కూలు యజమాని పది లక్షలు చొప్పున అభ్యర్థుల నుంచి డిమాండ్ చేసారు. అలాగే ప్రయాగ రాజ్ నైనీ ప్రాంతంలో ఒక వైద్యుడు తన కుమారుడిని గట్టెక్కించేందుకు నాలుగు లక్షల రూపాయలు చెల్లించినట్లు అంగీకరించాడు. ప్రస్తుతం వీరిద్దరూ కూడా పరారీలో ఉన్నారు.



# ఆరు పైసలు క్షీణించిన రూపాయి

## డాలర్ వర్సెస్ రూపాయి 83.50

**ముంబయి,జులై 2:**డాలరుతో రూపాయి మారకం విలువలు ఆరుపైసలు క్షీణించాయి. మంగళవారం రూపాయి విలువలు 83.50గా కొనసాగాయి. విదేశీ మార్కెట్‌లో డాలర్ కొంతమేర పటిష్టంకావడంతో రూపాయి విలువలు క్షీణించాయి. అంతేకాకుండా ప్రపంచ వ్యాప్తంగా ముడిచమురు ధరలపైనా ప్రభావంచూపించాయి. దేశీయ ఈక్విటీలు, విదేశీ ఫండ్ సంస్థలనుంచి పెట్టుబడులు వెనక్కిమళ్లడం, ఇన్వెస్టర్ సెంటిమెంట్లు, విదేశీ ట్రేడింగ్‌కూడా డాలర్‌పైనే ఎక్కువ జరగడంతో రూపాయి విలువలపై ప్రభావం చూపించినట్లు తేలింది. ఇంటర్ బ్యాంకు విదేశీ కరెన్సీ మార్పిడి మార్కెట్‌లో స్థానిక రూపాయి డాలరుకు 83.51వద్ద ప్రారంభం అయింది. ఇంట్రాడేలో 83.47గా నమోదయింది. ఆ తర్వాత 83.56వద్దస్థిరపడింది. చివరకు ట్రేడింగ్‌ముగిసేసమయానికి ఆరుపైసలు క్షీణించి 83.50గా నడిచింది. సోమవారం కూడా రూపాయి 83.44 వద్ద ముగిసింది. అంటే పది పైసలు క్షీణించినట్లు ఫోరెక్స్‌ట్రేడర్లు చెప్పారు. ముడిచమురుధరలపరంగా డాలర్ మరింత పటిష్టం కావడంతో రూపాయి క్షీణత మరింత ఉంటుందని అంచనావేసారు. విదేశీ పెట్టుబడులు ఈక్విటీఫండ్ మార్కెట్లలోకి వస్తే కొంత మేర రూపాయి పటిష్టం అవుతుందని, రానున్న రోజుల్లో డాలరుతో రూపాయి మారకం విలువలు 83.20నుంచి 83.75 మధ్యలోట్రేడ్ కావచ్చని బిఎన్పీ పరిభాస్ ఫోరెక్స్ విశ్లేషకుడు అనూజ్ చౌదరి అన్నారు. ఆరు విదేశీ కరెన్సీలతో పోలిస్తే డాలరు కొంతమేర 0.09శాతం పెరిగింది. ఇక బ్రెంట్ ముడిచమురు ఫ్యూచర్లు 0.76 శాతం పెరిగి బ్యారెల్‌కు 87.26 డాలర్లుగా నడిచింది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు క్యాపిటల్ మార్కెట్లలో ఎక్కువ అమ్మకాలకే మొగ్గుచూపించారు. 426.03కోట్ల విలువైన షేర్లను అమ్ముకున్నారు.

# కుష్వాహాకు రాజ్యసభ ఆఫర్..

## ఆర్‌ఎల్‌ఎఫ్ నేతకు ఎన్డీయే పక్షాల బంపరాఫర్



**పాట్నా,జులై 2:** జెడియుమాజీ సీనియర్ నేత ప్రస్తుత రాష్ట్రీయలోక్‌మోర్చా అధ్యక్షుడు ఉపేంద్ర కుష్వాహాకు ఎన్డీయే రాజ్యసభ సభ్యునిగా ఎంపికచేస్తోంది. వచ్చే 2025 అసెంబ్లీ ఎన్నికల కోసం రాజకీయ పార్టీలన్నీ కూడా బీహార్‌లో అత్యధికంగా ఉన్న కుష్వాహా ఓటు బ్యాంకును చేజిక్కించుకునేందుకు ఇపుడు ఉపేంద్ర కుష్వాహాకు ఎన్డీయే గ్యాలం వేస్తోందని తెలుస్తోంది. వాస్తవానికి ముందు ఆర్జేడీ ఎమ్మెల్సీపై అనర్హత వేటు పడిన తర్వాత ఆస్థానం ఆర్‌ఎల్‌ఎఫ్‌కు కేటాయిస్తారని భావించారు. అయితే కేంద్ర మంత్రిగాపనిచేసిన అనుభవం ఉండటంతో కుష్వాహాను రాజ్యసభకు ఎంపికచేస్తున్నట్లు తేలింది. ఇదిలా ఉంటే మరో జెడియుసీనియర్ నాయకుడు భగవాన్‌సింగ్ కుష్వాహా మంగళవారం ఎమ్మెల్సీ ఎన్నిక కోసం తన నామినేషన్ పత్రాలను దాఖలుచేసారు. ఉప ముఖ్య మంత్రులు సామ్రాట్‌చౌదరి, విజయ్‌కుమార్ సిన్హాలు కూడా ఎమ్మెల్సీ అభ్యర్థి వెంట ఉన్నారు. గడచిన లోక్‌సభ ఎన్నికల్లో బిజెపితో జరిగిన సీట్ల పంపకంలో కుష్వాహా పోటీచేసినా ఓటమి పాలయ్యారు. అయితే ఆర్‌ఎల్‌ఎం చీఫ్ మీడియాతో మాట్లాడుతూ తనను రాజ్యసభకు పంపిస్తున్నట్లు ఎన్డీయే భాగస్వాములు చెప్పారని వెల్లడించారు. బిజెపి, నితీష్‌జీ, మాంఝిజి, చిరాగ్‌పాశ్వాన్‌జీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గడచిన ఏడాదిగా ఆయన జెడియు నుంచి వైదొలగడమే కాకుండా ఎమ్మెల్సీ స్థానా నికి కూడా రాజీనామా చేసారు. ఇపుడు మీసా భారతి లోక్‌సభకు రావడంతోను, వివేక్‌ఠాకూర్ కూడా బిజెపినుంచి లోక్‌సభకు రావడంతో ఉప ఎన్నికలు అనివార్యం అవుతున్నాయి. అందు వల్లనే ఇపుడు కుష్వాహా తనకు రాజ్యసభ ఖాయం అన్న ధీమాతో ఉన్నారు. ఇదిలా ఉంటే పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, రాంబలిసింగ్ చంద్ర వంశిపై అనర్హత వేటు వేసారు. అదటుంచితే ఈసారి ఎన్నికలకు ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి ఆర్జేడి ఎవ్వరినీ పోటీ పెట్టకపోవడం విశేషం. మంగళవారం ఎమ్మెల్సీ నామినేషన్ల దాఖలుకు చివరిరోజుకాగా ఉపసంహరణ కూడా శుక్రవారం చివరిరోజు. ఓటింగ్ ఈనెల 12వ తేదీ జరుగుతుంది.

# నెదర్లాండ్స్ ప్రధానిగా మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్

## డిక్ స్కూఫ్ ప్రధానిగా ప్రమాణ స్వీకారం



**హేగ్(నెదర్లాండ్స్), జులై 2:** డచ్ నిఘా వ్యవస్థ మాజీ చీఫ్ డిక్ స్కూఫ్ నెదర్లాండ్స్ ప్రధాన మంత్రిగా మంగళవారం ప్రమాణస్వీకారం చేసారు. గతంలో ఎన్నడూలేనంతగా కఠినమైన ఇమ్మిగ్రేషన్; శరణార్థి విధానాలను అమలు చేస్తామని ప్రకటించారు. 67 ఏళ్ల డిక్ స్కూఫ్ ప్రస్తుత ప్రధాని మార్క్ రూట్ట్‌పై గెలిచారు. అంతేకాకుండా మార్క్‌రూట్ట్ నాటోకు తదుపరి సెక్రటరీ జనరల్‌గా వెళుతున్నారు. 14 ఏళ్ల తర్వాత నాటో సెక్రటరీ జనరల్‌పదవి నెదర్లాండ్స్‌కు వచ్చింది. ప్రధాన కార్యాలయం కూడా హేగ్‌లోనే ఉంది. మొట్టమొదటిసారిగా రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఏఒక్క రాజకీయ పార్టీకి చెందని మాజీ అధికారి డచ్ దేశం ప్రధానమంత్రిగా ప్రమాణం చేసారు. స్కూఫ్ గతంలో కౌంటర్ టెర్రర్‌చీఫ్‌గా పనిచేసారు. అలాగే ఆదేశ ఇమ్మిగ్రేషన్ క్రమబద్ధీకరణ విభాగం చీఫ్‌గా కూడా కొనసాగారు. డచ్ రాజు కింగ్ విల్లెమ్ అలెగ్జాండర్ దేశ కొత్తప్రభుత్వం చేత ప్రమాణంచేయించారు. ఇస్లాం వ్యతిరేక పార్టీ ఏడునెలల క్రితం జరిగిన ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచింది. కొత్తప్రధాని డిక్ స్కూఫ్‌తోపాటు మరో 15 మంది మంత్రులు కూడా ప్రమాణం చేసారు. గీర్ట్‌వైల్డర్స్ పార్టీ భారీ ఎత్తున మెజార్టీ స్థానాలు గెలిచినా ప్రభుత్వం ఏర్పాటుకు 223 రోజులు పట్టింది. కొన్ని అంశాలకు సంబంధించి డిక్‌స్కూఫ్ ఒక అడుగు వెనక్కివేయడంతో ప్రధాని పదవి ఖరారు అయింది. ఇస్లామిక్ పాఠశాలలు, మసీదులు, ఖురాన్‌పై నిషేధం ఉపసంహరణకు కలిసి రావాలని తేల్చింది. తన సంకీర్ణ భాగస్వాములను సంతృప్తిపరిచేందుకు యూరోసహజనిర్ణయాలను కొంత సడలించుకోవాల్సి వచ్చింది. దీనితో సంకీర్ణంలోని ఫేమర్స్ పార్టీ బిబిబి, లిబరల్ కన్సర్వేటివ్ వివిడి, కొత్త అవినీతి వ్యతిరేక ఎన్ఎస్‌సి పార్టీలు ప్రధాని రేసునుంచి తప్పుకుంటామని హామీ ఇచ్చాయి. వాస్తవానికి ప్రధాని రేసులో స్కూఫ్ ఐదో వ్యక్తిగా నిలిచారు. వైల్డర్స్ పార్టీమొదటి ఛాయిస్ రోనాల్ట్ ప్లాస్టర్క్ కాగా ఆయన మెడికల్‌పేషెంట్ మోసం కేసు ఒకటి ఎదుర్కొంటుండటంతో వెనక్కి తగ్గారు. మంత్రుల్లో ఫెంకే వీర్‌స్మా వ్యవసాయ శాఖబాధ్యతలు స్వీకరిస్తూ తన మాతృభాష ఫ్రిసియన్‌లో డిక్లరేషన్ ఇచ్చారు. ప్రమాణ స్వీకారం అనంతరం స్కూఫ్ మాట్లాడుతూ తాను నెదర్లాండ్‌ఖ్స ప్రజలందరి తరపున ప్రధానిగా ఉండాలని అభిలషిస్తున్నట్లు తెలిపారు. కేవలం ఒక్క వైల్డర్స్ అభ్యర్థిగా మాత్రమే కొనసాగనని స్పష్టంచేసారు. దేశంలో కఠినతరమైన ఇమ్మిగ్రేషన్; శరణార్థుల కట్టడి విధానం అమలు చేస్తామని వెల్లడించారు.

# పూరీ జగన్నాథ రధయాత్రకు రెండురోజుల సెలవులు


## ఒడిశా సీఎం మోహన్‌చరణ్ మాఝీ వెల్లడి



**పూరి,జులై 2:** ఒడిశాలో అత్యంత వైభవంగా జరిగే పూరీ జగన్నాథ రథయాత్రకు సంబంధించి రెండురోజుల శెలవులు ప్రకటించారు. ఈనెల 7,8 తేదీల్లో పూరీ జగన్నాథ రథయాత్రకు 53 ఏళ్ల పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేకించి రెండురోజుల శెలవులు ప్రకటించారు. ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ ఈ ప్రకటనచేసారు. జగన్నాథుడు ఆయన సోదరిలు యాత్రకు అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. రెండురోజులపాటు జరిగే ఈ యాత్రలో 1971లో మాత్రమే నిర్వహించారు. రథయాత్ర రెండురోజులపాటు జరుగుతుందని, అధికారులందరినీ కూడా ప్రభుత్వ శెలవు దినాలుగా ప్రకటించాలని సూచించినట్లు చెప్పారు. ఈ వేడుక సజావుగా ఎలాంటి సమస్యలు రాకుండా నిర్వహించాలని, ఒడిశా, పూరీ రెండుప్రాంతాలకు కూడా ప్రతిష్టాత్మకమని మాఝీ వెల్లడించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రథయాత్ర వేడుకల్లో పాల్గొనేందుకు వస్తారని, ఈనెల 6వతేదీ పూరికి వస్తారని జగన్నాథ రథయాత్రలో పాల్గొంటారని అన్నారు. నబాఝౌ ఐబానా దర్శన్; నేత్ర ఉత్సవ, గుండీచా యాత్రలు ఎలాంటి ఆటంకాలు లేకుండా సాగేందుకు అన్ని ఏర్పాట్లుచేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఇద్దరు డిప్యూటి సిఎంలు కెవి సింగ్‌దేవ్, ప్రవతి పరీదాలతోపాటు అనేక మంది మంత్రులు, సీనియర్ అధికారులు రథయాత్ర సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

# మాకు 80 సీట్లు వచ్చినా ఇవిఎంలను విశ్వసించం

## ఎస్పీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్



**న్యూఢిల్లీ, జులై 2:** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై జరుగుతోన్న చర్చల్లో విపక్ష నేతలు మోడీ సర్కార్‌పై విరుచుకుపడుతున్నారు. తాజాగా ఎస్పీ అధినేత, ఎంపి అఖిలేష్‌యాదవ్ పేపర్‌లీక్, ఇవిఎంలు, అయోధ్య ఎన్నికల ఫలితాలు, ఉత్తరప్రదేశ్‌లో అవినీతి గురించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో 400 సీట్లు అంటు వారు ప్రచారం చేశారు. కానీ ప్రజలు మాకు నైతిక విజయం కట్టబెట్టారు. ప్రస్తుత ప్రభుత్వం ఎక్కువకాలం ఉండదని అంతా చెబుతున్నారు. వ్యక్తిగత లక్ష్యాల ఆధారంగా దేశాన్ని నడిపించలేరు అని బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఉత్తరప్రదేశ్‌లో జరుగుతోన్న అవినీతి గురించి మాట్లాడుతూ అభివృద్ధి పేరిట దోపిడీ జరుగుతోందన్నారు. ఒకప్పుడు తాము నిర్మించిన రోడ్లపై విమానాలు దిగాయని, కానీ ఇప్పుడు ప్రధాన నగరంలో పడవలు తిరుగుతున్నాయని ఎద్దేవా చేశారు. ఇదేం స్మార్ట్ సిటీనో అంటూ ప్రభుత్వ పథకాలపై విమర్శలు గుప్పించారు. నీట్ అవకతవకలపై మాట్లాడుతూ అసలు పేపర్ లీక్‌లు ఎందుకు జరుగుతున్నాయి? యువతకు ఉద్యోగాలు ఇవ్వొద్దనే ఉద్దేశంతో ప్రభుత్వమే ఇలాంటి చర్యలకు ఒడిగడుతోంది అని మండిపడ్డారు. ఇవిఎంలపై నాకు ఎప్పుడూ నమ్మకం లేదు. మాకు 80కి 80 సీట్లు వచ్చినా ఆ నమ్మకం కుదరదు. ఇవిఎంల సమస్య ఇంకా అలాగే ఉంది అని ఆందోళన వ్యక్తం చేశారు. అయోధ్యలో బిజెపి ఓటమి పరిణితి సాధించిన ఓటరు విజయమని వ్యాఖ్యానించారు. కులగణనకు మేం అనుకూలం. అలాగే అగ్నివీర్ స్కీమ్‌ను మేం ఎప్పటికీ అంగీకరించం. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే దానిని రద్దు చేస్తాం. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించలేదు. ఉద్యానవన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలి అని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. లోక్‌సభలో తాను చేసిన ప్రసంగంలోని కొన్ని వ్యాఖ్యలను పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పందించారు. మోడీ ప్రపంచంలో నిజాలను చెరిపేస్తారు. కానీ వాస్తవ ప్రపంచంలో అది సాధ్యం కాదు. నేను చెప్పాలనుకున్న నిజం చెప్పాను. వారు కావాలంటే అంతా తొలగించుకోనీ. నిజం ఎప్పటికీ నిజమే అని రాహుల్ స్పష్టం చేశారు. తన ప్రసంగంలోకి కొన్ని మాటలను తొలగించడంపై స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. దాని గురించి తెలిసి దిగ్భ్రాంతికి గురైనట్లు తెలిపారు. ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు.

# రాహుల్ వ్యాఖ్యలు రికార్డుల నుంచి తొలగింపు

## స్పీకర్‌కు ప్రతిపక్ష నేతలేఖ!



**న్యూఢిల్లీ, జులై 2:** రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్‌సభలో జరిగిన చర్చలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మోడీ సర్కారుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. అయితే రాహుల్ ప్రసంగంలోని కొన్ని వ్యాఖ్యలను పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించారు. ఈ మేరకు లోక్‌సభ సెక్రటేరియట్ తాజాగా వెల్లడించింది. స్పీకర్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. హిందువులు, ప్రధాని మోడీ,బీజేపీ, ఆర్‌ఎస్ఎస్, అగ్నివీర్, నీట్ పరీక్షల్లో అక్రమాలపై రాహుల్ చేసిన వ్యాఖ్యలను తొలగించినట్లు వివరించింది. తన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించడంపై రాహుల్ గాంధీ విస్మయం వ్యక్తం చేశారు. తన స్పీచ్ నుంచి తొలగించిన భాగాలు, వ్యాఖ్యలకు సంబంధించి లోక్‌సభలో విపక్షనేత,కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు.తన ప్రసంగంలో తొలగించిన వ్యాఖ్యలను పునరుద్ధరించాలని స్పీకర్‌కు రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు. తన ప్రసంగంలోని కొన్ని వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించిన తీరు తనకు దిగ్భ్రాంతి కలిగించిందని, ఇది పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి విరుద్ధమని లేఖలో రాహుల్ పేర్కొన్నారు. కాగా, లోక్‌సభ ప్రసంగంలో రాహుల్ వ్యాఖ్యలపై పాలకపక్ష నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.రాహుల్ గాంధీ పార్లమెంట్ వేదికగా తప్పుడు సమాచారం అందించారని బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ మండిపడ్డారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం, ప్రజలను తప్పు దారి పట్టించేందుకు పార్లమెంట్ వేదిక కారాదని బయటపెట్టారని మనోజ్ తివారీ పేర్కొన్నారు. సభా వేదికపై అసత్యాలు మాట్లాడితే వాటిని రికార్డుల నుంచి తొలగించడం సభా సంప్రదాయాల్లో భాగమని బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ స్పష్టం చేశారు.

# 31యేళ్ల తర్వాత చిక్కిన ముంబయి అల్లర్ల నిందితుడు..

**ముంబయి, జులై 2:** మూడు దశాబ్దాల క్రితం నాటి ముంబయి అల్లర్ల కేసులో తప్పించుకు తిరుగుతున్న ఓ నిందితుడు ఎట్టకేలకు చిక్కాడు. గుట్టుచప్పుడు కాకుండా ఇంటికి వెళుతుండగా పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 1993లో ముంబయిలో అల్లర్లు చెలరేగాయి. ఆ సమయంలో నగరంలో చట్టవిరుద్ధంగా జనాలను పోగు చేసిన కేసుతో పాటు ఓ హత్య ఘటనలో సయ్యద్ నాదిర్ షా అబ్బాస్ ఖాన్ (65) అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం బెయిల్‌పై విడుదలైన అతడు అప్పటి నుంచి కనిపించకుండా పోయాడు. దీంతో కోర్టు అతడిని పరారీలో ఉన్న నిందితుడిగా ప్రకటించి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. సెంట్రల్ ముంబయి సేవ్రీలోని నిందితుడి ఇంటికి పోలీసులు అనేకసార్లు వెళ్లినా ఆచూకీ గుర్తించలేకపోయారు. చివరకు బంధువుల ఫోన్ల రికార్డులను పరిశీలించగా ఎట్టకేలకు ఆచూకీ లభ్యమైంది. జూన్ 29న తన ఇంటికి వెళుతున్నట్లు సమాచారం అందింది. దీంతో ప్రణాళిక ప్రకారం వ్యవహరించిన పోలీసులు వలపన్ని అతడిని అరెస్టు చేశారు. 1993 కేసులో నిందితుడిని మళ్లీ అరెస్టు చేశామని, తదుపరి విచారణ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.



# అమెరికాలో బిలియన్ డాలర్ల స్కామ్‌లో భారతీయులకు జైలు



**న్యూయార్క్, జులై 2:** అమెరికాలో భారత సంతతి వ్యాపారవేత్తలు బిలియన్ డాలర్ల స్కామ్‌కు పాల్పడినట్లు తేలడంతో జైలుశిక్ష విధించారు. ఒకప్పుడు చికాగోలోనే అత్యంత వేగంగా ఎదిగిన స్టార్టప్ మోసాలకు పాల్పడినట్లు ఈ సందర్భంగా న్యాయస్థానం పేర్కొంది. ఔట్‌కమ్ హెల్త్ పేరిట రిషి షా, శ్రద్ధా అగర్వాల్ ఓ హెల్త్ మీడియా సంస్థను 2006లో ఏర్పాటు చేశారు. ఈ కంపెనీ డాక్టర్ల వద్ద స్క్రీన్‌లు, టాబ్లెట్లను ఏర్పాటు చేసింది. వీటిల్లో పేషెంట్లను టార్గెట్ చేసుకొని వివిధ కంపెనీల మెడికల్ అడ్వర్టైజింగ్ ప్రకటనలు ప్రసారం చేసేది. ఈ సృజనాత్మక ఆలోచనకు అమెరికాలో మంచి స్పందన లభించింది. దేశవ్యాప్తంగా కంపెనీకి కాంట్రాక్టులు లభించాయి. 2010లో ఆ దేశ టెక్, హెల్త్‌కేర్ ఇన్వెస్ట్‌మెంట్లలో ఉన్నత స్థానానికి చేరింది. దీంతో భారీ పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించింది. గోల్డ్‌మన్ సాక్స్, ఆల్ఫాబెట్, జెబి ప్యాట్రిక్స్ వెంచర్ క్యాపిటల్స్ వంటి సంస్థలు భారీగా ఇన్వెస్ట్‌మెంట్లు చేశాయి. చికాగో కార్పొరేట్ సర్కిల్స్‌లో షా అప్పట్లో ఓ స్టార్ అయిపోయాడు. కానీ, రిషి, శ్రద్ధా, సిఎఫ్ఒ బ్రాడ్ పోర్డీలు కంపెనీ ఆపరేషనల్, ఫైనాన్షియల్ కార్యకలాపాలను పెంచి చూపిస్తున్నట్లు గుర్తించారు. కంపెనీ డెలివరీ చేయగలిగిన స్థాయి కంటే ఎక్కువగా వాణిజ్య ప్రకటనల ఇన్వెంటరీని విక్రయిస్తున్నట్లు తేలింది. ఫార్మా జెయింట్ నోవో నార్డిస్క్, మరికొన్ని కంపెనీలు ఈ అంశాన్ని గుర్తించాయి. మరోవైపు షా విలాసవంతమైన జీవనశైలి ఇన్వెస్టర్లలో అనుమానాలు పెంచింది. అతడు 10 మిలియన్ డాలర్లు వెచ్చించి ఇల్లు కొనుగోలు చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై వాల్‌స్ట్రీట్ జర్నల్ 2017లో కథనం ప్రచురించింది. ఆ తర్వాత గోల్డ్‌మన్ సాక్స్, ఆల్ఫాబెట్ వంటి ఇన్వెస్టర్లు కోర్టులో కేసు ఫైల్ చేశారు. షాపై 2023 ఏప్రిల్‌లో డజను కౌంట్స్‌కుపైగా మనీ లాండరింగ్ కేసు నమోదైంది. మిగిలిన ఇద్దరిని కూడా దీనిలో భాగస్వాములను చేశారు. ఈ కేసు విచారణ జరిపిన న్యాయస్థానం జూన్ 26 నుంచి షాకు ఏడేళ్ల ఆరు నెలలు, జూన్ 30 నుంచి శ్రద్ధాకు మూడేళ్ల హాఫ్‌వే హౌస్‌లో ఉండేలా, పోర్డీకి రెండేళ్ల మూడు నెలల జైలు శిక్ష విధించింది. మరోవైపు తాను చేసిన పనికి సిగ్గుపడుతున్నట్లు షా తన నేరం అంగీకారంలో వెల్లడించారు.

# కేజ్రీవాల్ అరెస్టుపై సీబీఐకి ఢిల్లీ హైకోర్టు నోటీసులు!



**న్యూఢిల్లీ, జులై 2 :** ఎక్సైజ్ పాలసీ కేసులో సీబీఐ అరెస్టును వ్యతిరేకిస్తూ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వేసిన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు తాజాగా దర్యాప్తు సంస్థకు ఆదేశాలు జారీ చేసింది. కేజ్రీవాల్ అరెస్టుపై సమగ్రమైన సమాధానం ఇవ్వాలంటూ సీబీఐకి హైకోర్టు మంగళవారం నోటీసులు ఇచ్చింది. రిజాయిండర్ ఏదైనా ఉంటే రెండ్రోజుల్లోను, సమగ్రసమాధానం 7రోజుల్లోనూ తమకు సమర్పించాలని జస్టిస్ నీనా బన్సాల్ కృష్ణతో కూడిన హైకోర్టు బెంచ్ ఆదేశించింది. తదుపరి విచారణను జులై 17వ తేదీకి వాయిదా వేసింది. కాగా, విచారణ సందర్భంగా అరవింద్ కేజ్రీవాల్ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి తన వాదనను వినిపిస్తూ, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ ను సీబీఐ అరెస్టు చేయాల్సిన అవసరమేమి లేదని అన్నారు. సీబీఐ 2022 ఆగస్టులో ఎఫ్ఐఆర్ నమోదు చేసిందని, 2023 ఏప్రిల్‌లో సమన్లు పంపి 9గం.ల సేపు ప్రశ్నించిందని, అప్పట్నించీ సీబీఐ చేసిందేమీ లేదని,ఎప్పుడో ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఇప్పుడు అరెస్టు చేసిందన్నారు. అరెస్టు మెమో అంటే కనీసం కొన్ని కారణాలైన ఉండాలని, ఏ కారణంతో చర్యతీసు కుంటున్నారనేది ఉండాలని వాదించారు. నిందితుడు ఉగ్రవాది అయినా, పరారయ్యే అవకాశం ఉన్నా అరెస్టు చేయవచ్చని అన్నారు. ఎక్సైజ్ పాలసీ కేసులో తనక్లయింట్ జ్యాడిషియల్ కస్టడీలో ఉన్నందున ఆయనను అరెస్టు చేయాల్సిన అవసరం లేదని సింఘ్వి వాదించారు. అరెస్టు మెమో సైతం కేవలం ఒక పేరాలో, అది కూడా నాలుగు లైన్లలో ఉందని కోర్టు దృష్టికి తెచ్చారు.

# అప్పడే హెచ్చరికలు.. అంతలోనే బాంబుల మోత..

## ఖాన్‌యూనిస్‌లో విధ్వంసం: 9 మంది మృత్యువాత, 50మందికి పైగా గాయాలు

**ఖాన్‌యూనిస్, జులై 2:** దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్ నగరం మరోసారి బాంబులతో దద్దరిల్లింది. హమాస్ ఉగ్రవాదులే లక్ష్యంగా ఇజ్రాయెల్ సేనలు మెరుపుదాడికి దిగాయి. స్థానిక ప్రజలను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని ఆదేశించిన గంటల వ్యవధిలోనే ఐడిఎఫ్ తుపాకుల మోత మోగించింది. ఈ కాల్పుల్లో 9 మంది ప్రాణాలు కోల్పోయినట్లు పాలస్తీనా ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు, ఇద్దరు మహిళలు ఉన్నట్లు తెలిపారు. 50 మందికిపైగా సామాన్య ప్రజలకు గాయాలైనట్లు పేర్కొన్నారు. ఖాన్ యూనిస్ నగరాన్ని ఖాళీ చేయాలంటూ స్థానిక పాలస్తీనియన్లను ఇజ్రాయెల్ సోమవారమే ఆదేశించింది. అంతలోనే దాడులకు పాల్పడటం గమనార్హం. ఖాన్ యూనిస్ నుంచి ఇజ్రాయెల్ సరిహద్దు ప్రాంతాలపై హమాస్ ఉగ్రవాదులు రాకెట్లతో దాడులకు దిగారని, అందుకే ప్రతిదాడులు చేయాల్సి వచ్చిందని టెల్‌అవీవ్ సమర్థించుకుంటోంది. ఖాన్ యూనిస్‌లోని నిస్సార్ ఆస్పత్రిలో ఉగ్రవాదులు ఉన్నారని పసిగట్టిన ఇజ్రాయెల్ సేనలు సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత అక్కడికి చేరుకున్నాయి. ఖాళీ చేయాలని ముందే హెచ్చరించినందున కాల్పులకు దిగాయి. అప్పటికే చాలావరకు రోగులను సురక్షిత ప్రాంతాలకు తరలించామని, ఈ ప్రక్రియ చివరి దశలో ఉండగానే సైన్యం బాంబుదాడులు చేసిందని నిస్సార్ ఆస్పత్రి డైరెక్టర్ తెలిపారు. దీనివల్లే 9 మంది ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పారు. మరోవైపు అక్కడికి దగ్గర్లోని యూరోపియన్ ఆస్పత్రి చుట్టుపక్కల భవనాలపైనా ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. ఆ భవనాలన్నీ నేలమట్టమయ్యాయి. అయితే, ఈ దాడుల్లో ఇప్పటివరకు ఎంతమంది ప్రాణాలు కోల్పోయారన్న దానిపై స్పష్టత లేదు. ఖాన్ యూనిస్ జనాభా 14 లక్షలు. గాజా జనాభాలో సగం ఇక్కడే ఉండేది. హమాస్ అంతమే లక్ష్యం గా గత యేడాది అక్టోబర్ 7న యుద్ధం మొదలు పెట్టిన ఇజ్రాయెల్.. డిసెంబరులో ఈ నగరంపైకి సేన లను పంపించింది. హమాస్ ఉగ్రవాదులకు కీలక స్థావరంగా ఉన్న ఈ ప్రాంతాన్ని జల్లెడ పట్టింది. ఒకప్పుడు భారీ భవంతులు, వాణిజ్య సముదా యాలతో కళకళలాడిన ఈ నగరం.. ఇజ్రాయెల్ దాడులతో నామరూపాల్లేకుండా పోయింది. ఖాన్‌యూనిస్ ప్రాంతం నుంచి తమ సైన్యాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు ఇజ్రాయెల్ దళాలు ఈ యేడాది ఏప్రిల్‌లో ప్రకటించాయి. దీంతో కొన్ని నెలలుగా తమ నివాసాలకు దూరంగా తలదాచుకున్న వేలకుటుంబాలు సొంతగూటికి తిరిగి చేరుకున్నాయి. ఈ తరుణంలో ఇజ్రాయెల్ మరోసారి దాడులకు దిగడంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు.



# విమానంలో కుదుపులు.. ఓవర్‌హెడ్ బిన్‌లో ఇరుక్కుపోయిన ప్రయాణికుడు



**మాడ్రిడ్, జులై 2:** ప్రయాణిస్తోన్న విమానంలో ఒక్కసారిగా కుదుపులు రావడంతో ప్రయాణికులంతా భయభ్రాంతులకు గురయ్యారు. ఆ కుదుపుల తీవ్రతకు కొందరు సీట్లలో నుంచి ఎగిరిపడ్డారు. ఒక వ్యక్తి ఏకంగా ఓవర్‌హెడ్ బిన్ వద్ద ఇరుక్కుపోయాడు. మిగతా ప్రయాణికులు అతడిని కిందికి దించుతున్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఘటనలో 30 మందికి పైగా గాయపడ్డారు. విమానయాన సంస్థ ఎయిర్ యురోపాకు చెందిన బోయింగ్ విమానం 325 మంది ప్రయాణికులతో స్పెయిన్ నుంచి ఉరుగ్వేకు బయల్దేరింది. ఆ సమయంలో ఒక్కసారిగా కుదుపులకు లోనయింది. ప్రయాణికులు ఎగిరపడడమే కాకుండా సీలింగ్ ప్యానెల్, సీట్లు దెబ్బతిన్నాయి. చిన్నారులు భయంతో ఏడుపు లంకించుకున్నారు. ఈ ఘటనతో విమానాన్ని అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. బ్రెజిల్‌లోని నాటల్ ఎయిర్‌పోర్టులో దింపారు. దీనిపై ఎయిర్ యురోపా సంస్థ స్పందించింది. విమానం సురక్షితంగా ల్యాండ్ అయిందని, గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నామని తెలిపింది. ఈ ఘటనపై ఓ ప్రయాణికుడు మాట్లాడుతూ ఐరోపా టూర్ ముగించుకుని తాను స్వదేశానికి తిరిగి వస్తున్నప్పుడు ఇలా జరిగిందని చెప్పారు. మార్గ మధ్యంలో ఉండగా కుదుపుల గురించి కెప్టెన్ వార్నింగ్ ఇచ్చారు. సీట్‌బెల్ట్ బిగించి పెట్టుకోవాలని సూచించారు. సీట్‌బెల్ట్ సరిగా పెట్టుకోనివారు గాల్లోకి ఎగిరిపడ్డారు. ఆ అనుభవం భయానకంగా అనిపించిందని మరో ప్రయాణికుడు వెల్లడించారు. ఇదిలా ఉంటే ప్రయాణికులను తరలించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు విమానయాన సంస్థ వెల్లడించింది.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## 6న అంతర్జాతీయ సహకార దినోత్సవం



ఏలూరు, జులై, 2 : ప్రభాతవార్త : ఈనెల 6వ తేదీన అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా ముద్రించిన 'అంతర్జాతీయ సహకార దినోత్సవ' పోస్టర్ ను జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి మంగళవారం ఆవిష్కరించారు. భారత ప్రభుత్వ కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ నేషనల్ కౌన్సిల్ ఫర్ కోఆపరేటివ్ ట్రైనింగ్ నోడల్ ఆఫీస్ డా. ఎస్.ఎల్.ఎన్ .టి. శ్రీనివాస్ మాట్లాడుతూ డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ, మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ అండ్ నాబార్డ్ సమన్వయంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములను ఆర్థికంగా బలోపేతం చేయడానికి కామన్ సర్వీస్ సెంటర్లుగా రూపొందిస్తున్నారన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములోని కార్యనిర్వాహణ అధికారులకు అవగాహన నైపుణ్యతను పెంచడానికి శిక్షణ కార్యక్రమములను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా CSC పోర్టల్ పై ట్రైనింగ్స్ గురించి డా. శ్రీనివాస్ కలెక్టర్ కు వివరించారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి ఆరిమిల్లి శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ ప్రతినిధి శ్రీనివాసరావు, ప్రభృతులు పాల్గొన్నారు.

## ప్రజలకు సర్వదా రుణపడి ఉంటా ఎమ్మెల్యే పితాని



పెనుమంట్ర, జూలై-02, ప్రభాతవార్త: అఖండ విజయాన్ని చేకూర్చిన ప్రజలకు సర్వదా రుణపడి ఉంటా నాని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. మంగళవారం పెనుమంట్ర మండలం మాముడూరు, పొలమూరు పీపీ పాలెం, జుత్తిగ, మల్లిపూడి ఎస్సై పర్రు, నత్తా రామేశ్వరం, పెనుమంట్ర, గరువు, భట్లమగుటూరు, ఆలమూరు, ఓడూరు, నెల మూరు, గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికలు లో అఖండ విజయాన్ని చేకూర్చిన ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. గత పాలకులు వర్గ వైశాల్యాలు కులాలు, పార్టీలకు కక్ష కట్టి అభివృద్ధిని అడ్డుకున్నారని ఇది ప్రజా ప్రభుత్వం అని గత పాలకులకు భిన్నంగా పేద ప్రజల ఆశలను ఆకాంక్షలను నెరవేరుస్తానని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం నిర్మించిన ఎన్టీఆర్ గృహాలకు బిల్లులు ఇవ్వకుండా అడ్డుకున్నారని అన్నారు. జగనన్న కాలనీలో సైతం రోడ్ల నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఆరాచక పాలన అంతమతిచ్చేందుకు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు ఆయుధంతో ప్రజా తీర్పించినదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తమనంపూడి శ్రీనివాస్ రెడ్డి, జనసేన మండల అధ్యక్షులు కోయ వెంకట కార్తీక్, బిజెపి మండల అధ్యక్షులు కే హెచ్ వి ప్రసాద్ రెడ్డి, ఆచంట జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బోడపాటి దుర్గాప్రసాద్, చింతపల్లి రామకృష్ణ, పి.రాఘవేంద్ర రాజు వెలగల బుల్లి రామిరెడ్డి, కడలి ఏడుకొండలు, కొయ్య పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం లో అమ్మ పేరుతో మొక్కకార్యక్రమం



భీమవరం జులై 1 ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన అమ్మ పేరుతో మొక్క (ఏక్ పేడ్ మా కే నామ్) కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయ ప్రాంగణంలో పార్లమెంట్ కన్వీనర్ పేరిచర్ల వెంకట శ్రీనివాస్ రాజు (సుభాష్) మొక్కను నాటారు. ఈ కార్యక్రమం అసెంబ్లీ ఇన్చార్జ్ కురెళ్ళ నరసింహారావు మోడీ ఇచ్చిన ఈ కార్యక్రమంకి శ్రద్ధ భక్తులతో తల్లి పేరట ప్రతి బిజెపి కార్యకర్త ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భీమవరం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కాగిత సురేంద్ర, జిల్లా కార్యదర్శి ఆకుల లీలా కృష్ణ , భీమవరం కో కన్వీనర్ చేరుకురి కృష్ణంరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి గద్దాడ తులసిరామ్, కురెళ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పోడూరు, జూలై 02,ప్రభాత వార్త : పాలకొల్లు- ఆచంట ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయమై చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటనపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై డి.రామ్ కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. పెనుమదం పెదపేటకు చెందిన కుసుమే జయరాజ్(55) వ్యవసాయ కూలి. ఈ నెల 24న పెనుమదం నుంచి గుమ్మలూరు ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో వస్తుండగా పైడావ రెల్లివారిపేటకు వచ్చే సరికి అదుపుతప్పి పడిపోవడంతో తలకు బలమైన గాయమైంది. స్థానిక సమాచారంతో బంధువులు ఆటోలో పాలకొల్లు ప్రైవేటు ఆసుపత్రి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం భీమవరం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, కుమారుడు ఉన్నారు. ఆసుపత్రి సమాచారంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు. భీమవరం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# నేడు పట్టిసీమ నుండి గోదావరి నీరు విడుదల

### - కృష్ణా డెల్టాకు నీటి సమస్య లేకుండా చర్యలు - రాష్ట్ర మంత్రి నిమ్మల





ప్రభాతవార్త... ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా : పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా ఆంధ్రప్రదేశ్ ను కరువురహిత రాష్ట్రంగా మార్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డా. నిమ్మల రామానాయుడు చెప్పారు. పోలవరం ప్రాజెక్ట్ సైట్ కార్యాలయంలో మంగళవారం పాత్రికేయులతో మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలను వినియోగించి ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలను సస్యశ్యామలంగా మార్చేందుకు ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. 2019లో తమ ప్రభుత్వం గెలిచి ఉంటె 2020 నాటికే పోలవరం ప్రాజెక్ట్ ను పూర్తి చేసేవారమన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పాలైన జగన్ శాపంగా మారారన్నారు. 2014లో తమ ప్రభుత్వం ఇరిగేషన్ కు 72 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయిస్తే, గత ప్రభుత్వం కేవలం 30 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించి, అందులో సగం పైగా వారి అవినీతికి సరిపోయిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కనీసం కాలువలు, సాగునీటి చెరువుల్లో తూడు కూడా తొలగించలేదని, అన్నమయ్య ప్రాజెక్ట్ నిర్మాణంలో అవినీతి కారణంగా నిర్మాణ సమయంలో దెబ్బతినడంతోపాటు ప్రజలు ప్రాణాలు కూడా కోల్పోయారన్నారు. ఈనెల 3వ బుధవారం ఉదయం 7. 27 ని.లకు పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుండి గోదావరి నీటిని విడుదల చేస్తామన్నారు. మంగళవారం పట్టిసీమ, తాడిపూడి, పురుషోత్తపట్నం స్టేజి 1, మరియు స్టేజ్ 2, పుష్కర ఎత్తిపోతల పథకాల నుండి గోదావరి జలాలను విడుదల చేస్తామన్నారు. పట్టిసీమ నుండి 7 వేల క్యూసెక్కులు , తాడిపూడి ఎత్తిపోతల పథకం నుండి 875 క్యూసెక్కులు , తాడిపూడి నుండి 875 క్యూసెక్కులు , పురుషోత్తపట్నం స్టేజ్ 1 నుండి 3500 క్యూసెక్కులు , స్టేజ్ 2 నుండి వెయ్యి క్యూసెక్కులు , పుష్కర ఎత్తిపోతల పథకం నుండి 1225 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తామన్నారు. రాష్ట్రం 12. 50 లక్షల కోట్ల రూపాయల అప్పులలో ముంచడంతోపాటు, ప్రభుత్వ ఆస్తులను కూడా గత ప్రభుత్వం తాకట్టు పెట్టిందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే కాలువలు, డ్రైన్లలో తూడు తొలగించి సాగునీటికి ఎటువంటి ఆటంకం లేకుండా చూశామన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అయ్యేవరకు రాష్ట్రంలో గోదావరి, కృష్ణా డెల్టాలలో ఎటువంటి సాగు, త్రాగునీరు కొరత లేకుండా చూసేందుకు పట్టిసీమ ఎత్తిపోతల పథకం ను చేపట్టారన్నారు. గత ప్రభుత్వ హయాంలో పట్టిసీమ ను నిర్లక్ష్యం చేశారన్నారు. పోలవరం ప్రాజెక్ట్ డయాఫ్రమ్ వాల్ ను పరిశీలించేందుకు అంతర్జాతీయ నిపుణుల బృందం పోలవరం ప్రాజెక్ట్ లోని డయాఫ్రమ్ వాల్, ఎగువ, దిగువ కాఫర్ డాం, గ్యాప్ 1 లను పరిశీలిస్తోందన్నారు. ప్రస్తుతం వర్షపు నీరు ఉండడంతో సరైన సమయంలోనే నిపుణుల బృందం ప్రాజెక్ట్ పరిస్థితిని పరిశీలించేందుకు అవకాశం కలిగిందన్నారు. పట్టిసీమ ద్వారా సాగునీరు విడుదలతో కృష్ణా డెల్టాలో సాగు, త్రాగునీరు కొరత తీరుతుందని, ఖరీఫ్ పంటను ముందస్తుగా వేసుకునేందుకు రైతులకు వీలు కలుగుతుందన్నారు.



### నేడు పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి సాగునీరు విడుదల

**ఏలూరు సిటీ - ప్రభాతవార్త :** పోలవరం మండలం పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి బుధవారం ఉదయం 7.27 గంటలకు రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుచే పట్టిసీమ ఎత్తిపోతల కాలువలకు సాగునీరు విడుదల చేయడం జరుగుతుందని జిల్లాకలెక్టర్ వెట్రి సెల్వి ఒక ప్రకటనలో తెలిపారు.

## మావుళ్లమ్మవారి హుండీ ఆదాయం 69లక్షల20వేలు.



భీమవరం జులై 2 ప్రభాతవార్త : భీమవరం మావుళ్లమ్మ అమ్మవారి హుండీ మంగళవారం తెరచి లెక్కించగా 92 రోజులకు వచ్చిన ఆదాయం మొత్తం ఆదాయం రూ. 69,20,286.00 లు. భక్తులు హుండీ ద్వారా, బంగారం 154 గ్రాములు, వెండి 590 గ్రాములు, విదేశీ కరెన్సి గణనీయంగా లభించింది. బహరైన్ దేశానికీ చెందిన 1 దీనార్ , అమెరికాకి చెందిన 144 డాలర్లు, ఖత్తార్ దేశానికి చెందిన 50 రియాల్స్ , ఎమిరేట్స్ దేశానికీ చెందిన 5 దిర్హామ్స్ , ఆస్ట్రేలియా కి చెందిన 5 డాలర్లు, బ్రిటన్ దేశానికి చెందిన 10 పౌండ్లు, యూరప్ దేశానికి చెందిన 10 యూరోలు, కెనడా కి చెందిన 5 డాలర్లు, ఐర్లాండ్ కి చెందిన 10 పౌండ్లు,మలేసియా కి చెందిన 1 రింగిట్టు, ఒమాన్ కి చెందిన 100 బైసాలు, సమర్పించుకున్నారు. ఈ లెక్కింపులో ఆలయ ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ, పరివేక్షణదారు తనిఖీదారివారు వి వేంకటేశ్వరరావు, బ్యాంకు సిబ్బంది, ఆలయ సిబ్బంది విజయవాడ కి చెందిన ఉమా మహేశ్వర సేవాసంఘం వారు పాల్గొన్నారని ఆలయ సహాయ కమీషనర్, కార్యనిర్వహణదికారి బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలిపారు.


## వైభవంగా సాయి సప్తాహాలు.



ఆగిరిపల్లి జూలై 2 ప్రభాతవార్త. ఆగిరిపల్లి సింగన్న గూడెం బస్టాప్ వద్దగల శ్రీ సర్వ కార్యసిద్ధి షిరిడి సాయిబాబా వారి ఆలయంలో గత శుక్రవారం నుండి సాయి సప్తాహ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించబడుతున్నాయి. భాగవతుల సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో నాలుగు గ్రూపులుగా ఏర్పడి సాయి నామ సంకీర్తనను నిర్వహిస్తున్నారు. ఐదో తేదీ శుక్రవారం తో సాయి సప్తహ కార్యక్రమాలు సమాప్తం అవుతాయని, అనంతరం 17వ వార్షికోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు శ్రీ సర్వ కార్య సిద్ధి సాయిబాబా చారిటబుల్ ట్రస్టు వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆలయ ప్రధాన సేవకులు దేవులపల్లి నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు చి మట రాజేష్ , కె.కోటేశ్వరరావు గ్రామ ప్రముఖులు మాదుల శివరాం ప్రసాద్, గొల్లపల్లి లక్ష్మీనరసింహమూర్తిఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు .

## జిల్లాలో 99.12 శాతం యన్.టి.ఆర్. భరోసా పెన్షన్ పంపిణీ...

### జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.



ఏలూరు, జూలై, 02.. ప్రభాతవార్త . జిల్లాలో 99.12 శాతం యన్.టి.ఆర్. భరోసా పెన్షన్ పంపిణీ చేసి రాష్ట్రంలోనే ముందు స్థానంలో ఉన్నామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా 2 లక్షల 68 వేల 353 మందికి, బుధవారం నాటికి 2 లక్షల 65 వేల 991 మందికి యన్.టి.ఆర్. భరోసా పెన్షన్ అందజేసినట్లు తెలిపారు

## ఇన్నోవేటివ్ నైపుణ్యాలతోనే ఉద్యోగ అవకాశాలు!



భీమవరం జులై 2 ప్రభాతవార్త : విద్యార్థుల నూతన టెక్నాలజీని అధ్యయనం చేసి ఇన్నోవేటివ్ ఆవిష్కరణలు చేస్తేనే ఉద్యోగ అవకాశాల లభ్యమవుతాయని ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ నిపుణులు ఉమా దేసు పేర్కొన్నారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషన్ లెర్నింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో " జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ ప్రాంప్ట్ ఇంజనీరింగ్" అనే అంశంపై ఐదు రోజులు పాటు జరిగే వర్క్ షాప్ మంగళవారం ప్రారంభమైంది. కార్యక్రమానికి ఏఐఎంఎల్ హెడ్ డాక్టర్ జి ఎన్ వి జి శిరీష అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ నిపుణులు ఎస్ ఆర్ కె ఆర్ పూర్వ విద్యార్థి ఉమా దేసు మాట్లాడుతూ సాఫ్ట్వేర్ రంగంలో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. గతంలో చార్ట్ జిపిటి వచ్చిందని, అది కొన్ని ఫలితాలు ఇచ్చినప్పటికీ, ప్రస్తుతం సాఫ్ట్వేర్ రంగంలో ఉద్యోగాలు పొందాలంటే జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో నైపుణ్యం సంపాదించాలని అయినా సూచించారు. ప్రధానంగా ఈ టెక్నాలజీలో ఒక సమస్యకు అదే పరిష్కారాన్ని చూపిస్తూ అన్ని భాషల్లోనూ వివరాల అందిస్తుందన్నారు. విద్యార్థులు చేపట్టే ప్రాజెక్టుల్లో సమస్యలను పరిష్కరించడంలో కొత్త ఆవిష్కరణలకు ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఇటీవల సాఫ్ట్వేర్ కంపెనీలు తమ ఉద్యోగులకు ఈ రంగంపై నైపుణ్యం పొందే విధంగా శిక్షణ అందిస్తుంది అన్నారు. భవిష్యత్తులో దీనిలో ప్రావీణ్యం ఉన్న వారికే ఉద్యోగాలు వస్తాయన్నారు. కొట్లాది ఉద్యోగ అవకాశాలు ఈ రంగంలో లభిస్తాయి అని చెప్పారు. ఇది ఒక సాఫ్ట్వేర్ రంగానికే కాకుండా చిత్ర పరిశ్రమతో పాటు మీడియా రంగంలోనూ విస్తృతమైన సమస్యల సాధనకు దోహదపడుతుందన్నారు. ఇప్పటికే అమెరికాలో సాఫ్ట్వేర్ సంస్థలు ఈ టెక్నాలజీని ఉపయోగిస్తుండగా భారతదేశం ఇటీవలే ప్రారంభించింది అన్నారు. ఈ సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థి, హైదరాబాద్ ట్రిబుల్ ఐటీ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఇంజనీర్ పి భాస్కరరావు మాట్లాడుతూ నూతన టెక్నాలజీని విద్యార్థులు అందుకుంటేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ ఇంజనీరింగ్ లో అన్ని రంగాలలోనూ ఎన్నో వినూత్న మార్పులు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా అధ్యాపకులు విద్యార్థులు కూడా తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి. అందువల్లే యాజమాన్యం ఇటువంటి వర్క్ షాప్ లకు ప్రోత్సాహం అందిస్తుంది అని చెప్పారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ పూర్వపు హెడ్ డాక్టర్ జి వి పద్మరాజు మాట్లాడుతూ గతంలో జావా తర్వాత ఏఐ ఇప్పుడు జనరేటివ్ ఏఐ ఇలా ఎన్నో మార్పులు చోటు చేసుకుంటున్నాయి అన్నారు. రాబోయే 10 సంవత్సరాలలో మరిన్ని మార్పులు వస్తాయి అన్నిటిని అందుకునే విధంగా విద్యార్థులు సిద్ధం కావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ వి చంద్రశేఖర్, వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ కె వి సుబ్బరాజు, డాక్టర్ జి ఎన్ వి జి శిరీష, కోఆర్డినేటర్స్ గా అసిస్టెంట్ ప్రొఫెసర్స్ కె వి ఎస్ ఎస్ ఆర్ మూర్తి, పి సరోజ వ్యవహరిస్తున్నారు. ఈ వర్క్ షాప్ ను ఏఐఎంఎల్ , సిఎస్సి డిపార్ట్మెంట్ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే రోషన్‌కుమార్



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** ఆసుపత్రిలో మెరుగైన వైద్య సౌకర్యాలతో ప్రజలకు వైద్య సేవలందించి ఉత్తమ ఆసుపత్రిగా పేరు తెచ్చుకోవాలని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ అన్నారు. చింతలపూడిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఏర్పాటు చేసిన వింకా హెల్త్ విమెన్స్ అండ్ చిల్డ్రన్స్ ఆసుపత్రిని ఎమ్మెల్యే రోషన్‌కుమార్ ప్రారంభించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పరిశోధన స్థానం శతవసంతాలను జయప్రదం చేయాలి



పెనుమంట్ర, జూలై-02, ప్రభాతవార్త: మండలంలోని మారుటేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానాన్ని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిశోధనా సంచాలకులు డా.పాలడుగు సత్యనారాయణ మంగళవారం సందర్శించినట్లు పరిశోధన స్థానం ఏడిఆర్ డా. టి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖామంత్రి నిమ్మల రామానాయుడును, ఆచంట శాసన సభ్యులు పితాని సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. మారుటేరు పరిశోధనా స్థానం వంద సంవత్సరాలు పూర్తిచేసుకొని శతవసంతోత్సవాలు నిర్వహించుకుంటున్న ఈ తరుణంలో, ప్రభుత్వ పరంగా సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని కోరారు. తదుపరి జరిగిన ముఖాముఖి చర్చలో గోదావరి మండలం లోని శాస్త్రవేత్తలు, భోధనేతర సిబ్బంది తో శతవసంత ఉత్సవాలను జయప్రదం చేయడానికి చేయవలసిన కావలసిన కార్యచరణ ప్రణాళిక కొరకు సలహాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్ట్ మాసంలో కర్టెన్ రైజర్ కార్యక్రమం ప్రారంభించి మార్చి చివరి పక్షం లేక ఏప్రిల్ మొదటి పక్షం లో ముగింపు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణ కు కావలసిన నిదుల సేకరణ, పరిశోధనా స్థానంలో మౌళిక సదుపాయాలకల్పన మొదలైన విషయాల గురించి కూలంకుషంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో గోదావరి మండల ఎ.డి.ఆర్ డా.టి.శ్రీనివాస్, మాజీ ఎ.డి.ఆర్ డా.డి.శ్రీనివాస్, రైతులు, శాస్త్రవేత్తలు మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




**నరసాపురం నియోజకవర్గం నాగిడిపాలెం బ్రిడ్జి దగ్గర ఉన్న దారితిప్ప వ్యవసాయ మార్కెటింగ్ శాఖ చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనిఖీలు చేసి, పూర్తి వివరాలు అడిగి తెలుసుకుని, వాటి రికార్డులను పరిశీలించిన నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ప్రభాతవార్త**


# పంచ గ్రామ అన్నదాత ట్రస్ట్ కు ద్రవ్య సహాయం



పెనుమంట్ర, జూలై-02, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు పంచ గ్రామ రెడ్డి సంఘము అన్నదాత ట్రస్ట్ కు పేదలకు దాతలు సహకారము నిమిత్త మండలం లోని నెగ్గిపూడి గ్రామానికి చెందిన శ్రీ వేణుగోపాల ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ చిర్ల చిన సూర్యనారాయణ రెడ్డి శ్రీమతి సుజాత పెళ్లి రోజు సందర్భంగా కుటుంబ సభ్యుల ద్రవ్య సహకారంతో భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ భోజనాలను పంచ గ్రామ రెడ్డి సంఘ సభ్యులు పేదలకు పంపిణీ చేసారు. దాతలకు పంచ గ్రామ రెడ్డి సంఘము వారు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సేవ సంఘం కమిటీ సభ్యులు కొనాల చంద్ర శేఖర్ రెడ్డి (ఆచారి ), గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డి, నల్లిమిల్లి వివేకానంద రెడ్డి, చింతా ధర్మా వీర నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# మానవత ఆధ్వర్యంలో వైద్యుల దినోత్సవం





పెనుమంట్ర, జూలై-02, ప్రభాతవార్త: పెనుమంట్ర మానవత మండల శాఖ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పెనుమంట్ర శాఖ ఆధ్వర్యంలో మార్టేరులో గల ప్రముఖ వైద్యులు పులగం కృష్ణ కళ్యాణ రెడ్డి మరియు కదలి సాయి హర్షలను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కర్రి కృష్ణారెడ్డి, కార్యదర్శి ఎస్ మురళీకృష్ణ , కోశాధికారి సిహెచ్ వెంకట నరేంద్ర తదితరులు సమాజానికి వైద్యులు చేస్తున్న సేవలను కొనియాడారు. సత్కారం పొందిన డాక్టర్లు కృష్ణ కళ్యాణ్, సాయి హర్షలు మాట్లాడుతూ దేవుని ఆశీస్సులతో ఇంత మహోన్నత వృత్తిలోకి వచ్చామని, తమ శక్తి మేరకు సమాజానికి సేవలు అందిస్తామని అన్నారు. ముఖ్యంగా మానవత సంస్థ చేసే కార్యక్రమాలకు తమ వంతు సహకారం కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా మానవతా జిల్లా కార్యదర్శి కొత్త సత్యనారాయణమూర్తి, రీజనల్ చైర్మన్ బాణాల శ్రీనివాసు, ఉపాధ్యక్షుడు బండి ప్రసాదు, అంబులెన్స్ డ్రైవర్ గుబ్బల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మి నరసింహుని దర్శించుకున్న భక్తులు .



అత్తిలి – జులై 2( ప్రభాత వార్త ): అత్తిలి మండలం గుమ్మంపాడు శ్రీహరి ప్రహ్లాదపురం లోగల సుబ్రహ్మణ్య గోమాహాలక్ష్మి సమేత నారికేళ వరాహ లక్ష్మి నరసింహస్వామి వారిని ఏకాదశి పర్వదినం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన నిర్వాహకుడు పూలవర్తి రవీంద్ర ఫణిగోపాల్ , అర్చకుడు శ్రీహరి గోపాల్ ఆధ్వర్యంలో పూజలు జరిపారు. డ్వామా పిడి ప్రభాకరరావు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఛైర్పర్సన్ పూలవర్తి గిరిజ , పూర్ణిమ , మలకపాటి విశ్వభారతి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం జరిపారు.

# దివ్యాంగు లచే పాలాభిషేకం.



అత్తిలి – జులై 2( ప్రభాత వార్త ): రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా దివ్యాంగులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పెన్షన్ ను పెంచినందుకు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధికృష్ణ సమక్షంలో చంద్రబాబు , పవన్ కళ్యాణ్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు. నియోజక వర్గానికి చెందిన దివ్యాన్గులు తణుకు ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ఆరుమిల్లిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అయన సమక్షంలో పాలాభిషేకం చేసారు. దివ్యాంగుల ప్రతినిధి మరపట్ల నరేష్ మాట్లాడుతూ 3 వేల పెన్షన్ రెట్టింపు చేశారన్నారు. 5 వేల పెన్షన్ 15 వేలు చేయటం అమోఘమన్నారు. దివ్యాంగులు ఆత్మ స్థయిర్యం తో జీవించటానికి పెన్షన్ పెంపు సహాయపడగలదన్నారు. దివ్యాన్గులను ఎమ్మెల్యే ఆరిమిల్లి అభినందించారు.

# పేదరికం నిర్ములనే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు.




అత్తిలి – జులై 2( ప్రభాత వార్త ): రాష్ట్రము లో పేదరికం నిర్ములనే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులు వేస్తున్నారని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. తణుకు లో పార్టీ కార్యాలయంలో మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వ చర్యల ఫలితంగా ఒక్క రోజులోనే 97 శాతం మందికి ఇండ్ల వద్దే పెన్షన్ లు పంపిణి చేసినట్లు. తెలిపారు. సమర్ధ వంతంగా పింఛన్లు పంపిణీకి సహకరించిన అధికారులకు , సచివాలయాలు సిబ్బందికి , కూటమి కార్యకర్తలకు ఆరిమిల్లి కృతజ్ఞతలు తెలిపారు. దఫదఫాలుగా కాకుండా ఒక్కసారి 4 వేలు , దివ్యంగులకు 6 వేలు , కదల లేనివారికి 15 వేలు మంజూరు చేయటాన్ని ప్రజానీకం ఆనందాన్ని వ్యక్తంచేస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుకు ప్రణాళికా బద్దంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గత పాలకులు ఖజానాను ఖాళీచేయటంతో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని పునర్నిర్మాణ దిశగా నడిపిస్తూ అభివృద్ధి చేస్తారన్నారు. కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ దొమ్మేటి సుధాకర్ , తెలుగు దేశం మండల అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ , పట్టణ టీడీపీ అధ్యక్షుడు కలగర వెంకట కృష్ణ ,, దాసం బాబ్జి , నల్ల భాస్కరరావు , జనసేన నాయకుడు కొమ్మిరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వైస్సార్సీపీ గంజి ప్రసాద్ కుటుంబం టీడీపీ లో చేరిక



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండలం లోని జి కొత్తపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలక నేత గంజి ప్రసాద్ అనుచరులు తెలుగుదేశం పార్టీలో భారీ చేరికలు, వైసిపి నేత గంజి ప్రసాద్, భార్య కుమారుడు, వారి అనుచరులతో కలిసి సోమవారం ఉదయం గ్రామ కమిటీ అధ్యక్షులు రేగంటి రాంబాబు ఆధ్వర్యంలో ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, లంక సత్యనారాయణ,వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు,అనంతరం వారు గంజిప్రసాద్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేశారు.

# దివ్యాంగురాలు కు స్వయం గా పింఛన్ ఇచ్చిన ఎమ్మెల్యే



అత్తిలి – జులై 2( ప్రభాత వార్త ):ఎవరి నోటా విన్నా మా బాబు బంగారం అన్న మాటే వినిపిస్తోందని, ప్రజలకు ఆనందం పంచడమే చంద్రబాబు పాలనా మార్క్ అంటున్నారని తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. చెప్పిన మాట ప్రకారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ విడతల వారి కాకుండా ఒకేసారి పింఛన్ పెంపు జరిగిందని 95 శాతం దాటిన దివ్యాంగులకు పింఛన్ ఐదు వేల నుండి పదివేలకు పెంచడం జరిగిందన్నారు. తణుకు పట్టణంలో పురేటి లక్ష్మీ నారాయణమ్మ కి స్వయంగా ఇంటికి వెళ్లి పెంచిన పెన్షన్ డబ్బును శాసన సభ్యులు రాధాకృష్ణ అందజేశారు. వారి వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మంత్రి రావు వెంకటరత్నం , తాతపూడి మారుతీరావు , నందూరి రాము ,గమని రాము ,తాతపూడి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# పలుచోట్ల పాలాభిషేకం సీఎంకు జేజేలు







ప్రభాతవార్త నర్సాపురం :నరసాపురం నియోజకవర్గం లో దివ్యాంగులకు పెన్షన్ 3000 నుంచి 6000 కు పెంచిన సందర్భంగా దివ్యాంగులు ఆనందం వ్యక్తం చేస్తూ నరసాపురం పట్టణం అంబేద్కర్ సెంటర్ లో నారా చంద్రబాబు నాయుడు ,పవన్ కళ్యాణ్ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు మరియు నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ,పొత్తూరి రామరాజు చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమం లో నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు కార్యకర్తలు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు

# మొక్కలు నాటి సంరక్షించండి.



అత్తిలి జులై 2( ప్రభాత వార్త ):మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యత సైతం తీసుకోవాలని బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ కోరారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా తణుకు పట్టణంలో పలు చోట్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తాతాజీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటడం సామాజిక బాధ్యత గా గుర్తించాలనికోరారు. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించినప్పుడే బావితరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించవచ్చన్నారు. బీజేపీ పార్టీ తణుకు పట్టణ అధ్యక్షులు పెదమల్లు అవినాష్ కాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి బొల్లాడ నాగరాజు, పట్టణ ఉప్పాద్యక్షులు రాసాబత్తుల అనుకుమార్,ప్రధానకార్యదర్శి రేపాక సూర్య రామారావు, మణిదీప్, గంటా శరత్ , వీరబాబు, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

**IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**
**Gr & 1st Floor, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020. Andhra Pradesh**

**Case No.OA.1303/2023**

**(Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of Rules 5 of RDBI Rules, 1993.**

**Between:**
**State Bank of India, Stressed Assets Recovery Branch, Balaji Nagar, Siripuram Junction, Administrative Unit, Visakhapatnam, Rep.by it's Chief Manager** ... **Applicant Bank**
**And :**
**Smt. Pingili Deepika** ... **Defendants**
**To,**
**Smt. Pingili Deepika,** W/o. Sri Pingili Raraju, H.No.2-31, Mallayyagudem Village, Chintalapudi Mandal - 534460, West Godavari District, Andhra Pradesh.

**SUMMONS TO THE DEFENDANT BY THE WAY OF PAPER PUBLICATION**

WHEREAS, **OA -1303/2023** filed was listed before Hon'ble Presiding Officer/Registrar on **29/07/2024.**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, **OA-1303/2023** filed against you for recovery of debts of **Rs.36,47,878.20 Ps** (Application and copies of document enclosed) In accordance with Sub-Section (4) of the Sec 19 of the Act you the defendant are directed as under:-.

(i) to show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;

(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment;

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;

(v) You shall be liable to account for the sale proceeds realized by the sale of secured assets or other assets and properties in the ordinary course of the business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **29-07-2024** at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this 02nd July, 2024**

**Sd/- Signature of the Officer**
**Authorised to issue summons**

# ముక్కామల శానిటేషన్ పనులు ప్రారంభం



ప్రభాత వార్త పెరవలి మండలం : పెరవలి మండలం ముక్కామల గ్రామంలోని రైతులు గత కొద్దికాలంగా పెరవలి ఎంపీడీవో ఆఫీస్ కి తిరుగుతూ రానున్న వర్షాకాలంలో తమ పంట పొలాలు ముంపుకుగురికాకుండా ఉండాలంటే మేజర్ డ్రైన్స్ లోని పూడికతీత జంగిల్ క్లియరెన్స్ చేయించాలని పెరవలి ఎంపీడీవో కే హిమ మహేశ్వరి చొరవ తీసుకుని ముక్కామల గ్రామ సర్పంచ్ కేతా త్రిమూర్తులు తో మాట్లాడటంతో సర్పంచ్ త్రిమూర్తులు ఆధ్వర్యంలో ముక్కామల గ్రామ పంచాయతీ పరిధిలోని ఉమ్మడి వారిపాలెం గ్రామం నుండి ముక్కామల చింతాలమ్మ చెరువు లో మురుగునీరు తో ప్రవహించే మేజర్ డ్రైన్ లో మంగళవారం పూడికతీత శానిటేషన్ మరియు జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభమయ్యాయి. దీంతో ఆ డ్రైన్ పరిధిలో గల ఆయకట్టు రైతులు అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పెరవలి మండల ఈవోఆర్డి సిహెచ్ వెంకటరమణ ఈ పనులను స్వయంగా దగ్గరుండి పరిశీలిస్తున్నారు.

# విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాల అధిరోహించాలి.
# - పొత్తూరి రామరాజు



ప్రభాతవార్త నరసాపురం రూరల్ ముత్యాలపల్లి( చింత రేవు ) గ్రామంలోహా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగనవాడి కేంద్రాల్లోహా విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టేషనరీ పంపిణీ చేసిన నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ విధంగా మాట్లాడారు చదువుకి పేదరికం అడ్డు కాదని, ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించి జీవితంలో ఎంత ఉన్నత స్థాయినాలకి చేరుకోవాలని విద్యార్థులకు ఆశీస్సులు అందించారు ఈ కార్యక్రమంలో ఈ.ఎస్.చక్రవర్తి ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు గుడాల తాతారావు, బొక్క కోటేశ్వరి పెద్ద సింగూహా నాగేశ్వరరావు కొల్లాటి నాగేశ్వరరావు కొల్లాటి మౌలా స్వామి కొల్లాటి బాలకృష్ణ నర్సాపురం పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ కడిమి శ్రవణ్ కుమార్ జక్కం కాశిహాబంధన విజయకుమార్ కట్టా మురళి నాగిడి రాంబాబు గ్రామస్తులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# వృద్ధుల కళ్ళల్లో ఆనందం తృప్తినిచ్చింది
## రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు




ప్రభాతవార్త.... పాలకొల్లు: మంగళవారం పాలకొల్లు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు కార్యాలయంలో మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి దుర్మార్గపు ఆలోచనతో రాజకీయ లబ్ది పొందాలనే ఉద్దేశంతోనే నాడు పెన్షన్ల కోసం మండుటెండలో వడగాల్పుల్లో వృద్ధులను తిప్పి 34 మంది మరణాలకు బాధ్యుడు అయ్యాడని అన్నారు. ఒక్క రోజులోనే సచివాలయ ఉద్యోగులు నేరుగా ఇళ్లకు వెళ్లి సామాజిక పెన్షన్ల పంపిణీ పూర్తి చేసే వ్యవస్థ మనకు ఉందని, రాష్ట్రంలో 95 శాతం జరిగిన తీరును బట్టి తెలుస్తుందని ఇది మన ప్రభుత్వ విజయం మన్నారు. పోలింగుకు ముందు సచివాలయాల వద్ద పెన్షన్ సొమ్ము అందుకునేందుకు వెళ్ళి మండుటెండలు, వడగాల్పులకు తట్టుకోలేక 34 మంది వృద్ధుల మరణాలు ముమ్మాటికి గత ప్రభుత్వ హత్యలని రుజువయ్యాయని అన్నారు. ప్రజలను రక్షించే రాజ ధర్మాన్ని విస్మరించి వృద్ధుల మరణాలకు కారకుడైన జగన్ రాజకీయాల్లో ఉండడానికి అర్హుడు కాదని తెలిపారు. పోలింగుకు ముందు పెన్షన్ల పంపిణీలో వృద్ధులను వేధించి విపక్షాలపై నెట్టేలా రాజకీయ లబ్ది పొందాలని జగన్ కుట్రకు పాల్పడ్డాడని నేడు రుజువయిందన్నారు. సచివాలయ ఉద్యోగుల ద్వారా ఒక్క రోజులోనే పెన్షన్లు పంపిణీ చేయవచ్చని ఆనాడు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ చెప్పిన పట్టించు కోలేదని అన్నారు. ఆనాడు పెన్షన్లు పంపిణీకి మూడు రోజులు తీసుకుంటే నేడు ఒక్కరోజులోనే 95 శాతం పూర్తి చేయడం రాష్ట్ర ప్రభుత్వ విజయం అన్నారు. పెంచిన పెన్షన్ విడతలుగా కాకుండా, హామీ ఇచ్చిన రోజు నుంచే అమలు చేయడంతో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం ఇళ్లల్లో పండుగ కనిపించిందని ప్రజా ప్రతినిధులుగా మాజీవితాలు ధన్యం అయ్యాయని, ఇంతకంటే మాకు ఏమికావాలని అన్నారు. ఒక్క రోజులోనే పెన్షన్ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సొమ్ము పంపిణీ పూర్తి చేసిన అధికార యంత్రాగానికి, ఉద్యోగులందరికీ అభినందనలు తెలిపారు. పెన్షన్ల పంపిణీలో వాలంటీర్లకు బదులుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుని నేరుగా ఇళ్లకు వెళ్లి ఇవ్వాలని ఎన్నికల కమిషనర్ ఆదేశాలు ఇచ్చినా ఆనాడు పట్టించు కోలేదన్నారు. పెన్షన్లు ఒకేసారి పెంపు, మూడు నెలలు ఏరియర్సు కలిపి పేదలందరి ఇండ్ల వద్దనే అందజేయుట వారి కళ్ళల్లో ఎంతో ఆనందం కనపడుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం రాబోయే 25 సంవత్సరాల ఆదాయాన్ని తాకట్టుపెట్టి అప్పు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టేసిందన్నారు. అయినప్పటికీ ఎంతో దూరదృష్టి కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెనకడుగు వేయకుండా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే కాక రాష్ట్రాన్ని అభివృద్ధిపథంకు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధిలో భాగంగా పారిశ్రామికంగా కూడా అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారుని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు పెచ్చెట్టి బాబు, జి.వెంకటేశ్వరరావు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, కోడి విజయ భాస్కర్, బొప్పన హరి కిషోర్, మామిడిశెట్టి పెద్దిరాజు, పాముల రజిని, తదితరులు పాల్గొన్నారు.

# మండవల్లిలో పింఛన్లు పంపిణీ చేసిన కూటమినేతలు



కైకలూరు జూలై 2 (ప్రభాతవార్త): అధికారం చేపట్టిన 15 రోజుల్లోనే ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను మండల కేంద్రమైన మండవల్లి గ్రామంలోని రైల్వే స్టేషన్ రోడ్డు, అగ్రహారంలో ఎన్డీయే కూటమి నేతలు, సచివాలయ సిబ్బందితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షన్ల పెంపు దేశంలోనే చారిత్రాత్మక అధ్యాయమని, సూపర్ సిక్స్ పథకాల్లో మొట్టమొదటి అవ్వతాతలకు, వితంతువులకు, దివ్యాంగులకు పెన్షన్లు పెంచి మాట నిలబెట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ప్రధానమంత్రి నరేంద్రమోడీలకు దక్కిందన్నారు. పంపిణీలో జనసేన నాయకులు బోయిన రాజేష్, సుంకర కనకారావు, టిడిపి నాయకులు యార్లగడ్డ శంకర్, మారగాని మురళీకృష్ణ, గంగనపల్లి నాగరాజు, పందు, తదితరులు పాల్గొన్నారు.

# అతిసారవ్యాధి రాకుండా ముందుజగ్రత్తలు తీసుకొండి : డీఎంహెచ్ ఓ .



అత్తిలి– జులై2 ( ప్రభాత వార్త ):డయేరియా వ్యాధి రాకుండా ఆరోగ్యకేంద్రా ల సిబ్బంది , ఆశా వర్కర్స్ ప్రతి బిడ్డకు 2 ఓఆర్ ఎస్ ప్యాకెట్లు అందచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డి. మహేశ్వరరావు కోరారు. అత్తిలి ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో డయేరియా వ్యాధి పై అవగాహనా సదస్సును నిర్వహించారు. ప్రతి ఒక్కరు కాచి చల్లార్చిన నీటిని త్రాగేలా చూడాలని కోరారు. ఎక్కువ సార్లు నీళ్ల విరేచనాలు , వాంతులు అవుతుంటే ఓఆర్ ఎస్ ప్యాకెట్లు , జింక్ టాబ్లెట్స్ అందచేయాలని కోరారు. వ్యాధి లక్షణాలు ఉంటె ఆరోగ్యకేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. పిహెచ్సి వైద్యులు కె. నాగరాజు , సిహెచ్ ఓ ప్రమీలాదేవి , ఆరోగ్య సిబ్బంది , ఆశా వర్కర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామం లోని రక్షిత నీటి పధకాల క్లోరినేషన్ ను జిల్లా అధికారి పరిశీలించారు.

# చిన్న వెంకన్న సేవలో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : రాష్ట్ర దేవాలయాల్లో ప్రముఖ దేవాలయమైన వెంకటేశ్వర స్వామి ఆలయానికి కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మంగళవారం ఉదయం ఆలయానికి విచ్చేశారు. ఆయనకు ఆలయ అధికారులు పండితులు తూర్పు వైపు గోపురం వద్ద స్వాగతం పలుకుగా ప్రదక్షిణలు అనంతరం బంగారు వాటిన ప్రవేశించి స్వామివారిని అలివేలుమంగా పద్మావతి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖమండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలను సమర్పించారు. ఆలయ ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు స్వామివారి జ్ఞాపికను అందించారు. ఆయిన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం ఎన్టీఆర్ పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని సక్రమంగా అన్ని గ్రామాలలో నిర్వహించారని రాష్ట్రం మొత్తం ప్రతి పేదవాడు ఇంట్లో ఒక పండుగ వాతావరణాన్ని చూసామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభివృద్ధికి సంక్షేమానికి పెద్దపీట వేశారని ఆయన అన్నారు. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కూరాకుల బుజ్జి, ఇమ్మడి రత్నాజీ,గువ్వల మావుళ్ళ రావు,రేవూరి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** చింతలపూడి గ్రామ వెలమ పేటకు చెందిన పూడి అమ్మాజీ తన కుమారుడు ఇంటికెళ్ళగా అక్కడ ఆమెకు ఆరోగ్య పరిస్థితి బాగుండక లేవలేని స్థితిలో ఉంది. ఈ విసయం తెలుసుకున్న చింతలపూడి ఎమ్మెల్యే రోషన్‌కుమార్ సచివాలయ సిబ్బందిని ఆమె ఉంటున్న ఉంగుటూరు గ్రామానికి పంపించి అమ్మాజీకి పింఛన్ అందించారు. సుమారు వంద కిలో మీటర్ల దూరం వచ్చి వృద్ధాప్య పింఛన్ అందజేయడంతో ఆ కుటుంబం ఆనందాన్ని వ్యక్తం చేసి, ఎమ్మెల్యే రోషన్‌కుమార్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఇంత దూరం ప్రయాణించి పింఛన్ అందించిన సచివాలయ వీఆర్యే మోషేను ఎమ్మెల్యే రోషన్‌కుమార్ అభినందించారు.

# ఖరీఫ్ పంట కు నీటి ఆటంకం లేకుండా చూడాలి :కలెక్టర్ నాగరాణి



భీమవరం జూలై 2 ప్రభాతవార్త :ఖరీఫ్ పంట సాగులో నీటిపారుదలకు ఆటంకం లేని విధంగా అవసరమైన పనులను వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నాగరాణి జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరము నందు జిల్లా కలెక్టర్ సి.నాగరాణి జిల్లా జాయింట్ కలెక్టర్ సి.వి ప్రవీణ్ ఆదిత్యతో కలిసి సాగునీటి పనులపై జన వనరుల శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నాగరాణి మాట్లాడుతూ ఖరీఫ్ సాగుకు శివారు భూములకు సైతం సాగు నీటి ఎద్దడి ఏర్పడకుండా అవసరమైన పనులను వెంటనే చేపట్టాలన్నారు. ముఖ్యంగా కాలువల్లో, డ్రైయిన్స్ లో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా గుర్రపు డెక్క, కిక్కిస తొలగింపు వంటి అత్యవసరమైన పనులను మొదటి దశలో చేపట్టాలన్నారు. ఇప్పటికే వీడ్ రిమూవల్ కొరకు ఓ అండ్ ఎం కింద పనులు మంజూరయ్యాయని, త్వరితగతిన టెండర్లు పూర్తిచేసి పనులను ప్రారంభించాలన్నారు. తొలగించిన చెత్తను గట్ల మీద వేయకుండా దూరంగా తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ముఖ్యమైన పనులను నవంబర్ లో చేపట్టేలా ప్రతిపాదలను సిద్ధం చేయాలని సూచించారు. తాడేపల్లిగూడెం, తణుకు, ఉండి, నరసాపురం సబ్ డివిజన్ ల పరిధిలో లాకులు కొత్తవి అమరచడం, కొన్ని రిపేర్లు చేయడం వంటి 49 పనులకు సంబంధించి రూ.5.79 కోట్లకు ఓ అండ్ ఎం కింద నిధుల మంజూరుకు ప్రతిపాదనలను పంపడం జరిగిందని జలవనుల శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అలాగే తాడేపల్లిగూడెం సబ్ డివిజన్ పరిధిలో ఓ అండ్ ఎం కింద 49 పనులు తూడు తొలగింపకు మంజూరయ్యాయని జూలై 4న టెండర్లుకు చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. కాలువల్లో పూడికతీతకు సంబంధించి 20 పనులు మంజూరయ్యాయని కెనాల్స్ ఈఈ దక్షిణామూర్తి తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నీటిపారుదలకు ఆటంకంగా ఉన్న ప్రదేశాలను తొలుత గుర్తించి కిక్కిస, గుర్రపు డెక్క తొలగింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏ పని చేపట్టిన సంబంధిత ప్రాంతాల్లోని రైతులకు ముందుగా తెలియజేసి, వారి సమక్షంలో పనులు చేపట్టాలని జల వనరుల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పనుల నాణ్యత ఎట్టి పరిస్థితుల్లో తగ్గకూడదని, ఖర్చు చేసే ప్రతి పైసా పూర్తిగా సద్వినియోగం అయ్యేలా పనులను పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య, జిల్లా జల వనరుల శాఖ అధికారి ఎంవివి కిషోర్, కెనాల్స్ ఇ.ఇ ఎం.దక్షిణామూర్తి, గోదావరి హెడ్ వాటర్ వర్క్స్ మరియు రిజర్వ్ కన్జర్వేటర్ ఇ.ఇ ఆర్ కాశీ విశ్వేశ్వరరావు, డిఇలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తా: భీమవరం ఎమ్మెల్యే పులపర్తి



వీరవాసరం, ప్రభాతవార్త, జూలై 2: భీమవరం నియ్యోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ తన మ్నెదటి ప్రాధాన్యత త్రాగునీరు, తరువాత రహదారుల నిర్మాణానికి అని అన్నారు. గ్రామాల అభివృద్ధి జరిగితేనే దేశం అభివృద్ధి సాధిస్తుందన్నారు. పంచాయతీ అభివృద్ధికి గాను నిధులు కేటాయిస్తామని పార్టీలకు అతీతంగా కక్షలు, కార్పణ్యాలకు తావు లేకుండా సర్పంచులు, ఎంపీటీసీలు పూర్తి సహకారం అందించాలన్నారు. భీమవరం నియోజవర్గానికి ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పూర్తి సహకారం అందిస్తానని తనకు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఇళ్ల స్థలాలు నివాసయోగ్యానికి అనుకూలంగానూ మరియు గ్రామాలకు దగ్గరగాను ఉన్నవో లేవో చూసి తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. పంచాయతీలో కార్యదర్శుల కొరత లేకుండా చూడాలని ఎంపీడీవోకు సూచించారు కార్యదర్శులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని లేకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ 5సంవత్సరాలలో మండలంలోని 23 గ్రామాలలో అన్ని వీధులకు పూర్తిస్థాయి రహదారులను ఏర్పాటు చేస్తానని అదేవిధంగా డ్రైన్లు ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అన్ని పార్టీ లతో కలిపి వెళ్లండి. 15వ ఆర్థిక సంఘం నిధులు నేరుగా పంచాయతీలకే కేటాయించి వాటికి ఎన్ఆర్ఈజీఎస్ నుండి మ్యాచింగ్ ఫండ్ 50% జతపరిచి అభివృద్ధి పనులు జరిగేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాలు పచ్చదనం, పరిశుభ్రతతో ఉండేలా అన్ని విధాలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఓహెచ్ఆర్ నిర్మాణం కు పంచాయతీలు తీర్మానం చేసి స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే రామాంజనేయులు ఆదేశించారు. అధికారులు తమ విధుల్లో అలసత్వం వహిస్తే తగదని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. జడ్పిటిసి గుండా జయప్రకాష్ నాయుడు మాట్లాడుతూ పార్టీలకతీతంగా అందరూ కలిసి గ్రామాలను అభివృద్ధి చేయాలని దీనికి సర్పంచ్ లు, ఎంపిటీసిలు తోడ్పాటు అందించాలన్నారు. దుర్గా భవాని మాట్లాడుతూ మండల అభివృద్ధికి అన్ని విధాలా పాటుపడతానని అన్నారు. ముందుగా ఎమ్మెల్యే ఎంపీడీవో కార్యాలయం వద్ద కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెంతో మంత్రి దుర్గేష్‌కు ఆత్మీయ అనుబంధం



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో రాష్ట్ర మంత్రిగా పదవిని స్వీకరించిన కందుల దుర్గేష్‌కు ఏలూరు జిల్లాలోని జంగారెడ్డిగూడెంతో ఎంతో అనుబంధం ఉంది. వీరి తాత డాక్టర్ మేడా రంగప్రసాద్. ఈయన జంగారెడ్డిగూడెంలో ప్రభుత్వాసుపత్రిని ఏర్పాటు చేయించి, అందులో వైద్యునిగా ప్రజలకు వైద్యసేవలందిస్తూ పేరొందారు. ఈయనకు ఇరువురు కుమారులు. మేడా వెంకటభోజరత్నం (కృష్ణ)ను డాక్టర్ కృష్ణ అంటారు. ఈయనకు ఇరువురు కుమారులు కలరు. పెద్ద కుమారుడు గురుదత్తప్రసాద్, రెండవ కుమారుడు కందుల దుర్గేష్. చిన్నతనంలోనే రాజమహేంద్రవరం వాస్తవ్యులు కందుల సోమేశ్వరరావు దంపతులకు తండ్రి కృష్ణ దత్తత ఇచ్చారు. కృష్ణకు రాజమహేంద్రవరం పట్టణ ప్రముకులు, మాజీ ఎమ్మెల్యే పోతుల వీరభద్రరావు స్వయాన మామ. కందులు దుర్గేష్‌కు వీరభద్రరావు తాత అవుతారు. కందుల దుర్గేష్‌కు ఇద్దరు తాతలు కలరు. ఒకరు మేడా రంగాప్రసాద్, అయితే మరొకరు పోతుల వీరభద్రరావు. దుర్గేష్ ఎంఏ ఎకనామిక్స్‌లో ఉత్తీర్ణులయ్యారు. మంచి వాగ్ధాటి కలిగి నాయకునిగా పేరొందారు. దుర్గేష్ 2007–13 మధ్య ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2014 ఎన్నికల్లో రాజమహేంద్రవరం లోక్ సభ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2016 డిసెంబరు 12న వైసీపీలో చేరారు. 2018 ఆగస్టు 30న జనసేనలో చేరారు. 2024 ఎన్నికల్లో నిడదవోలు నుంచి పోటీ చేసి గెలిపి మంత్రి పదవి దక్కించుకున్నారు. ఈయన భార్య ఉషారాణి ఎన్నికల నోటిఫికేషన్ ముందు, తల్లి నామినేషన్ వేసిన రోజున మృతి చెందారు. కుమారుడు డాక్టర్ కృష్ణతేజ, కుమార్తె శ్రీరంగప్రియ. మంత్రి కందుల దుర్గేష్‌కు జంగారెడ్డిగూడెంలో ఆయన పేరుపై ఇళ్లస్థలాలు పొలాలు ఉన్నాయి. అప్పుడప్పుడు జంగారెడ్డిగూడెం వచ్చి వెళుతూ ఉంటారు. చిన్నతనంలో ఇక్కడే చదువుకున్నారని తెలుస్తోంది. 2022వ సంవత్సరం నవంబరు 20న జంగారెడ్డిగూడెం మెట్ట ప్రాంత కాపు సేవా సమితి ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీకృష్ణదేవరాయుల విగ్రహావిష్కరణలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన కాపు వన సమారాధనలో కూడా పాల్గొని ఈ ప్రాంతవాసులను కలుసుకున్నారు. వీరి తాత డాక్టర్ మేడా రంగప్రసాద్ జంగారెడ్డి ఎంబీ. సోషల్ క్లబ్‌ను నెలకొల్పి ప్రప్రథమంగా క్లబ్‌కు అధ్యక్షులుగా సేవలందించారు. డాక్టర్ మేడా రంగప్రసాద్ సేవలకు గుర్తుగా ఎంబి సోషల్ క్లబ్ ఆవరణలో ఆయన విగ్రహాన్ని మహాత్మాగాంధీ, జవహర్ లాల్ నెహ్రూ విగ్రహాల పక్కన ఎంబి సోషల్ క్లబ్ వారు ఏర్పాటు చేశారు. అదే విధంగా ఆయన చిత్రపటాన్ని ఎంబి సోషల్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ జనసేన పార్టీలో రాజకీయ వ్యవహారాల కమిటి మెంబర్‌గా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పార్టీ జిల్లా ప్రెసిడెంట్‌గా పార్టీలో పదవులు పొందారు. త్వరలోనే రాష్ట్ర మంత్రి దుర్గేష్‌ను జంగారెడ్డిగూడెం తీసుకొచ్చి అభినందన సభ, సత్కార కార్యక్రమాలు చేయడానికి ఎంబి సోషల్ క్లబ్ వారు ఆయన మిత్రులు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర మంత్రి దుర్గేష్ పర్యాటక శాఖ మంత్రిగా ఎర్ర కాలువ జలాశయాన్ని, ఏజెన్సీ తల్లి గుబ్బల మంగమ్మ వారి ఆలయం వద్ద పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తారనే ఆశాభావంతో ఉన్నారు. రాష్ట్ర మంత్రి దుర్గేష్ తన తాత డాక్టర్ రంగప్రసాద్ గ్రామమైన జంగారెడ్డిగూడెంకు మంత్రిగా ఎప్పుడ రానున్నారో ? ఆయన అభిమానులు,మిత్రులు, సహచరులు, ఎన్డీయే కూటమి నాయకులు ఎదురు చూస్తున్నారు.

# హమాలీలకు పనిభద్రతతో సమగ్ర చట్టం చేయాలి



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** హమాలీలకు పని భద్రతతో ఉన్న సమగ్ర చట్టం చేయాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు కేవి.రమణ కోరారు. స్థానిక ప్రభుత్వ టింబర్ డిపో వద్ద మంగళవారం జరిగిన హమాలీల జనరల్ బాడీ సమావేశంలో కేవి.రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది మంది హమాలీ రంగంలో పనిచేస్తున్నారని, కలప, సిమ్మెంట్, ఐరన్, కూరగాయలు, ఎరువులు, బియ్యం తదితర రకాల సరుకులను ఎగుమతి, దిగుమతులు చేస్తూ జీవిస్తున్న వారికి ఎటువంటి చట్టబద్ధ సౌకర్యాలు లేవని విమర్శించారు. ఎన్నికలకు ముందు టీడీపీ జాతీయ నాయకులు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారం హమాలీలకు సమగ్ర చట్టం తేవాలని డిమాండ్ చేశారు. హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. సమావేశంలో యడ్లపల్లి బుజ్జియ్య, వై.సుబ్బారావు, పింగళ నా గేశ్వరరావు,మనెల్లి మహిమా రావ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రుల్లో పెన్షన్‌దారులకు పెన్షన్లు అందజేత



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం పట్టణ టీడీపీ అధ్యక్షుడురావూరి కృష్ణ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మంగళవారం తన సొంత కారునిచ్చి రాజమహేంద్రవరం కిమ్స్ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న అగస్తికుల కుమారికి పెన్షన్ అందించారు. 21వ వార్డు వెల్ఫేర్ సెక్రటరీ గరికపాటి రవి ద్వారా కాకినాడలోని సేఫ్ ఆసుపత్రిలో ఉన్న కంచర్ల సుబ్బలక్ష్మికి 9వ వార్డు వెల్ఫేర్ సెక్రటరీ రాయలవరపు యుగేశ్వర్ ద్వారా పెన్షన్లు అందించారు. ఈ పెన్షన్‌దారులు ఎమ్మెల్యే రోషన్‌కుమార్‌కు రావూరి కృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ నాయకులు గుళ్లపూడి రమేష్ పాల్గొన్నారు.

## బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు నామినేటెడ్ పదవుల్లో ప్రాముఖ్యత కల్పించాలి



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధ్యానతనివ్వాలని రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌బాబును పూర్వపు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ షేక్ ముస్తఫా కోరారు. ఉండవల్లిలోని లోకేష్ నివాసంలో ఆయనను మంగళవారం ముస్తఫా మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావడానికి లోకేష్ నిర్వహించిన యువగళం పాదయాత్ర కారణమని తెలిపి అభినందించారు. లోకేష్‌బాబు నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో బడుగు, బలహీనవర్గాల వారికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని భరోసానిచ్చినట్లు ముస్తఫా తెలిపారు.

# ప్రతి పుస్తకం .. మీ జీవితానికి వెలుగు



భీమవరం జులై 2 ప్రభాతవార్త :ప్రతి పుస్తకం .. మీ జీవితానికి వెలుగు అని, సంపూర్ణ విద్యతోనే సమాజ ప్రగతి అని భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు సతీమణి సత్యవాణి అన్నారు. ఎమ్మెల్యే అంజిబాబు నివాసం వద్ద ఇన్నర్ వీల్ క్లబ్, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో కేజీఆర్ఎల్ జూనియర్ కళాశాల విద్యార్థులకు పుస్తకాలను అందించారు. సత్యవాణి మాట్లాడుతూ దాతలందిస్తున్న సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని, ఎమ్మెల్యేగా అంజిబాబు గెలుపొందిన తరువాత అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే అంజిబాబు పిలుపు మేరకు అందించిన పుస్తకాలను నేడు ప్రతి కళాశాలకు అందించడం గొప్ప విశేషమని అన్నారు. సుమారు 2 వేల పుస్తకాలను అందిస్తున్నారని, వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షులు గంధం రమాదేవి, శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, నరహరిశెట్టి కృష్ణ మాట్లాడుతూ సామాజిక స్ఫూర్తితో ఎమ్మెల్యే అంజిబాబు పిలుపు మేరకు అభిమానులు అందించిన సుమారు 2 వేల పుస్తకాలను వివిధ కళాశాలలో పంపిణీ చేయడానికి కార్యాచరణ చేసుకున్నామని, ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సతీమణి సత్యవాణి శ్రీకారం చుట్టారని అన్నారు. అనంతరం కేజీఆర్ఎల్ జూనియర్ కళాశాల విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ కార్యదర్శి గంధం శ్రీదేవి, కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్ రావు, కొండ్రు శ్రీనివాస్, పులపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

# విప్లవ వీరుల ఘట్టాలు చరిత్రలో నిలిచిపోతాయి .. చిలుకూరి



భీమవరం జులై 2 ప్రభాతవార్త : సహస గాధలను భావితరాలకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని, స్వాతంత్ర్య ఉద్యమంలోని ఘట్టాలు బ్రిటిష్ వారిని సైతం ఆశ్చర్య పరిచిందని యూత్ హాస్టల్స్ అధ్యక్షులు, ఎంఎంసి మాజీ చైర్మన్ చిలుకూరి నరసింహరాజు అన్నారు. విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాల్లో భాగంగా శ్రీవిజ్ఞానవేదిక, అల్లూరి సీతారామరాజు యువజన సంఘం సమాఖ్య ఆధ్వర్యంలో చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులతో ర్యాలీ, దేశ భక్తి ప్రతిజ్ఞ, పోటీలను నిర్వహించారు. నరసింహరాజు మాట్లాడుతూ మన ప్రాంతంలో 125 అడుగుల అల్లూరి విగ్రహాన్ని అప్పట్లో ప్రధాని మోది ప్రారంభించడం గొప్ప విశేషమని అన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ నడింపల్లి కృష్ణంరాజు, సమాఖ్య జిల్లా అధ్యక్షులు కంతేటి వెంకటరాజు మాట్లాడుతూ విప్లవ వీరులు అతి తక్కువ కాలంలో మృతి చెందడం దురదృష్టకరమని, వారి చరిత్ర మాత్రం చిరస్మరణీయంగా నిలుస్తున్నాయని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ జేవిఎల్ బి, పిఎస్ఎం, డిఎన్నార్, ఎస్ సీహెచ్ బిఆర్ హైస్కూల్లో విద్యార్థులకు అల్లూరి ఆశయాలు నెరవేరుద్దాం .. అనే అంశంపై వ్యాస రచన పోటీలను నిర్వహించామని, గెలుపొందిన వారికి 4న జరిగే ముగింపు వేడుకల్లో బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పట్టణ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ, కలిదిండి ప్రసాద్ రాజు, స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# టీడీపీ నాయకులచే నోట్ పుస్తకాలు పంపిణీ .



అత్తిలి – జులై 2( ప్రభాత వార్త ):తణుకు నియోజకవర్గ టి.డి.పి ఎమ్మెల్యే గా ఆరిమిల్లి రాధా కృష్ణ గెలిచిన సందర్భంగా తణుకు 13వ వార్డ్ ఇంచార్జ్ పచ్చిపాల మృత్యుఒ జయరావు ఇరగవరం రోడ్డులోని మున్సిపల్ నెంబర్ 3 అంబేద్కర్ స్కూల్ లోని విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. .ఈ కార్య క్రమంలో ముఖ్య అథితులుగా ఆరిమిల్లి తనయుడు నిఖిల్ ,పరిమి మల్లిఖార్జున పాల్గొని విద్యార్థులకు నోట్ బుక్స్ అందచేసారు .విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని కోరారు .జయరావు తన సంపాదనలొ 5 శాతం సేవ కార్యక్రమాలకు ఖర్చు చేయడం చాల మంచి లక్షణం అని నిఖిల్ కొనియాడారు. .ఈ కార్యక్రమంలో టి.డి. పి 12,13 వార్డ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# రక్షిత మంచినీటి ట్యాంకులపై దృష్టి సారించండి

## - వేడుకుంటున్న వివిధ గ్రామాల ప్రజలు



చాట్రాయి, జులై 2, ప్రభాత వార్త : గ్రామాల్లో ఉన్న రక్షిత మంచినీటి పథకాలు సంబంధించిన ట్యాంకులు కనీసం మూడు మాసాలకు ఒక్కసారైనా శుభ్రం చేయించాల్సి ఉండగా గ్రామాల్లో ఆ పరిస్థితి లేకుండా పోయింది. రక్షిత మంచినీటి పథకాలు ట్యాంకుల ద్వారా ప్రజలకు మంచినీటిని అందించాల్సిన అధికారులు పట్టించుకోవటం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో దాదాపుగా అన్ని గ్రామాల్లో ట్యాంకులు ఉన్నప్పటికీ శుభ్రం చేసే కార్యక్రమం మాత్రం జరగటం లేదనే చెప్పాలి. ప్రతి మూడు మాసాలకు ఒకసారి క్లోరినేషన్ చేసి ప్రజలకు తాగునీరు అందించాల్సి ఉండగా పట్టించుకునే నాధుడు కరువయ్యారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో సరైన తాగునీరు అందించకపోవడం వల్ల ప్రజలు రోగాలు బారిన పడాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు. కొన్ని గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకాల ట్యాంకులకు పైకి ఎక్కేందుకు కూడా నిచ్చెనలు లేవని పలువురు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం ప్రతి గ్రామంలో జ్వరాలు, వాంతులు విరోచనాలు ఎక్కువగా ఉండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం తరచూ వర్షాలు పడుతున్నందున రక్షిత మంచినీటి పథకాలపై దృష్టి సారించాలని ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ మండలంలో ఆ పరిస్థితి కానరావడం లేదు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రక్షిత మంచినీటి పథకాల ట్యాంకులపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

# 10,11 తేదీల్లో ఎం. నాగులపల్లిలో రైతు సంఘం జిల్లా స్థాయి శిక్షణా తరగతులు



ద్వారకా తిరుమల ప్రభాతవార్త :ఈనెల 10,11 తేదీలలో మండలంలోని ఎం.నాగులపల్లి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా స్థాయి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ చెప్పారు. ఎం.నాగులపల్లి లో నిర్వహించిన రైతు సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు, ప్రభుత్వాల విధానాలు, ప్రభుత్వాలు అమలు చేస్తున్న వ్యవసాయ పథకాలు తదితర అంశాలపై రైతు సంఘం రాష్ట్ర నాయకులు పాల్గొని మాట్లాడతారని చెప్పారు. జిల్లాలో అన్ని మండలాల నుండి ఎంపిక చేసిన రైతు ప్రతినిధులు హాజరు కానున్నారని తెలిపారు.ఎం. నాగులపల్లి లోని రైతు ఉత్పత్తిదారుల సంఘం సంఘం హాల్లో జరుగుతున్న ఈ రైతు శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని కోరారు. దొండ పందిళ్ళ సబ్సిడీ బకాయిలు చెల్లించాలి.. దొండ పందిళ్లకు ఇవ్వాల్సిన సబ్సిడీ బకాయిలు గత ప్రభుత్వం చెల్లించలేదని వాటి నిధులు విడుదల చేసి రైతులకు అందించాలని కోరారు. గత ఐదు సంవత్సరాలుగా దొండ పందిళ్ళ సబ్సిడీ బకాయిల కోసం రైతులు అనేక ఆందోళనలు చేశారని చేశారని, అంతకుముందు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అమలు చేసిన ఈ పథకం లో సబ్సిడీ బకాయిల నిధులు వైసిపి ప్రభుత్వం విడుదల చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి దొండ పందిళ్ళ సబ్సిడీ బకాయిలు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల అధ్యక్షులు బోయపాటి సత్యనారాయణ, మండల కార్యదర్శి కట్టా భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# పొదిల శ్రీరామకృష్ణ (పి.ఎస్.ఆర్)ను అభినందిస్తున్న ఎం.ఈ.ఓ.లు రవీంద్ర, కనకరాజు



కాళ్ల జూలై 2, (ప్రభాతవార్త) : కాళ్ళ మండల సీనియర్ ఎస్జీటీగా, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయునిగా విద్యారంగానికి ఎనలేని సేవ చేసి పదవీ విరమణ చేసిన పొదిల శ్రీరామకృష్ణ (పి.ఎస్.ఆర్) అభినందనీయులని ఎంఈఓలు ఏ. రవీంద్ర, పి. కనకరాజులు తెలిపారు. మండలంలోని ఏలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పి.ఎస్.ఆర్. పదవీ విరమణ ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.ఈ.ఓ. రవీంద్ర మాట్లాడుతూ ఉపాధ్యాయుడు రామకృష్ణ విద్యార్థులకే కాక, ఉపాధ్యాయులందరికీ పలువిషయాల్లో సలహాలు సూచనలు ఇస్తు అందరి మనసుల్లో పి.ఎస్.ఆర్ గా గుర్తింపు పొందారన్నారు. ఎంఈఓ కనకరాజు మాట్లాడుతూ పి.ఎస్.ఆర్. యు.టి.ఎఫ్ నాయకులుగా, కాళ్ళ మండల యు.టి.ఎఫ్ మూల స్తంభాలలో ఒకరుగా, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఉపాధ్యాయుల పనులు సకాలంలో పూర్తి అవుటకు విశేష కృషి చేసి, ఎస్జీటీగా,ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయునిగా విద్యారంగానికి ఎనలేని సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సభ్యులు ఉపాధ్యాయులు, సీ.ఆర్పీ.లు. డేటా ఎంట్రీ ఆపరేటర్లు. పి.ఎస్.ఆర్. బంధువులు స్నేహితులు పాల్గొన్నారు. పి.ఎస్.ఆర్. దంపతులను వేద పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు.

# వృద్ధులను వికలాంగుల కళ్ళలో ఆనందం చూసి చలించిపోయా

## - మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ



పోడూరు, జులై 01,ప్రభాత వార్త : వృద్ధులు దివ్యాంగులు కళ్ళల్లో ఆనందం చూసి మనసు చల్లించిందని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పోడూరు మండలం గుమ్మలూరు, పోడూరు, కవిటం గ్రామాల్లో పెన్షన్ పెంపు సంబరాల్లో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా 3000 పెన్షన్లు 4000 పెంచి ఏప్రియల్, మే,జూన్, మండుటెండల్లో వృద్ధులు దివ్యాంగులు పడుతున్న బాధలను చూసి 3000 రూపాయలు కలిపి 7000 జులై పెన్షన్ గా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. వికలాంగులకు 3000 ఉన్న పింఛన్ 6000 కి పెంచడం జరిగిందని సంపూర్ణ వికలాంగులకు 15000 పెన్షన్ బట్వాడా చేయడం జరుగుతుందన్నారు. గత పాలకులు కక్ష కార్పన్యాలతో సంక్షేమ పథకాలు కోతలు విధించారని చంద్రబాబు నేతృత్వంలో ఉన్న ప్రభుత్వం పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. గత ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం సూపర్ సెక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను గేలి చేసిందని దీంతో అమాయక ప్రజలు 40% ఓట్లు వేశారని అన్నారు. 151 సీట్లు గొప్పలు చెప్పుకునే వైసిపి ప్రభుత్వం అటు ఇటు ఒకటిలో ఉంచి 11 సీట్లకే పరిమితం అయింది అన్నారు. అరాచక వికృత శాష్టలతో పాలన సాగిస్తే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. నియోజకవర్గ ప్రజలు చూపించిన ఆదరభిమానాలకు సర్వదా రుణపడి ఉంటానని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. రానున్న రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలు లో ఆచంట నియోజకవర్గం అగ్రగామిగా నిలిచేలా పాటుపడతానని పితాని సత్యనారాయణ హామీ ఇచ్చారు. ప్రతిపక్ష పార్టీలను గౌరవించలేని దుర్మార్గుడు గతంలో ఇక్కడ శాసనసభ్యుడిగా ఉన్నాడని తెలుగుదేశం ప్రతినిధులను గౌరవించడం తెలియని వ్యక్తి అని అన్నారు. పార్టీకి చెందిన ప్రజాప్రతినిదైన ప్రజా ప్రభుత్వంలో గౌరవించడం మా నైజం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆచంట నియోజకవర్గం పరిశీలికులు రుద్రరాజు వెంకట రామరాజు, బిజెపి నాయకురాలు కడలి అనంతలక్ష్మి, టిడిపి,జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# 'డబుల్ చిన్'కు చెక్ పెట్టేద్దాం !

అందం విషయంలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. కొన్ని చిన్న చిన్న సమస్యలు ముఖాకృతిని దెబ్బతీస్తుంటాయి. డబుల్ చిన్ కూడా అలాంటిదే! గడ్డం దగ్గర కొవ్వులు పేరుకుపోవడం వల్ల అదనపు లేయర్‌లా కనిపిస్తుంటుంది. ఈ సమస్యతో నలుగురిలోకి వెళ్లడానికి ఇబ్బంది పడుతుంటారు కొందరమ్మాయిలు. అయితే కొన్ని ఇంటి చిట్కాలు పాటిస్తూ డబుల్ చిన్‌ను సులభంగా తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి.

**ఎందుకిలా?...** డబుల్‌చిన్ రావడానికి ముఖ్యంగా 3 కారణాలున్నాయని చెబుతున్నారు నిపుణులు.

- అధిక బరువు-ఆకస్మాత్తుగా బరువు పెరగడం లేదా తగ్గడం వల్ల ఈ సమస్య వస్తుంది. బరువు పెరిగినప్పుడు గడ్డం దగ్గర కొవ్వులు పేరుకుపోవడం, తగ్గినప్పుడు అక్కడి చర్మం వదులుగా మారడమే ఇందుకు కారణం.
- వంశపారంపర్యంగా డబుల్ చిన్ రావడానికి జన్యుపరమైన కారణాలూ ఉన్నాయంటున్నారు నిపుణులు.
- వయసు పైబడడం-వయసు పెరుగుతున్న కొద్దీ ముఖ కండరాలు దృఢత్వాన్ని కోల్పోవడం, తద్వారా గడ్డం కింద కొవ్వు పేరుకుపోవడం, అక్కడి చర్మం వదులువడం వల్ల కూడా డబుల్ చిన్ వస్తుందట!

**ఇంటి చిట్కాలతో ఉపశమనం!..** బాగా నమలండి..!: డబుల్ చిన్ సమస్యతో బాధపడే వారు ఆహారాన్ని బాగా నమిలి మింగాలి. ఇలా చేయడం వల్ల ముఖ కండరాలకు వ్యాయామం అంది పటిష్టంగా తయారవుతాయి. దీనివల్ల అదనపు కొవ్వులు పేరుకుపోకుండా చక్కటి ముఖాకృతిని సొంతం చేసుకోవచ్చు. అలాగే మార్కెట్లో లభించే షుగర్ ఫ్రీ చూయింగ్ గమ్స్ నమలడం కూడా మంచిదే తద్వారా దవడల దగ్గర పేరుకున్న కొవ్వు సులభంగా కరుగుతుంది.

**తెల్లసొనతో..** రెండు గుడ్లలోని తెల్లసొన, ఒక టేబుల్‌స్పూన్ పాలు, కొద్దిగా తేనె-నిమ్మరసం.. ఇవన్నీ బాగా కలిపి ఈ మిశ్రాన్ని డబుల్ చిన్ ఉన్న చోట ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. అలా 30 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. తెల్లసొన చర్మాన్ని బిగుతుగా మారుస్తుంది. ఇలా తరచూ చేయడం వల్ల డబుల్ చిన్ క్రమంగా తగ్గుముఖం పడుతుంది. గుడ్డు వాసన నచ్చని వారు ఈ మిశ్రమంలో కొన్ని చుక్కల ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్ కూడా కలుపుకోవచ్చు.

**గ్రీన్ టీ.....** గ్రీన్ టీ శరీరంలోని జీవక్రియలను వేగవంతం చేస్తుంది. చెడు కొవ్వును కరిగిస్తుంది. కాబట్టి కాఫీ, టీలకు బదులుగా గ్రీన్ టీని డైట్‌లో చేర్చుకుంటే డబుల్ చిన్‌ను క్రమంగా తగ్గించుకోవచ్చు.

**విటమిన్ 'ఇ'....** మనం రోజూ తీసుకునే ఆహారంలో విటమిన్ 'ఇ' ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. బ్రౌన్ రైస్, ఆకుకూరలు, పాల ఉత్పత్తులు, స్వీట్ కార్న్, యాపిల్, సోయా బీన్స్, పప్పు దినుసులు.. ఇలాంటి వాటిల్లో విటమిన్ 'ఇ' ఎక్కువగా లభిస్తుంది. కాబట్టి వీటిని తప్పకుండా ఆహారంలో చేర్చుకోవాలి.

**నీళ్లు ఎక్కువగా ...** రోజుకు కనీసం 8 నుంచి 10 గ్లాసుల నీళ్లు తాగడం వల్ల శరీరంలో ఉండే కొవ్వుతో



పాటు దావడ, గడ్డం కింద పేరుకున్న అనవసర కొవ్వులు కూడా కరిగిపోతాయి. అలాగే నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్ల కూడా ఆహారంలో చేర్చుకోవాలి.

**ఈ వ్యాయామాలతో...** 1. ఎక్కువగా నవ్వడం, మాట్లాడటం వల్ల కూడా ముఖ కండరాలకు చక్కని వ్యాయామం అందుతుంది. తద్వారా డబుల్ చిన్‌నూ తగ్గించరకోవచ్చు.
2. మెడ గుండ్రంగా, నెమ్మదిగా కొద్ది సమయం పాటు తిప్పడం, పైకి-కిందకు కదిలించడం.. వంటి చిన్న చిన్న వ్యాయామాలు చేసినా ఫలితం ఉంటుంది. 3. అలాగే క్యాలరీలు, కొవ్వులు లేని ఆహార పదార్థాల్ని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి.

# అక్రమ రవాణాకు వ్యతిరేకంగా..




**ఏడేళ్ల పాప ఆరుబయట ఆడుకుంటూ కనిపించకుండా పోయిందని ఒకరు. స్కూలుకెళ్లిన బాబు ఇంటికి రాలేదని తల్లడిల్లిపోతోన్న తల్లి మరొకరు తమ బిడ్డల జాడ తెలుసు కోమంటూ పల్లవిని ప్రాధేయపడుతుంటారు. వాహనంలో తరలిస్తోన్న పిల్లల్ని చూశామని కొందరు.. చిత్రహింసలకు గురవుతోన్న చిన్నారుల ఆచూకీ చెప్పేవారు ఇంకొందరు. ఆ వివరాలు ఆవిడకే ఎందుకు చెబుతారు?**

ఇంతకీ ఎవరీమె. ఆమె వారినెలా కాపాడుతుంది? పల్లవి ఘోష్ హ్యూమన్ ట్రాఫికింగ్ కార్యకర్త. తప్పిపోయిన పిల్లల ఆచూకీ తెలుసుకోవడం, ప్రభుత్వాధికారుల సాయంతో అక్రమ రవాణాదారుల ఆటకట్టించడం, బయటపడినవారికి కౌన్సెలింగ్ ఇవ్వడం ఆమె దినచర్య. బెంగాల్‌కి చెందిన పల్లవి కుటుంబం అసోంలోని లుమ్‌డింగ్‌లో స్థిరపడింది. అప్పటికి ఆమెకు పదమూడేళ్లు ఉంటాయేమో! సెలవుల్లో మేనమామ ఇంటికెళ్లింది. అప్పుడు చూసిందో సంఘటన. కిడ్నాప్ అయిన కూతురిని వెతుక్కుంటూ ఇల్లిల్లూ వెతుకుతోన్న ఓ తండ్రి వేదన అది. ఆ చిన్న వయసులోనే అది చూసి కదిలిపోయిన పల్లవి. తనవంతుగా ఆ అమ్మాయి జాడ తెలుసుకునే ప్రయత్నం చేసింది.



తను దొరకలేదు కానీ, ఆ ఘటన మాత్రం పల్లవి మనసుపై చెరగని ముద్ర వేసింది. తన కెరియర్ మార్గాన్నే మార్చేసింది. ఉన్నత చదువులకోసం పల్లవి ఢిల్లీ చేరింది. ఇక్కడ డిగ్రీ చేశాక, చెన్నైలో 'జెండర్ ఇష్యూస్' మీద పిజి చేసింది. ఆపై హ్యూమన్ ట్రాఫికింగ్ నిరోధానికి పనిచేసే 'శక్తివాహిని' అనే ఎన్జీవోలో వాలంటీరుగా చేరింది. తరవాత మరికొన్ని సేవా సంస్థల్లోనూ పనిచేసింది. ఈ క్రమంలోనే క్షేత్రస్థాయిలో దారుణ పరిస్థితులెన్నో ఆమెకు కనిపించాయి. ముఖ్యంగా పశ్చిమ్‌బంగ, ఈశాన్య రాష్ట్రాల నుంచి మహిళల్ని ఢిల్లీలో పని మనుషులుగా అమ్మేస్తున్నారని తెలిసి ఆశ్చర్యపోయింది. తరవాత అలాంటి వారినెందరినో గుర్తించి విడిపించింది. ఇక రాజస్థాన్, హరియాణాలది మరో రకమైన పరిస్థితి. బెంగాల్, అసోం, నాగాలాండ్ వంటి రాష్ట్రాల నుంచి మహిళలను ఎత్తుకొచ్చి వయసుతో సంబంధం లేకుండా అక్కడి వాళ్లకిచ్చి పెళ్లిళ్లు చేస్తున్నారు. గ్రామాల్లో ఈ విషయం అందరికీ తెలిసినా ఎవరూ నోరు మెదపరు. అడ్డుకోరు. ఇక్కడి నుంచి వీరిని బయటకు తీసుకు రావడానికి ఎంతో సాహసం చేయాలి అనే పల్లవి శక్తివాహినిలో ఏడేళ్లు పనిచేశాక 2020లో సొంతంగా 'ఇంపాక్ట్ అండ్ డైలాగ్' అనే ఎన్జీవో స్థాపించి అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాటం మొదలుపెట్టింది.

**దాడులెన్నో ఎదుర్కొని...** బందీలుగా మారిన ఆడపిల్లలను ఇళ్లు, వ్యభిచార గృహాల నుంచి విడిపించడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది పల్లవి. కొన్నిసార్లు ఈ ముఠాలు భౌతికదాడులకూ దిగాయి. ఎన్నో సార్లు చావునుంచీ తప్పించుకుంది. ఓ వ్యక్తి కోర్టు హాలులోనే కత్తి చూపించి బెదిరించాడు. 'నిజానికి చాలామంది ట్రాఫికింగ్‌ని అడ్డుకోవడం, దాన్ని ఛేదించడం సాహసోపేతమైనదని నమ్ముతారు. కానీ, దానికంటే బాధితులను గుర్తించే ప్రయాణమే కష్టతరమైంది అనే పల్లవి.. ఇందుకోసం సమస్య తీవ్రంగా ఉన్న ఈశాన్య రాష్ట్రాలతో పాటు మరికొన్ని రాష్ట్రాల్లోనూ అవగాహనా సదస్సులు నిర్వహిస్తోంది. ఊరూరా తిరిగి వివిధ వర్గాల మహిళలు, స్కూలు విద్యార్థినులకు మానవ అక్రమ రవాణా గురించి చెబుతోంది. అలాంటి పరిస్థితులను గుర్తించి స్పందించేలా.. రిక్షావాళ్లను, క్యాబ్ డ్రైవర్లను, ఆటోవాళ్లను చైతన్యపరుస్తోంది. ఎందుకంటే ఆడవాళ్లను ఎత్తుకుపోవాలంటే వీరి ద్వారానే పోవాలి. వీరు ఆపగలిగితే సగం కేసులు ఆగిపోతాయి అని చెబుతోంది.

**కొత్త జీవితాన్నిస్తోంది...** ఆడపిల్లల అక్రమ రవాణాను నిరోధించడం ఒకెత్తయితే వాళ్లని కాపాడి తీసుకొచ్చాక వారికి కొత్త జీవితాలు ఇవ్వడం మరొకెత్తు. సామాజిక దురాచారాలు, పేదరికం, నిరుద్యోగం, వలసలు, నిరక్షరాస్యత వంటి ఎన్నో సమస్యలు ఈ మానవ అక్రమ రవాణాకు దారితీస్తున్నాయి. ఇక, బాదితుల గురించి తెలిసినప్పుడు.. ఐపిసి(ట్రాఫికింగ్) సెక్షన్ 370 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసు బుక్ చేయమని పోలీసు అధికారులను ఒప్పించడం, మిస్సింగ్ కేసుల డేటాను సంపాదించడమూ అంత తేలికేం కాదంటారామె. 'అక్రమ రవాణా నుంచి బయటపడ్డాక కూడా బాధిత మహిళలు సమాజం నుంచి ఎన్నో అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ క్రమంలో కొందరు కుంగుబాటుకి గురై ప్రాణాలూ తీసుకుంటుంటారు. వారికి కౌన్సెలింగ్ ఇచ్చి ఆత్మస్థైర్యాన్ని నింపాలి. నేతపని, ఊలు అల్లడం, కుట్టు పని, కంప్యూటర్ స్కిల్స్, ఇంగ్లిష్ కోర్సులు నేర్పించి.. వారి కాళ్లపై వారు నిలబడేలా చేస్తాం. స్వయం సహాయక బృందాలుగా ఏర్పాటు చేసి సొంతంగా వ్యాపారాలు చేసుకునేందుకు అవసరమైన చేయూతనందిస్తాం. వాళ్ల పిల్లల్ని పాఠశాలలకు పంపిస్తున్నాం. ఇలా ఇప్పటివరకూ పదివేలమందికిపైగా అక్రమరవాణా బాదితులకు అండగా నిలిచాం. ప్రజల్లోనూ మార్పు వస్తే మరింతమందికి సాంత్వన కలిగించొచ్చు అంటోంది పల్లవి.

**చెలి చిట్కా**

మధుమేహానికి నాగముషిచెక్క గంధాన్ని శనగగింజ ప్రమాణం సేవిస్తూంటే రక్తంలో మూత్రంలో చక్కెరవ్యాధి కనిపించదు.

# కిచెన్ కింగ్ మసాల

ఫలానా మసాలాపొడి వల్ల కూరసూపర్‌గా ఉంది లాంటి ప్రకటనలు చూస్తుంటాం కదూ! అలాంటి వాటిల్లో 'కిచెన్ కింగ్ మసాలా' ఒకటి . ఇది బయట కొనేకంటే ఇంట్లోనే చేసుకుంటే మరిత తాజాగా ఉంటుంది. ప్రిజర్వేటివ్స్ ఉండవు కనుక ఆరోగ్యానికీ మంచిది. తెలిగ్గా ఎలా చేయాలంటే.. మినపప్పు, పచ్చి శనగ పప్పు, షాహీ జీరా, ఆవాలు ఒక్కో చెంచా చొప్పున, మెంతులు పావు చెంచా, 3 సోంపు 2 టేబుల్ స్పూన్లు ధనియాలు 3 టేబుల్ స్పూన్లు, ఒకటిన్నర చెంచా జీలకర్రలను సన్న సెగ మీద వేయించాలి. అవి గోధుమ రంగులోకి మారేసరికి మంచి వాసన వస్తుంది. అందులో అంగుళ చొప్పున దాల్చినచెక్క, శొంఠి, మూడు బిర్యానీ ఆకులు, 12 లవంగాలు, 8 యాలకులు, 2 నల్ల యాలకులు (బ్లాక్ కార్డమమ్), ఒక జాపత్రి, ఒక స్టార్ మొగ్గ, అర జాజికాయ, 7 ఎండు మిరప కాయలు, అర టేబుల్‌స్పూన్ గసగసాలు, 2 టేబుల్ స్పూన్ల చొప్పున మిరియాలు, మెంతి ఆకులు పొడి వేసి ఇంకాస్త వేయించాలి. మంచి సువాసన వస్తున్నప్పుడు దించేచాలి. అవి చల్లారాక..చెంచా చొప్పున పసుపు, ఉప్పు, ఆమ్‌చూర్ పొడి జతచేసి గ్రైండ్ చేయాలి. అంతే.. 'కిచెన్ కింగ్ మసాలా' సిద్ధం. దీనినన తడ లేని గాలి చొరబడని డ్బాలో భద్ర చేసుకుంటే టామాటో, బంగాళదుంప లాంటి కూరల దగ్గర నుంచి బిర్యానీ వరకూ ఎందులో వేసినా వారెవా అనిపిస్తుంది.



# లిచీతో ఎన్నో ప్రయోజనాలు

**రోడ్డు పక్క బండ్లపై ఎక్కడ చూసినా లిచీ పండ్లు ఎక్కువగా కనిపిస్తున్నాయి కదూ! ఎరుపు, తెలుపు మేళవింపుతో జెల్లీలా కనిపిస్తూ తెగ నోరూరిస్తాయి. మరి తింటున్నారా? ఎందుకంటే.. ఈపండ్లు మనకి బోలెడు ఆరోగ్య ప్రయోజనాలని అందిస్తాయి.**



- చినుకులు మొదలయ్యాయి. వాటితోపాటే బోలెడు ఇన్‌ఫెక్షన్లూ పలకరిస్తాయి. వాటి బారిన పడొద్దంటే రోగనిరోధకత పెంచుకోవాల్సిందే. లిచీలో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. ఇది ఇమ్యూనిటీని పెంచడంలో సాయపడుతుంది.
- బి విటమిన్లు, ఫ్లావనాయిడ్లు సమృద్ధిగా ఉంటాయి. రక్తకణాల ఉత్పత్తికి ఇవి సాయపడతాయి. అందుకే నెలసరి మొదలైన అమ్మాయిలకు వీటిని తప్పక ఇవ్వమంటారు. ఇంకా మాంగనీస్, మెగ్నీషియం, కాపర్, ఐరన్, ఫోలేట్ వంటి ఖనిజలవణాలకు ఇది మంచి వనరు. పైగా రుచీ బాగుంటుంది. అందుకే ప్రెగ్నెన్సీ సమయంలో తప్పక ఇవ్వాల్సిన పండ్లలో వీటినీ ఒకటిగా చెబుతారు.
- వీటిల్లోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మంలోని ఫ్రీరాడికల్స్‌తో పోరాడి, వృద్ధాప్య ఛాయలు త్వరగా దరిచేరకుండా కాపాడతాయి.
- విటమిన్-సి నల్లమచ్చలు, హైపర్ పిగ్మెంటేషన్‌ని తగ్గిస్తుంది. అందుకే స్కిన్‌కేర్ ఉత్పత్తుల్లోనూ దీనికి చోటిస్తారు. పైపూతల కంటే నేరుగా తీసుకోవడం మరింత మేలు కదా! అందుకే తరచూ ఆహారంలో చేర్చుకోండి. పైగా ఈ పండు బరువు తగ్గించడంలోనూ సాయపడుతుంది.
- ఇది మనసుకి చేసే మేలూ ఎంతో! దీని తీయనైన సువాసన అరోమా థెరపీలా పనిచేస్తుందట. విశ్రాంతి భావన కలిగించి, ఒత్తిడిని దూరం చేస్తుందట. అంటే వీటిని తినడం ద్వారా శరీరానికే కాదు.. మనసుకీ మేలు జరిగేలా చేయొచ్చన్న మాట. అయితే ఎంత నచ్చినా వీటినీ పరిమితం గానే తీసుకోవాలి. రోజుకి 7కి మించకుండా తినాలి.

# పితృత్వ సెలవులు



**ప్రసూతి అంటే అది స్త్రీల బాధ, పిల్లల సంరక్షణ తల్లి బాధ్యత అనుకునే రోజులు కావివి. మారిన పరిస్థితుల దృష్ట్యా డెలివరీ సమయానికి లేబర్ వార్డులో** ఉండటమే కాదు.. పసివాళ్ల సంరక్షణా తమదే అంటున్నారు నేటితరం నాన్నలు. అందుకే వారికీ ప్రసూతి సెలవుల్ని ఇవ్వడానికి ప్రపంచ వ్యాప్తంగా కొన్ని దేశాలు ముందుకు వచ్చాయి. మనదేశంలో సెంట్రల్ సివిల్ సర్వీసెస్ రూల్స్-1972 40(సి) ప్రకారం బిడ్డ జన్మించిన లేదా దత్తత తీసుకున్న ఆరు నెలలలోపు 15 రోజుల పితృత్వ సెలవులు వినియోగించుకునేందుకు పురుషులు అర్హులు. సిక్కింలో మాత్రం ఒక నెల ఈ వెటర్నిటీ లీవ్స్‌ని మంజూరు చేస్తున్నారు. మైక్రోసాఫ్ట్ 6 వారాలు. టిసిఎస్ 15 రోజులు, విప్రో 8 వారాలు, జొమాటో 26 వారాలు, ఇన్ఫోసిస్ 5 రోజులూ ప్రసూతి సెలవుల్నిఇస్తున్నాయి. **2. ఇతర దేశాలల్లో ఎలా..**

- . పెయిడ్ పేరెంట్ లీవ్‌ని ప్రపంచానికి పరిచయం చేసిన దేశం స్వీడన్. 1974 నుంచే ఈ చట్టం అమలులో ఉంది. కానీ 1995 నుంచి మాత్రమే తండ్రులు మూడు నెలలు సెలవు తీసుకోవడం తప్పనిసరి అయ్యింది. వీటినే 'డాడీ మంత్స్'గా పిలుస్తారు.
- ఫిన్లాండ్ తల్లిదండ్రుల్దిరికీ కలిపి పద్నాలుగు నెలల సెలవుని అందిస్తోంది. తల్లిదండ్రుల్దిరూ చెరో ఏడు నెలలు తమ బిడ్డలతో గడపొచ్చు.
- లిథువేనియాలో వందశాతం జీతంతో పెయిడ్ లీవ్‌ని ఏడాది పాటు తీసుకోవచ్చు. మరో రెండేళ్ల సెలవుల్ని పొడిగించుకోవచ్చు. అయితే, అప్పుడు వేతనం 70 శాతం చెల్లిస్తారు.
- జపాన్, దక్షిణ కొరియాలో తండ్రులు సంవత్సరం వరకు షేర్డ్ లీవ్ తీసుకోవచ్చు. మొదటి 6 నెలలకు 67 శాతం జీతం, తదుపరి 6 నెలలకు 50శాతం శాలరీ లభిస్తుంది.
- స్పెయిన్, నెదర్లాండ్స్.. 16 వారాలపాటు పితృత్వ సెలవులతో పాటు ఆ సమయంలో వందశాతం జీతం చెల్లిస్తున్నాయి.

# పిసిఓఎస్ తగ్గాలంటే..

పొట్ట కండరాలు బలపడటానికీ, వెన్నెముక, పిసిఓఎస్ సమస్యలు తగ్గటానికీ, సిస్టులు, ఫైబ్రాయిడ్స్ కరగడానికీ ఉష్ట్రాసనం బాగా పనిచేస్తుంది. ఈ ఆసనం వేయడానికి ముందుగా రెండు కాళ్లను వెనకకు మడిచి కూర్చోవాలి. తరవాత నెమ్మదిగా మోకాళ్ల మీద లేచి కుడిచేత్తో కుడికాలి




మడమని, ఎడమేత్తో ఎడమ కాలిమడమని వెనక్కి వాలుతూ ఫొటోలో చూపిన విధంగా పట్టుకోవచ్చు. మొదటిసారి ప్రయత్నించేవారు పాదాన్ని అందుకోలేక పోతే పాదాన్ని వేళ్లమీద ఆనించి మడమని పట్టుకోవాలి. ఈ ఆసనాన్ని పదిసెకన్లు చొప్పున రోజుకి మూడుసార్లు చేయాలి. నెమ్మదిగా శ్వాస తీసుకుంటే యథాస్థితికి వచ్చి మోకాళ్లపై కూర్చోవాలి. ఈ ఆసనం చేశాక దీని అనుబంధ ఆసనం కూడా చేస్తే మరింత ఫలితం చేకూరుతుంది.

**శశాంకాసనం ...** ఉష్ట్రాసనం వేసిన తరవాత ఈ




శకాంకాసనం చేస్తే శరీరానికి విశ్రాంతి లభిస్తుంది. అందుకే దీన్ని శాంతినిచ్చే ఆసనం అని కూడా అంటారు. ఈ ఆసనం వేయడం వల్ల ఛాతీ, పొట్ట, వెన్నెముక కండరాలకి నూతన శక్తి లభించి హాయిగా ఉంటుంది. మంచి నిద్రపడుతుంది. కోపం అదుపులో ఉంటుంది. ఈ ఆసనం వేయడానికి ముందుగా వజ్రాసనంలో కూర్చోవాలి. నెమ్మదిగా రెండు చేతులనూ పైకి పెట్టి శ్వాస వదులుతూ మెల్లగా వంగి, చేతులను ముందుకు ఫొటోలో చూపిన విధంగా ఉంచాలి. ఈ క్రమంలో నుదుటిభాగం నేలను తాకేలా ఆనించాలి. మొదటిసారి ప్రయత్నించేవారు దిండుసాయంతో చేస్తే ఎటువంటి ఇబ్బంద ఉండదు.

# మహాభారతము



**జనమేజయుడు ఎంతో మంచి రాజు** ' ఓ రాజా నీ తండ్రిని తక్షకుడు చంపాడు. నీవు సర్పయాగాన్ని చేసి తక్షకుడిని, అతని సహచర పాముల నన్నిటినీ సంహరించు అని అతని మంత్రులంతా సలహా ఇచ్చారు. జనమేజయుడు శ్రేష్ఠులను పిలిపించి శాస్త్రంలో చెప్పిన కొలతల ప్రకారం హోమ గుండాలను, యాగశాలను ఏర్పాటు చేసి మంచి ముహూర్తంలో యాగాన్ని ప్రారంభించాడు. సర్పాలన్నీ వచ్చి హోమగుండంలో పడి భస్మ మయ్యాయి. అంతలోనే ఆస్తీకుడు వచ్చి, జనమే జయరాజును, మెప్పించి, ఒప్పించి సర్పయాగాన్ని ఆపేశాడు. అగ్ని గుండంలో పడటానికి సిద్ధంగా వున్న తక్షకుడు యాగం ఆగిపోవటం వల్ల బ్రతికిపోయాడు. ఇది శ్రీ మదాంధ్ర మహాభారతము, ఆది పర్వములో వున్న కథ (పుటలు 29-32- రామకృష్ణమఠ ప్రచురణ). దీని నుంచి మనం ఈనాడు గ్రహించవలసిన ముఖ్య అంశాలెన్నో ఉన్నాయి. మంచి వాడైన రాజు మంత్రులిచ్చిన దుష్ట సలహాలను పాటించ దలిచాడు. తన తండ్రిని చంపినది తక్షకుడైతే ఏ పాపమూ చేయని ఇతర పాములను కూడా చంపమని చెప్పిన మంత్రులను దండించాల్సి ఉంటుంది. కానీ వారి సలహాకు తల ఒగ్గాడు. శ్రేష్ఠులు వాస్తు శాస్త్రం ప్రకారం శుభ ముహూర్తంలో పూజాది కార్యక్రమాలతో యాగాన్ని ప్రారంభించినా ఏ లక్ష్యంతో సర్పయాగాన్ని చేశాడో ఆ లక్ష్యం మాత్రం నెరవేరలేదు. తక్షకుడు మరణించ లేదు. మరి మహాభారత కథ ఏ నీతిని బోధిస్తున్నది? వాస్తు, జ్యోతిష్యం ఇలా మనం పరిగణనలోకి తీసుకోవలసినది? అందులో ఆరితేరిన ప్రవీణులు ఆ శాస్త్రాల్లో చెప్పబడినట్టు ఉత్తములైన ఋత్విక్కులతో యాగాన్ని చేయిస్తే లక్ష్యం నెరవేరలేదే? వ్యాస భగవానుని, భారతేతిహాస హృదయాన్ని మనం పసిగట్టక, సత్సంకల్పానికి కాక, దూరాలోచనలకు ప్రాధాన్యమిస్తే మూర్ఖులమే అవుతాం. దుష్ట సంకల్పంతో చేయబడే యజ్ఞ యాగాదులు కూడా ఫలించవు. భారతం నేర్పే నీతి అదే. అదే విషయాన్ని సహృదయుడైన ఒక వాస్తు పండితుడు రాజుకు ముందే సూచించాడు కూడా తక్షకుడిని చంపాలని యాగం చేస్తే, తక్షకుడుతప్ప అమాయకులంతా చచ్చారు.

**- రాచమడుగు శ్రీనివాసులు.**

ఆధ్యాత్మికం

# కళ్ల ఉపశమనం కోసం..



కళ్లు తగినంత కన్నీటిని ఉత్పత్తి చేయనప్పుడూ, లూబ్రికేషన్ అందనప్పుడూ డ్రై ఐ సిండ్రోమ్‌కు దారితీస్తుంది. దీనివల్ల ఒక్కోసారి కళ్లలో మంట, దురద, ఎర్రబడటం, కాంతిని చూడలేకపోవడం జరుగుతుంది. వీటి నుంచి ఉపశమనం పొందడానికి ఈ కింది చిట్కాలను పాటిస్తే సరి.

**శుభ్రం చేయడం..** కాటన్ వస్త్రాన్ని గోరువెచ్చని నీళ్లలో ముంచి నీటిని పిండాలి. కళ్లపై ఐదు నిమిషాలు ఉంచి, వృత్తా కారంలో కనురెప్పలపై మృదువుగా మర్దనా చేయాలి. ఇలా చేయడం వల్ల కంటిలో ఉండే దుమ్మూధూళీ బయటకు వచ్చేస్తాయి. ఇలా రోజులో కనీసం మూడు సార్లు చేయాలి.

కొబ్బరినూనె.. కళ్ల తేమను కోల్పోకుండా ఇది కాపాడుతుంది. అంతేకాదు ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పొడిబారడం వల్ల వచ్చే ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. కొబ్బరి నూనెలో దూదిని ముంచి మూసి ఉననన కనురెప్పలపై 15 నిమిషాలు ఉంచాలి. ఇలా ఉపశమనపం కలిగేంత వరకూ రోజులో ఎన్నినసార్లైనా చేయవచ్చు.

**కలబంద గుజ్జు :** ఇందులో ఉండే ఆల్కలీన్ గుణాలు కళ్లను తేమపూరితం చేస్తాయి. దీనిలోని మాయిశ్చరైజింగ్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఎరుపు తద్వారా వచ్చే వాపును తగ్గిస్తాయి. ఇందుకుగానూ కలబంద గుజ్జు తీసుకుని కంటి చుట్టూ సున్నితంగా మర్దన చేయాలి. పది నిమిషాల తరవాత గోరువెచ్చని నీటిలో శుభ్రం చేస్తే సరి. రోజుకి రెండుసార్లు చేస్తే ఫలితం ఉంటుంది.

**రోజ్‌వాటర్ :** ఒత్తిడి వల్ల అలసిపోయిన కంటికి ఇది ఉపశమనం కలిగిస్తుంది. విటమిన్-ఎ లోపం వల్ల కళ్లు పొడిబారుతుంటాయి. రోజ్‌వాటర్‌లో విటమిన్-ఎ పుష్కలంగా ఉంటుంది. గులాబీ నీళ్లలో దూది ఉండల్ని నాననివ్వాలి. వాటిని కళ్లపై పదినిమిషాలు ఉంచాలి. తరవాత చల్లటి నీటితో శుభ్రం చేస్తే సరి. రోజులో కనీసం మూడు సార్లు చేస్తే సమస్య తగ్గుతుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడే కొన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకుంటే మంచిది. చేపలు, అవిసెలు, వాల్‌నట్స్‌తోపాటు ఒమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలుండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల కంటిలో తేమ పెరుగుతుంది. దీంతో ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి.

# చెస్ చరిత్రలో చారిత్రక ఘట్టం

## ఇంటర్నేషనల్ చెస్ రేటింగ్‌లో భారత్ హవా



**ఢిల్లీ:** భారత్ చెస్ చరిత్రలో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. ఇంటర్నేషనల్ చెస్ ఫెడరేషన్ (ఫిడే) రేటింగ్ జాబితాలో (ర్యాంకింగ్స్) టాప్-14లో ఇద్దరు భారతీయ మహిళలు ఉన్నారు. ద్రోణవల్లి హారిక 2వ స్థానాన్ని తిరిగి కైవసం చేసుకుంది. ఇటీవలె బాలికల జూనియర్ వరల్డ్ టైటిల్‌ను గెలిచిన దివ్య దేశ్‌ముఖ్ 4 స్థానాలు మెరుగుపర్చుకుంది. దీంతో 24వ స్థానం నుండి 20వ స్థానానికి ఎగబాకింది. ఇక పురుషుల విషయానికి వస్తే ఫిడే రేటింగ్ జాబితాలో తొలి సారి ముగ్గురు భారత గ్రాండ్ మాస్టర్‌లు టాప్-10లో నిలిచారు. జూలై నెలకు సంబంధించిన ర్యాంకింగ్స్‌లో ఎరిగైసి అర్జున్ 4వ స్థానంలో, డి గుకేశ్ 7వ స్థానం, ఆర్ ప్రజ్ఞానంద 8వ స్థానంలో నిలిచారు. భారతీయ చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్11వ స్థానంలో నిలిచాడు. అరవింద్ చితంబరం ఏకంగా 18.5ఎలో రేటింగ్ పాయింట్లు మెరుగుపర్చుకుని 44వ స్థానం నుండి 29వ స్థానానికి ఎగబాకాడు. జూలై నెల పురుషుల రేటింగ్ లిస్ట్ టాప్ 100 జాబితాలో ఏకంగా 10 మంది భారతీయులు ఉండటం విశేషం. వీరిలో ఎరిగైసి అర్జున్, డి గుకేశ్, ప్రజ్ఞానంద, విశ్వనాథన్ ఆనంద్, విదిత్ సంతోష్ గుజరాతీ, అరవింద్ చితంబరం, పెంటల హరికృష్ణ, నిహాల్ నరిన్, ఎసనఎల్ నారాయణన్, సద్వాని రౌనక్ ఉన్నారు.

# దంబుల్లా సిక్సర్స్‌పై ఫాల్కన్స్ ఘన విజయం

**ఢిల్లీ:** లంక ప్రీమియర్ లీగ్-2024 ఎడిషన్ తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ క్యాండీ ఫాల్కన్స్ ఘన విజయం సాధించింది. పల్లెకెలె వేదికగా మంగళవారం జరిగిన మ్యాచ్‌లో దంబుల్లా సిక్సర్స్‌పై 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సిక్సర్స్ మార్క్ ఛాప్‌మన్ 61 బంతుల్లో 91 పరుగులతో నాటౌట్‌గా 8 ఫోర్లు, 4 సిక్సర్లు, చమిందు విక్రమ సింఘే 42 బంతుల్లో 62 నాటౌట్‌గా 4 ఫోర్లు, 3 సిక్సర్లు మెరుపు ఇన్నింగ్స్‌లతో విరుచుకుపడటంతో నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 179 పరుగులు చేసింది. వీరిద్దరూ మినహా సిక్సర్స్ ఇన్నింగ్స్‌లో ఎవరూ రాణించ లేదు. గుణతిలక 11 పరుగులు, కుశాల్ పెరీరా 0 పరుగులు, నువనిదు ఫెర్నాండో 4 పరుగులు, తౌహిద్ హ్రిదోయ్ 1 పరుగు చేసి ఔటయ్యారు. ఫాల్కన్స్ బౌలర్లలో షనక 3 వికెట్లు పడగొట్టగా, హస్నైన్ ఓ వికెట్ దక్కించుకున్నాడు. అనంతరం 180 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఫాల్కన్స్, దినేశ్ చండీమల్ 40 బంతుల్లో 65 పరుగులు, 6 ఫోర్లు, 3 సిక్స్‌లు, ఏంజెలో మాథ్యూస్ 20 బంతుల్లో 37 పరుగులతో నాటౌట్‌గా, 5 ఫోర్లు, ఒక సిక్స్, షనక 15 బంతుల్లో 46 పరుగులతో నాటౌట్‌గా 23 ఫోర్లు, 5సిక్సులతో విజృంభించడంతో 17.2 ఓవర్లలోనే విజయతీరాలకు చేరింది. షనక సిక్సర్స్ బౌలర్లను ఊచకోత కోశాడు. ముస్తాఫిజుర్ వేసిన 16వ ఓవర్‌లో మూడు సిక్సర్లు, బౌండరీ సహా 23 పరుగులు పిండుకున్నాడు. సిక్సర్స్ బౌలర్లలో నువాన్ తుషార, ముస్తాఫీజుర్ రెహ్మాన్, అచల ధనంజయ, చమిందు విక్రమ సింఘే తలో వికెట్ పడగొట్టారు.

# వరల్డ్ కప్-2026 షెడ్యూల్ ఖరారు



**ఢిల్లీ:** ఇటీవలే ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9 ముగిసింది. ఇందులో విశ్వవిజేతగా భారత్ ట్రోఫీని కైవసం చేసుకుంది. తాజాగా ఐసీసీ-2026 వరల్డ్ కప్ షెడ్యూల్‌ను అంతర్జాతీయ క్రికెట్ మండలి ఖరారు చేసింది. దీనికి సబంధించిన ఫార్మాట్‌ను ప్రకటించింది. ఈ వరల్డ్ కప్ టోర్నీకి భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిధ్యమివ్వనున్నాయి. ఇటీవల జరిగిన వరల్డ్ కప్ తరహాలోనే ఈ టోర్నీ కూడా జరగనుంది. 2026 వరల్డ్ కప్‌లో 20 జట్లుతో టోర్నీ జరుగుతుందని క్రికెట్ కౌన్సిల్ వెల్లడించింది. వచ్చే ఈ ప్రపంచ కప్‌కు మొత్తం 12 జట్లు నేరుగా అర్హత సాధించనున్నాయి. ఆతిధ్య హోదాలో 2, గత టోర్నీలో ప్రదర్శన ఆధారంగా 7 జట్లకు అర్హత లభించనుంది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ప్రస్తుత ర్యాంకుల ఆధారంగా మరో 3 జట్లు అర్హత సాధించనున్నాయి. ఆతిధ్య జట్ల హోదాలో ఇప్పటికే భారత్, శ్రీలంక అర్హత సాధించాయి. మెరుగైన ర్యాంకులతో న్యూజిలాండ్, ఐర్లాండ్, పాకిస్థాన్ జట్లు ఈ టోర్నీలో ఆడబోతున్నాయి. ఇక మరో 8 జట్లకు క్వాలిఫైయింగ్ టోర్నీని నిర్వహిస్తారు. ఇక ప్రస్తుత టోర్నీలో మాదిరిగా 20 జట్లను 4 గ్రూపులుగా విభజిస్తారు. ఆ తర్వాత గ్రూప్ దశలో టాప్-2లో నిలిచిన జట్లు సూపర్ 8కు అర్హత సాధిస్తాయి. ఈ సూపర్ 8లో అగ్రస్థానంలో నిలిచిన 2 జట్లు సెమీఫైనల్స్‌లో ఎంట్రీ ఇస్తాయి. సెమీఫనల్‌లో గెలుపొందిన జట్లు ఫైనల్‌లో ఆడతాయని ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ పేర్కొంది.

# ప్లేయర్ల రిటెన్షన్ వార్

### నలుగురికే ఛాన్స్ అంటున్న బిసిసిఐ

### 8 మంది కావాలంటోన్న ఫ్రాంచైజీలు

## ఐపిఎల్ 2025 వేలంపై కొనసాగుతున్న ప్రతిష్టంభన



ఆట

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025, సీజన్ 18 కోసం నిర్వహించే మెగా వేలానికి సంబంధించిన కొత్త నిబంధనలపై భారత్ క్రికెట్ బోర్డు (బిసిసిఐ), ఫ్రాంచైజీల మధ్య వార్ నడుస్తోంది. ఈ వేలానికి ముందు ప్రతి ఫ్రాంచైజీ కొంత మంది ఆటగాళ్లను మాత్రమే ఉంచుకోవాలి. మిగిలిన వారందరినీ విడుదల చేయాల్సి ఉంటుంది. ఐపీఎల్ సీజన్ 2025కు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే బిసిసిఐ ప్రారంభించింది. ఈ నేపథ్యంలోఆటగాళ్ల రిటెన్షన్ అంశంపై బోర్డు తీసుకున్న నిర్ణయం వివాదాస్పదమైంది. ఈ మెగా వేలానికి ముందే ఆగటాళ్లను రిటైన్ చేసుకునే అవకాశం ఉంది. ఈ రిటెన్షన్ కోసం కొన్ని షరతులు కూడా విధించారు. ఈ షరతుల ప్రకారం ముగ్గురు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకునే వీలుంది. రైట్ టు మ్యాచ్ (ఆర్‌టిఎం) కింద మరో ప్లేయర్‌ను అంటే 4 గురురికి మాత్రమే అవకాశం ఉంటుంది. ఈ లెక్కన ఫ్రాంచైజీలు తమ పాత ఆటగాళ్లలో 4గురు ప్లేయర్లను మాత్రమే అట్టిపెట్టుకునే వీలుంది. అంటే 42 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. ముగ్గురిని రిటైన్ చేసుకుంటే 33 కోట్లు ఇవ్వాల్సి ఉంటుంది. కేవలం ఇద్దరు ఆటగాళ్లను రిటైన్ చేసుకుంటే 24 కోట్ల రూపాయలు చెల్లించాలి. అదే ఒక్క ఆటగాడిని రిటైన్ చేసుకుంటే 14 కోట్ల రూపాయలు ఇవాల్సి ఉంటుంది. 4గురు ఆటగాళ్లను రిటైన్ చేస్తే 1వ ఆటగాడు 16 కోట్ల రూపాయలు, 2వ ఆటగాడు 12 కోట్ల రూపాయలు, 3వ ఆటగాడు 8 కోట్ల రూపాయలు, 4వ ఆటగాడు 6 కోట్ల రూపాయల మేరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అంటే దీని ప్రకారం మొత్తం 42 కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అదే ముగ్గురు ఆటగాళ్లను రిటైన్ చేసుకుంటే మొదటి ప్లేయర్‌కు 15 కోట్ల రూపాయలు, 2వ ప్లేయర్‌కు 11 కోట్ల రూపాయలు, 3వ ప్లేయర్‌కు 7 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉంటుంది. దీని ప్రకారం మొత్తం 33 కోట్ల రూపాయలు ఖర్చు చేయాలి. ఇద్దరు ఆటగాళ్లను రిటైన్ చేసుకుంటే మొదటి ప్లేయర్‌కు 14 కోట్ల రూపాయలు, 2వ ప్లేయర్‌కు 10 కోట్ల రూపాయలు ఇవ్వాలి. ఈ ప్రకారం మొత్తం 24 కోట్ల రూపాయలను ఖర్చు చేయాల్సి ఉంటుంది. అయితే ఒకే ఆటగాడిని రిటైన్ చేసుకుంటే 4 కోట్ల రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది. ఈ పద్ధతి ద్వారా మొత్తం 4గురు ఆటగ్లాను రిటైన్ చేసుకునేందుకు బిసిసిఐ ఫ్రాంచైజీలకు అనుమతినిచ్చింది. అయితే ఇప్పుడు కొన్ని ఐపీఎల్ ఫ్రాంచైజీలు 8 మంది ఆటగాళ్లను రిటైన్ చేసేందుకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇది జట్టు బ్రాండ్ వాల్యూను తగ్గించేలా చేస్తాయని ఫ్రాంచైజీలు వాదిస్తున్నాయి. ఐపీఎల్-2025 కు సంబంధించి నిర్వహించే వేలానికి రి కొన్నిన ఫ్రాంచైజీలు 8 మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకోవడానికి అనుమతించాలని క్రికెట్ బోర్డును కోరుతున్నాయి. కొన్ని బలమైన జట్లు 8 మంది ఆటగాళ్లను నిలబెట్టుకోగా, ఇతర జట్లకు ఎంచుకునే అత్యుత్తమ ఆటగాళ్లు లేకపోవడమే దీనికి ప్రధాన కారణంగా ఉంది. ఉదాహరణకు ఐపీఎల్-2024కు సంబంధించి డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కత్తా నైట్ రైడర్స్ 8 మంది ఆటగాళ్లను రిటైన్ చేస్తే, ప్లేయింగ్ ఎలెవెన్‌లో కనిపించిన చాలా మంది ప్లేయర్లను రిటైన్ చేయాల్సి ఉంటుంది. మరోవైపు పేలవ ప్రదర్శన కనపర్చిన పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీలు మెగా వేలం ద్వారా కొత్త జట్లను సమకూర్చుకోవాలని యోచిస్తున్నాయి. అయితే కోల్‌కత్త నైట్ రైడర్స్, సన్ రైజర్స్ హైదరాబాద్, ముంబై ఇండియన్స్ వంటి ఫ్రాంచైజీలు 8 మంది ముఖ్యమైన ఆటగాళ్లను అట్టిపెట్టుకుంటే మెగా వేలంలో స్టార్ ఆగటాళ్లు కనిపించే అవకాశం లేకపోలేదు. అందువల్ల ఫ్రాంచైజీలు మొదట్లో 8 మంది ఆటగాళ్లను ఉంచడానికి వ్యతిరేకించాయి. అయితే ఐపీఎల్ ఫ్రాంచైజీల అభ్యర్థనపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో మెగా వేలానికి ముందే ఆటగాళ్ల రిటెన్షన్‌కు క్రికెట్ బోర్డు కొత్త నిబంధనలు రూపొందించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# టీమిండియా సిరీస్‌కై జట్టును ప్రకటించిన జింబాబ్వే



### టూర్‌కు బయలు దేరిన శుభ్‌మన్ గిల్ టీమ్

**ఢిల్లీ:** స్వదేశంలో భారత్‌తో జరగనున్న 5 మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌కు జింబాబ్వే తన జట్టును ప్రకటించింది. 15 మంది సభ్యులతో కూడిన జట్టు వివరాలను ఆ దేశ క్రికెట్ బోర్డు వెల్లడించింది. మరోవైపు ఇప్పటిఏ భారత్ తన జట్టును ప్రకటించింది. శుభమన్ గిల్ కెప్టెన్సీలోని టీమిండియా జింబాబ్వే టూరుకు బయలు దేరింది. ఇక జింబాబ్వే జట్టుకు సికిందర్ రజా సారథ్యం వహించనున్నారు. యువ బ్యాటర్ అంతుమ్ నక్వీకి తొలిసారి సెలక్టర్లు జాతీయ జట్టుకు ఎంపిక చేశారు. అయితే నక్వీ భారత్‌తో టీ 20 సిరీస్‌కు అందుబాటులో ఉంటాడా లేదా అనేదానిపై ఇంకా క్లారిటీ రాలేదు ఆస్ట్రేలియా పౌరసత్వం కలిగిన నక్వీ గత ఏడాది జింబాబ్వేకు మకాం మార్చాడు. ప్రస్తుతం జింబాబ్వే దేశీవాళీ క్రికెట్‌లో ఆడతున్నాడు. ఈ క్రమంలో జింబాబ్వేకు అత్యున్నత స్థాయిలో ప్రాతినిధ్యం వహించాలని నక్వీ గట్టిగా నిర్ణయించుకున్నాడు. దీంతో ఆ దేశ పౌరసత్వం కోసం నక్వీ దరఖాస్తు చేసుకున్నాడు. అయితే అతడి సిటిజన్‌షిప్‌ను ఇంకా అక్కడి ప్రభుత్వం అంగీకరించ లేదు. ఇదే సమయంలో దేశీవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణిస్తుండడంతో జింబాబ్వే సెలక్టరులన అతడిని ఎంపిక చేశారు. ఇక గత కొంతకాలంగా జట్టుకు దూరంగా ఉంటున్న వెస్లీ మాధవెరె, బ్రాండన్ మవుతా సెలక్టర్లు పిలుపునిచ్చారు. ఫైనల్‌గా జింబాబ్వే జట్టులో సికందర్ రజా (కెప్టెన్), ఫరాజ్ అక్రమ్, బ్రియాన్ బెన్నెట్, జోనాథన్ క్యాంప్‌బెల్, టెండై చటారా, ల్యూక్ జోంగ్వే, ఇన్నోసెంట్ కైయా, క్లైవ్ మదాండే, వెస్లీ మాధవెరె, తాడివానాష మారుమణి, వెల్లింగ్‌టన్ మసకద్జా, బ్రాండన్ మవుటా, బ్లెస్సింగ్ ముజరబానీ, ఆస్టుమ్‌డ్ మైకెర్ స్రాబానీ, డి మిల్టన్ శుంబాకు స్థానం కల్పించారు. ఈ సిరీస్ ఈ నెల 6 నుండి ప్రరంభం కానుంది. అన్ని మ్యాచ్‌లు హరారే వేదికగా జరగనున్నాయి.

# అదానీ-హిండెన్‌బర్గ్ వివాదంలో కొత్త మలుపు..

**న్యూఢిల్లీ, జులై 2:** అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్, భారత వ్యాపార సంస్థ అదానీ గ్రూప్‌ల మధ్య వివాదం మంగళవారం మరో కొత్త మలుపు తిరిగింది. భారత కేపిటల్ మార్కెట్ల నియంత్రణా సంస్థ సెబి నుంచి తమకు షోకాజ్ నోటీసులు అందినట్లు హిండెన్‌బర్గ్ వెల్లడించింది. అదానీ స్టాక్స్‌పై పెట్టుబడుల్లో తాము నిబంధనల్ని ఉల్లంఘించినట్లు అందులో పేర్కొన్నట్లు తెలిపింది. తాజా పరిణామాల్లో భాగంగా కోటక్ బ్యాంకును కూడా ఈ వ్యవహారంలోకి లాగడం విశేషం. సెబి షోకాజ్ నోటీసులను హిండెన్‌బర్గ్ 'అర్థం లేనివి'గా కొట్టిపారేసింది. ఉద్దేశ పూర్వకంగా జారీచేసిందని ఆరోపించింది. భారత్‌లోని శక్తిమంతమైన వ్యాపారవేత్తల లోపాలను ఎత్తిచూపే వారిని బెదిరించే చర్యగా అభివర్ణించింది. అదానీ గ్రూప్ అవకతవకలను బయటపెట్టిన సమయంలోనే తాము ఆయా కంపెనీల స్టాక్స్‌పై షార్ట్ చేసినట్లు స్పష్టంగా వెల్లడించామని పేర్కొంది. అంటే అదానీ షేర్ల పతనాన్ని ముందే అంచనా వేసి వాటిపై ట్రేడ్ చేసినట్లు బహిర్గతం చేశామంది. కోటక్ బ్యాంకు విదేశీగడ్డపై ఓ ఫండ్‌ను ఏర్పాటు చేసినట్లు హిండెన్‌బర్గ్ వెల్లడించింది. దాన్ని ఉపయోగించుకొని ఓ పెట్టుబడి భాగస్వామి ద్వారా అదానీ స్టాక్స్‌ను షార్ట్ చేసినట్లు ఆరోపించింది. దీని వల్ల కోటాక్ బ్యాంకు పెద్దగా లాభాలు మాత్రం ఆర్జించలేక పోయిందని తెలిపింది. ఆ పెట్టుబడి భాగస్వామి ఎవరనేది మాత్రం వెల్లడించలేదు. సెబి అందించిన షోకాజ్ నోటీసుల్లో ఎక్కడా కోటక్ పేరు గానీ, ఆ సంస్థ బోర్డు సభ్యుల ప్రస్తావన గానీ లేదని హిండెన్‌బర్గ్ పేర్కొంది. మరోవైపు సదరు ఇన్వెస్టర్‌తో ఉన్న సంబంధాలతోనే తామూ అదానీ షేర్ల షార్టింగ్ చేశామని, తద్వారా 4.1 మిలియన్ డాలర్ల స్థూల ఆదాయం పొందినట్లు తెలిపింది. అదానీ అమెరికా బాండ్ల షార్ట్ ద్వారా 31వేల డాలర్లు లభించినట్లు వెల్లడించింది. ఖర్చులు, ఇతర వ్యయాలను పరిగణనలోకి తీసుకుంటే తమకు లభించింది ఏమీ లేదని తెలిపింది. పైగా తాము కేవలం ఒకే ఒక్క పెట్టుబడి భాగస్వామితో కలిసి షార్టింగ్ చేశామని తెలిపింది. దీన్ని బట్టి లాభాల కోసం తాము వివిధ సంస్థలతో కలిసి కుమ్మక్కై అదానీ గ్రూప్‌ను లక్ష్యంగా చేసుకున్నామని వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని పేర్కొంది.



# బ్యాంకింగ్ రంగంపై కేంద్రం నిఘా..



**న్యూఢిల్లీ, జులై 2:** బ్యాంకింగ్ రంగంలో సమూల మార్పులకు నరేంద్ర మోడీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మొదటిసారి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సంస్కరణలపై ఫోకస్ పెట్టింది. పలు బ్యాంకుల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటూ రెండు దఫాలుగా ముందుకు సాగింది. అయితే ఇదే రంగంలో త్వరలో మరో బిగ్ అప్‌డేట్ వస్తుందని పరిశ్రమ విశ్లేషకులు భావిస్తున్నారు. రెండోసారి ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీనానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. 4 చిన్న బ్యాంకుల విలీనానికి పనులు చకచకా జరిగిపోతున్నట్లు తెలిసింది. ఇందుకోసం బ్యాంకింగ్ రెగ్యులేషన్ సవరణ చట్టంలో మార్పులు చేసేందుకు కూడా కేంద్ర ప్రభుత్వం రెడీ అవుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. పలు నివేదికల ప్రకారం, విలీనం కోసం ప్రభుత్వం ముందు రెండు ప్లాన్స్ ఉన్నట్లు తెలిసింది. మొదటగా యుసిఒ బ్యాంకు, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకు, సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియాలను విలీనం చేయాలని చూస్తోంది. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంకు లేదా ఇండియన్ బ్యాంకుతో వీటిని విలీనం చేయడం అనేది రెండవ ప్లాన్‌గా సర్కారు భావిస్తున్నట్లు తెలుస్తోంది. గత రెండు, మూడేళ్లుగా పరిశీలిస్తే సదరు 4 బ్యాంకుల పనితీరు గణనీయంగా మెరుగుపడింది. పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకులో ప్రభుత్వానికి 98.25 శాతం వాటా ఉండగా, సెంట్రల్ బ్యాంకులో 93.08 శాతం, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్రలో 86.46 శాతం, యూకో బ్యాంకులో 95.39 శాతం వాటా ఉన్నాయి. 2019లో 10 ప్రభుత్వ రంగ బ్యాంకులను 4 సంస్థలుగా విలీనం చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

# డివైన్ పవర్ ఎనర్జీ లిస్టింగ్ ర్యాలీ

**ముంబై, జులై 2:** దేశీయ స్టాక్ మార్కెట్లో డివైన్ పవర్ ఎనర్జీ ఐపిఒ మంగళవారం ఎంట్రీ ఇచ్చింది. చిన్న కంపెనీ స్టాక్ మార్కెట్లోకి ప్రవేశించిన వెంటనే ఇన్వెస్టర్ల కళ్లు బైర్లుకమ్మే లాభాలను పంచింది. మంగళవారం మార్కెట్లో డివైన్ పవర్ ఎనర్జీ షేర్లు 287 శాతానికిపైగా లాభంతో రూ.155 వద్ద లిస్టయ్యాయి. అయితే వాస్తవానికి కంపెనీ ఇష్యూ సమయంలో ఒక్కో షేరును కేవలం రూ.40 ధరకు విక్రయించిన విషయం విదితమే. ఈ క్రమంలో దేశీయ మార్కెట్ల నుంచి మంగళవారం రూ.22.76 కోట్లను విజయవంతంగా సమీకరించింది. భారీ లాభకరమైన లిస్టింగ్ తర్వాత కంపెనీ షేర్లు ఇంట్రాడేలో 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరి రూ.162.75 స్థాయికి చేరుకున్నాయి. ఈ క్రమంలో ఐపిఒపై బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్లు ఏకంగా తొలి రోజే కంపెనీ ఐపిఒ నుంచి 300శాతం కంటే ఎక్కువ లాభం పొందారు. ఐపిఒలో కంపెనీ షేరుధర రూ.40 కాగా ఇప్పుడు దాని షేర్లు రూ.160 దాటాయి. డివైన్ పవర్ ఎనర్జీ షేర్లు ఎన్ఎస్ఇ ఎస్ఎమ్ఇ ప్లాట్‌ఫారమ్‌లో జాబితా అయ్యాయి. తాజా ఐపిఒ నుంచి విజయవంతంగా సమీకరించిన నిధులను కంపెనీ తన వర్కింగ్ కేపిటల్ అవసరాలతో పాటు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం వినియోగించాలని నిర్ణయించింది. వాస్తవానికి డివైన్ పవర్ ఎనర్జీ కంపెనీ 2001 లో స్థాపించబడింది. తాజా ఐపిఒలో కంపెనీ 56.90 లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయించింది. తాజా ఐపిఒ కోసం కంపెనీ ప్రైస్ బ్యాండ్ రూ.36-40 గా నిర్ణయించింది. ఈ క్రమంలో రిటైల్ ఇన్వెస్టర్లు కంపెనీ ఐపిఒలో పాల్గొనేందుకు కనీసం రూ.1.20 లక్షల పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చింది. లాట్ పరిమాణాన్ని 3వేల షేర్లుగా నిర్ణయించింది.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప నష్టాల్లోముగిసాయి. మార్కెట్లు ముగిసే సమయానికి నిఫ్టీ 18 పాయింట్లు నష్టపోయి 24,123 పాయింట్ల వద్ద నిలిచింది. బిఎస్ఇ సెన్సెక్స్ కూడా 34పాయింట్లు నష్టపోయి 79,441 పాయింట్ల వద్ద నిలిచింది. డెరివేటివ్ మార్కెట్‌లో సుమారు 3.3 లక్షల లాంగ్ కాంట్రాక్ట్‌లు నమోదయ్యాయి. ఎఫ్ఐఐ, ఇతర పెద్ద ఇన్వెస్టర్లు మార్కెట్లు మరింత పెరిగాక గరిష్టాల వద్ద అమ్మకాలకు సిద్ధమవుతారని చెబుతున్నారు. కాబట్టి ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచిస్తున్నారు. సెన్సెక్స్ 30 సూచీలో ఎల్అండ్‌టి, ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్ ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొ రేషన్, టాటా స్టీల్, ఎన్‌టిపిసి వంటి కంపెనీల షేర్లు లాభాల్లోకి చేరుకున్నాయి. భారతీఎయిర్‌టెల్, కోటాక్‌మహీంద్రాబ్యాంకు, టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, టైటాన్ కంపెనీ, నెస్లే ఇండియా, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



# వాణిజ్యం

# కృత్రిమ మేధపై ప్రైవేట్ పెట్టుబడిలో పదో స్థానంలో భారత్

**న్యూఢిల్లీ, జులై 2:** ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ మేధస్సు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఈ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులు భారీగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా భారత్‌లో ఏఐ వాడకానికి ప్రాముఖ్యత పెరుగుతుంది. దీంతో ప్రభుత్వం కూడా దేశంలో కృత్రిమ మేధస్సుపై ఎక్కువ దృష్టిపెట్టింది. ఇదిలా ఉండగా, ఇటీవల విడుదలైన బాండ్ కేపిటల్ నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా ఏఐలో రూ.11వేలకోట్లకు పైగా ప్రైవేట్ పెట్టుబడితో భారతదేశం 10వ స్థానంలో ఉంది. భారత్ ఢిల్లీలో గ్లోబల్‌ఇండియా ఏఐ సమ్మిట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సమయంలో ఈ డేటా వచ్చింది. ఈ జాబితాలో రూ.5.5 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులతో అమెరికా అగ్రస్థానంలో ఉందని నివేదిక వెల్లడించింది. ఆ తర్వాత 8 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో చైనా రెండవ స్థానం, తర్వాత యుకె, జర్మనీ, స్వీడన్, ఫ్రాన్స్, కెనడా, ఇజ్రాయెల్, దక్షిణ కొరియా గరిష్టంగా ఏఐలో ప్రైవేట్ పెట్టుబడులను అందుకున్న జాబితాలో ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఏఐపై ఎక్కువ పెట్టుబడి పెడుతున్న దిగ్గజ 17 కంపెనీలు మైక్రోసాఫ్ట్, ఎన్విడియా, ఆపిల్, ఆల్ఫాబెట్, అమెజాన్ వంటివి ఎక్కువగా అమెరికాకు చెందినవిగా ఉన్నాయి. ఈ 17 కంపెనీలలో తొమ్మిది కంపెనీలు టెక్, ఏఐ రంగంలో ఉన్నాయి. నివేదిక ప్రకారం, 2వేల దశకం ప్రారంభంలో స్థాపించబడిన వాటి కంటే కొత్త తరం కంపెనీలు 100 మిలియన్‌ల వినియోగదారులను చాలా వేగంగా చేరుకుంటున్నాయని నివేదిక హైలైట్ చేస్తుంది. ఏఐ పెట్టుబడుల పరంగా అమెరికా ఆధిపత్యం చెలాయిస్తున్నప్పటికీ, దీనికి పోటీగా చైనా, భారత్ కూడా ఎక్కువ పెట్టుబడులను సాధించడానికి ప్రయత్నిస్తున్నాయి.




# హెచ్‌డిఎఫ్‌సి యుపిఐ సేవలు నిలిపివేత..

**ముంబై, జులై 2:** హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తన కోర్ బ్యాంకింగ్ సిస్టమ్(సిబిఎస్)ను కొత్త ఇంజినీరింగ్ ప్లాట్‌ఫారమ్‌కు మారుస్తున్న నేపథ్యంలో యుపిఐ సేవలను తాత్కాలికంగా కొన్ని గంటల పాటు నిలిపేస్తామని ప్రకటించింది. దాని కోసం జులై 13, 2024 శనివారం ఉదయం 3:00 నుంచి 3:45 వరకు, ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు యుపిఐ సేవలు పనిచేయవని తెలిపింది. బ్యాంకింగ్ పనితీరు, సామర్థ్యం, విశ్వసనీయతను మెరుగుపరిచేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నామని బ్యాంకు ప్రకటనలో చెప్పింది. కస్టమర్లకు మరింత వేగంగా సేవలందించేందుకు ఈ మైగ్రేషన్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపింది. బ్యాంక్ సర్వర్లను యాక్సెస్ చేసేటప్పుడు అధిక ట్రాఫిక్ వాల్యూమ్‌ను నిర్వహించడానికి ఇది తోడ్పడుతుందని స్పష్టం చేసింది. శనివారం బ్యాంకు సెలవు కావడంతో ఈ అప్‌డేషన్ కోసం జులై 13ను ఎంచుకున్నట్లు హెచ్‌డిఎఫ్‌సి పేర్కొంది. యుపిఐ వినియోగదారులు మాత్రం శనివారం బ్యాంకు ప్రకటించిన సమయాన్ని గమనించాలని కోరింది. కస్టమర్లు అంతకు ముందుగానే బ్యాంకింగ్ కార్యకలాపాలను ప్లాన్ చేసుకోవాలని ఖాతాదారులకు సూచించింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.